


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:06 సంచిక :106 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 07 - డిసెంబర్ - 2025

## టికెట్ ధరలపై పరిమితి విధిస్తూ

# ఎయిరిండియా నిర్ణయం

- ఇండిగో సంక్షోభంతో ఆకాశాన్నంటిన విమాన ఛార్జీలు
- టికెట్ ధరలపై పరిమితి విధిస్తూ ఎయిరిండియా నిర్ణయం
- ధరల నియంత్రణకు రంగంలోకి దిగిన కేంద్ర పౌర విమానయాన శాఖ
- రీఫండ్లు, బ్యాగేజీపై ఇండిగోకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు
- అన్ని విమానయాన సంస్థలకు వర్తించనున్న ధరల నియంత్రణ
- విమాన టికెట్ ధరలకు కళ్లెం వేసిన ఎయిరిండియా




ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగోలో తలెత్తిన కార్యాచరణ సంక్షోభం కారణంగా దేశీయ విమాన ప్రయాణ ఛార్జీలు అమాంతం పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులపై భారం పడకుండా చూసేందుకు ఎయిరిండియా, కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగాయి. విమాన టికెట్ ధరలపై పరిమితులు విధిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నాయి.ఇండిగో సమస్యల వల్ల డిమాండ్-సప్లై మధ్య ఏర్పడిన అంతరాన్ని ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు విపరీతంగా పెరగడంతో, ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చాయి. డిసెంబర్ 4 నుంచే దేశీయ నాన్-స్టాప్ విమానాల్లో ఎకానమీ క్లాస్ టికెట్ ధరలపై గరిష్ఠ పరిమితిని విధించినట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపాయి. సాధారణంగా రెవిన్యూ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు డిమాండ్‌కు - మిగతా 2 లో

## పాట్నాలో శ్రీవారి ఆలయం... గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

- టీటీడీ ఆలయ నిర్మాణానికి బీహార్ ఆమోదం
- 10 ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుకు కేటాయింపు
- టోకెన్ లీజు రెంటుగా కేవలం ఒక్క రూపాయి
- త్వరలో ఎంవోయూ, నిర్మాణ పనులపై చర్చలు
- కృతజ్ఞతలు తెలిపిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు


2 లో

## రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదన్న ఆర్థిక మంత్రి

ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనన్న నిర్మలా సీతారామన్

డాలర్ తో పోలిస్తే రికార్డు స్థాయిలో పడిపోయిన రూపాయి విలువ

సమీప భవిష్యత్తులో రూ.91 మార్క్ తాకనుందని అంచనా

డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది


2 లో

## 8, 9 తేదీల్లో తెలంగాణ

# రైజింగ్ గ్లోబల్ సదస్సు



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు... రేవంత్ రెడ్డి విహంగ వీక్షణం

ఉత్తమ్, కోమటిరెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే

100 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ఆర్థిక సదస్సు

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలోని ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' జరగనుంది. ఈ సదస్సు ఏర్పాట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విహంగ వీక్షణం - మిగతా 2 లో

## హైదరాబాద్‌లో 'ఆపరేషన్ కవచ్'


2 లో

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్

ఆపరేషన్ కవచ్ పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడి

రాత్రి 10 గంటల నుంచి నాకాబందీ నిర్వహిస్తున్నామన్న సజ్జనార్

5,000 మంది పోలీసు సిబ్బందితో ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి

# నీరు అందిస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి
- నల్గొండ జిల్లా దేవరకొండలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- ప్రజాపాలన రెండేళ్ల విజయోత్సవాల్లో పాల్గొన్న సీఎం
- దేవరకొండలో పలు అభివృద్ధి రూ.23 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపనలు
- రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని రేవంత్
- కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50 లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశామని తెలిపారు
- కేటీఆర్ ఒక్కడు చాలు కేసీఆర్‌ను నాశనం చేయడానికి
- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తాం



ప్రజాపాలన రెండేళ్లు పూర్తి సందర్భంగా ఉత్సవాలు చేసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నల్లొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గంలో రూ.23 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో రూ.23 కోట్ల విలువైన పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. అనంతరం - మిగతా 2 లో

## సమావేశాల్లో ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు


2 లో

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

రాష్ట్ర ఎంపీలపై ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల తీవ్ర ఆగ్రహం

పార్లమెంటులో రాష్ట్ర హక్కుల గురించి మాట్లాడటం లేదని విమర్శ

ఎంపీలు మోదీకి రబ్బర్ స్టాంపుల్లా మారారని ఆరోపణ

ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పాలని డిమాండ్

## సెంటిమెంట్ విషయాల్లో

# సెటిల్‌మెంటా

- పరకామణి చోరీ చిన్న దొంగతనమా
- జగన్ వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు ఫైర్
- జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల్లో ఆవేదన
- పరకామణి చోరీపై జగన్ వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయన్న చంద్రబాబు
- శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా జగన్ వ్యాఖ్యలు
- బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి
- బాబాయి హత్య తరహాలోనే దేవుడి సొమ్ముతో సెటిల్మెంట్లా అని ఫైర్
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టీకరణ
- నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని వ్యాఖ్యలు



తిరుమల శ్రీవారి పరకామణి చోరీని 'చిన్న దొంగతనం'గా అభివర్ణిస్తూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు శ్రీవారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసేలా ఉన్నాయని, జగన్‌కు దేవుడన్నా, భక్తులన్నా, ఆలయాల పవిత్రత అన్నా ఏమాత్రం లెక్కలేదని మండిపడ్డారు. శనివారం నాడు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు."బాబాయి హత్యనే సెటిల్ చేసుకుందామని చూసిన వ్యక్తి, ఇప్పుడు పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల పరకామణి చోరీని కూడా సెటిల్ చేయాలని చూడటం కంటే ఘోరం ఉంటుందా?" అని చంద్రబాబు ప్రశ్నించారు. దొంగతనం చేసిన వ్యక్తి డబ్బులు తిరిగి - మిగతా 2 లో

## మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశంసలు
- విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడంపై అభినందనలు
- మెగా పేరెంట్-టీచర్ మీటింగ్స్ నిర్వహణను ప్రత్యేకంగా కొనియాడిన పవన్
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న కృషి ప్రశంసనీయమన్న జనసేనాని

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పనితీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలనే ధృడ సంకల్పంతో లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు.విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో, - మిగతా 2 లో

# సంపాదకీయం

## రైతు శ్రేయస్సుకు పాటుపడేదెవరు



అనాదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకృతి విలయాలకు నిలయమైంది. సాధారణంగా వర్షాకాలంలో వర్షాలు పడతాయి. కానీ గత రెండు మూడు దశాబ్దాలుగా అక్టోబర్ – నవంబర్ – డిసెంబర్ నెలల్లో తీవ్ర తుఫానులు వస్తున్నాయి. విపరీతంగా వానలు కురిసి, నదులు పొంగి, వరదలు రావడంతో పంటలు పూర్తిగా దెబ్బతినడం మనం చూస్తున్నాం. రైతులను కోలుకోలేని స్థితికి తీసుకొస్తున్న ప్రకృతి వైపరీత్యాలను నిలువరించేందుకు మనమేం చేయాలి?నేడు వ్యవసాయం లాటరీ అయ్యింది. ప్రకృతి వైపరీత్యాలు ఒక ఎత్తయితే, మరోవైపు ప్రభుత్వ విధానాలు ఈ స్థితికి కారణం. మరీ ముఖ్యంగా కోస్తా ప్రాంతంలో తరచూ తుఫాన్ల తాకిడికి పంటలు తీవ్రంగా నాశనమౌతున్నాయి. ఒక్కో సంవత్సరమైతే బాగా పండిన పంటలు కూడా చేతికి అందకుండా నీటిపాలు అవుతున్నాయి. ఒక్కోసారి పాక్షికంగా కొంత పంట చేతికందుతుంది. ఆ పంట భారీవర్షాల మూలాన నాసిరకంగా తయారవుతుంది. ఆ సరుకును వ్యాపారులు కొనరు. పెట్టిన పెట్టుబడి రాక, అప్పులు పెరిగిపోయి రైతు దిగాలుపడతాడు. ఈ స్థితిలో కొంతమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటారు. కానీ ఇంకొందరు ఆత్మవిశ్వాసంతో ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా, వ్యవసాయాన్ని విడిచిపెట్టకుండా ఉంటారు. పరిస్థితి ఇలా ఉండబట్టే చాలా మంది రైతులు వ్యవసాయానికి దూరమౌతున్నారు.వ్యవసాయరంగం లాభసాటి కాకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలో చాలా మంది నగరాలకు వలస పోతున్నారు. నాడు 'రైతేరాజు' అనే పరిస్థితి నుంచి నేడు 'రైతేకూలీ' అని స్థితికి వారు నెట్టబడ్డారు. నిత్యమూ రైతు నామం జపం చేస్తూ రైతు రాజ్యం, రైతు సంక్షేమం అని గగ్గోలు పెడుతున్న పాలకవర్గాలు రైతుకేమాత్రమూ లాభాలు చేకూర్చలేకపోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడి సాయం, పెట్టుబడి రాయితీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టాయి. ఇవేమీ రైతుల ఆత్మహత్యలను ఆపలేకపోతున్నాయి. వాస్తవంగా ఆలోచిస్తే రైతుకు కావలసింది పెట్టుబడి సాయాలు కాదు. సామ్రాజ్యవాద మార్కెట్‌లో విరివిగా లభిస్తున్న కల్తీ విత్తనాలు, నాసిరకం పురుగు మందుల కట్టడి. కల్తీ సరుకులను అమ్ముతున్న వ్యాపారులపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలి. పంట సమయానికి ఎరువులను సకాలంలో రైతులకు అందించాలి. రాయితీల పేరిట వ్యవసాయ శాఖ అందిస్తున్న అత్యాధునిక వ్యవసాయ పరికరాలను కేవలం రైతులకే అందివ్వాలి. 'జై జవాన్ – జై కిసాన్' అన్న లాల్‌బహదూర్ శాస్త్రి మాటలకు విలువనిస్తూ, రైతుల శ్రేయస్సుకై పాటుపడాలి. పండిన పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వాలపై లేదా? మార్కెట్ హెచ్చుతగ్గులను నియంత్రించాల్సిన పనిలేదా? కార్పొరేట్ మార్కెట్‌ను పూర్తిస్థాయిలో నియంత్రిస్తూ, పలు సంస్కరణలను కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావాలి. స్వామినాథన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలుపరచాలి. పలు పాశ్చాత్య దేశాలు వ్యవసాయ రంగాన్ని ఆదాయం లభ్యమయ్యే విధంగా తీర్చిదిద్దాయి. వారు విస్తార వ్యవసాయం చేయడంలో పలు ఆధునిక సాగు పద్ధతులు అవలంబిస్తున్నారు. భారతీయ శాస్త్రవేత్తలు కూడా ఆ దిశగా ఆలోచించి మరిన్ని ఆధునిక వ్యవసాయ పద్ధతులకు రూపకల్పన చేయాలి. మరిన్ని దిగుబడి వంగడాలను సృష్టించాలి. తద్వారా రైతు కంట కన్నీరుకు అడ్డుకట్ట వేయగలగాలి. అందరికంటే రైతులే తుఫానుల వల్ల ఎక్కువగా నష్టపోతున్నారు. ఒకవైపు ప్రభుత్వం నష్టనివారణ చర్యలు చేపడుతూనే మరోవైపు వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చాలి.

# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**మొదటిపేజీ తరువాయి –** అధునాతన సదుపాయాలు కల్పించి, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని, నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సంస్కరణల ప్రక్రియలో తల్లితండ్రులను, ఉపాధ్యాయులను భాగస్వాములను చేసేందుకు నిర్వహిస్తున్న 'మెగా పేరెంట్–టీచర్ మీటింగ్స్' ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. ఇటువంటి సమావేశాల్లో తాను పాల్గొనడం ఆనందంగా ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు మంత్రిగా లోకేశ్ చూపుతున్న చొరవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.నిన్న ఏపీ వ్యాప్తంగా మెగా పేరెంట్–టీచర్ మీటింగ్స్ జరగడం తెలిసిందే. చిలకలూరి పేటలో జరిగిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ లో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. అందుకు గాను పవన్ కు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో స్పందిస్తూ పవన్ కల్యాణ్ పై విధంగా అభినందనలు తెలిపారు.

# పాట్నాలో శ్రీవారి ఆలయం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన బీహార్ సర్కారు

**మొదటిపేజీ తరువాయి –** బీహార్ రాజధాని పాట్నాలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆలయ నిర్మాణం కోసం భూమిని కేటాయించేందుకు బీహార్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పాట్నాలోని మోకామా ఖాస్ ప్రాంతంలో 10.11 ఎకరాల భూమిని కేటాయించినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం ఒక్క రూపాయి టోకెన్ లీజు రెంట్‌పై 99 సంవత్సరాల పాటు ఈ భూమిని టీటీడీకి లీజుకు ఇవ్వనున్నారు.బీహార్ ప్రభుత్వ నిర్ణయం పట్ల బీఆర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంపై అభినందనలు తెలిపిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీహార్ ప్రభుత్వ దూరదృష్టికి, సహకారానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఆలయ నిర్మాణానికి సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కోసం బీహార్ పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్‌ను అధికారికంగా నియమించారని బీఆర్ నాయుడు వివరించారు. త్వరలోనే టీటీడీ ప్రతినిధులు సంప్రదింపులు జరిపి, నిర్మాణానికి సంబంధించిన తదుపరి చర్యలు చేపడతారని ఆయన స్పష్టం చేశారు.

# రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదన్న ఆర్థిక మంత్రి

**మొదటిపేజీ తరువాయి –** అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ రికార్డు స్థాయి కనిష్ఠానికి పడిపోయిన విషయం తెలిసిందే. డాలర్ తో రూపాయి మారకం విలువ ప్రస్తుతం 89.95 గా ఉంది. రెండు రోజుల క్రితం ఈ విలువ 90కి చేరింది. సమీప భవిష్యత్తులో ఈ మారకం విలువ రూ.91కి చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. రూపాయి పతనం పూర్తిగా ప్రతికూలం కాదని చెప్పారు. హిందుస్థాన్ టైమ్స్ లీడర్ షిప్ సదస్సులో మాట్లాడుతూ.. రూపాయి పతనం వల్ల భారత దేశంలోని ఎగుమతిదారులకు ప్రయోజనకరమేనని మంత్రి అభిప్రాయపడ్డారు.భారత రూపాయి మారకం విలువ ఇటీవల అమెరికన్ డాలర్‌తో పోలిస్తే చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఈ డిసెంబర్ 3న రూపాయి రూ. 90.43 వద్ద కనిష్ట స్థాయిని తాకింది. రూపాయి బలహీనపడటం వల్ల దిగుమతులు ఖరీదైనవిగా మారతాయి, ఇది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది మరియు విదేశాలలో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ ప్రయాణికుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుంది. అయితే, బలహీనమైన రూపాయి భారతీయ ఎగుమతిదారులకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. ఎందుకంటే వారి ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో చౌకగా మారతాయి.

# 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

**మొదటిపేజీ తరువాయి –** ద్వారా పరిశీలించారు.ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ అంతర్జాతీయ ఆర్థిక సదస్సును నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న సదస్సులో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహిం చనున్నారు. దేశ విదేశాల నుంచి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సినీ, క్రీడా ప్రముఖులు తరలి వస్తారు.గ్లోబల్ సదస్సు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధిం చినదని, తమ విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. గ్లోబల్ సమ్మిట్ వివరాలను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆయన మీడియాకు వివరించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 27 సెషన్లు ఉంటాయని, వివిధ రంగాల నిపుణులు, నిష్ణాతులను ఆహ్వానించినట్లు వెల్లడించారు.ఎయిర్‌లైన్స్ సమస్య త్వరలో పరిష్కారమ వుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమిట్‌కు వివిధ దేశాల ప్రతినిధులు భారీ

# సెంటిమెంట్ విషయాల్లో సెటిల్‌మెంటా

**మొదటిపేజీ తరువాయి –** చెల్లించాడు కదా, తప్పేముందని జగన్ వాదించడం అనైతికమని అన్నారు. "భక్తులు ఎంతో భక్తితో సమర్పించిన కానుకలు, ముడుపులను కొట్టేసిన దొంగలతో సెటిల్మెంట్ ఏంటి? రూ.72 వేలు అనేది చిన్న మొత్తమే కావచ్చు, కానీ దేవుడి హుండీలో చోరీ చేయడం చిన్న తప్పా? దాన్ని సెటిల్ చేయడం మహాపాపం కాదా?" అని చంద్రబాబు నిలదీశారు. కోట్ల మంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా మాట్లాడటం ఘోరమని, జగన్ వ్యాఖ్యలపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోందని తెలిపారు.



**నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించింది**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎలాంటి మొహమాటాలకు తావులేదని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రశాంతంగా ఉండే ప్రాంతాలను సైతం నేరమయం చేసిందని, నేరస్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. నెల్లూరులో లేడీ డాన్లు తయారవడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు."ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు, విజయనగరం లాంటి జిల్లాల్లో గతంలో ఎలాంటి అధికారులను ఎస్పీలుగా నియమించినా సరిపోయేది. కానీ గత ఐదేళ్ల పాలనలో అక్కడ కూడా నేరస్తులు తయారయ్యారు. నెల్లూరులో ఏకంగా లేడీ డాన్లను తయారు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి సంస్కృతిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. నేరస్తులను ఏరివేస్తాం, రౌడీలను అణిచివేస్తాం" అని హెచ్చరించారు.

**రాజధాని పనుల్లో వేగం... విద్యారంగంలో మార్పులు**

రాజధాని అమరావతి రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని, దీంతో నిర్మాణ పనుల్లో వేగం పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఇటీవల తాను రైతులతో నిర్వహించిన సమావేశం సత్ఫలితాలనిచ్చిందని, రెండో దశ భూ సమీకరణకు కూడా రైతులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు, రైతులు, ప్రభుత్వం సంతోషంగా ఉంటే కొందరికి మాత్రం కడుపు మండుతోందని పరోక్షంగా విమర్శించారు. అదేవిధంగా, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మెగా పేరెంట్ టీచర్ మీటింగ్' ఒక బ్రాండ్‌గా మారిందని, విద్యాశాఖలో నారా లోకేశ్ తీసుకువస్తున్న సంస్కరణలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని చంద్రబాబు వివరించారు.

# సమావేశాల్లో ఎంపీలు బుద్ధిమంతులుగా కూర్చుంటున్నారు

**మొదటిపేజీ తరువాయి –** ఆంధ్రప్రదేశ్ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను పక్కనపెట్టి, ప్రధాని నరేంద్ర మోదీ మెప్పు కోసం పనిచేస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంటులో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై నోరు మెదపకుండా, బీజేపీకి బినామీలుగా, మోదీ చేతిలో కీలుబొమ్మలుగా మారారని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎంపీల వైఖరిపై ఆమె మండిపడ్డారు. షర్మిల స్పందిస్తూ, "రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లు గడిచినా, విభజన హామీలు ఇప్పటికీ నెరవేరలేదు. పార్లమెంటులో మన ఎంపీలు బుద్ధిమంతుల్లా కూర్చుంటున్నారు. మోదీ మాట్లాడితే చప్పట్లు కొట్టడానికి పోటీ పడుతున్నారు. వారికి రాష్ట్ర ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమయ్యాయి. పేరుకు వేర్వేరు పార్టీల ఎంపీలు అయినా, వారంతా బీజేపీకి రబ్బర్ స్టాంపుల్లా మారిపోయ ారు. బీజేపీ ప్రవేశపెట్టే బిల్లులకు గొర్రెల్లా తలలూపడం తప్ప వారికి ఏమీ చేతకావడం లేదు" అని విమర్శించారు.విభజన హామీలను ప్రజలకు ఇచ్చిన చెక్కుతో పోల్చిన షర్మిల, "2014 నాటికే విభజన హామీల విలువ రూ. 5 లక్షల కోట్లు. ఆ చెక్కు మన చేతిలో ఉన్నా, దాన్ని ఎన్‌క్యాష్ చేసుకోలేని దుస్థితిలో ఉన్నాం. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయలేదని పార్లమెంటరీ కమిటీ చెప్పినా, మన ఎంపీలు మౌనంగా ఉండి గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారు" అని ఎద్దేవా చేశారు."రాష్ట్రంలో 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు... మీరు నిజంగా తెలుగు బిడ్డలే అయితే, మీలో ప్రవహించేది తెలుగువాడి రక్తమే అయితే, మీకు ఓట్లు వేసిన ప్రజల మీద కృతజ్ఞత ఉంటే, ఇప్పటికైనా విభజన హామీలపై నోరు విప్పండి. ప్రధాని మోదీ మోసాలను పార్లమెంటు వేదికగా నిలదీయండి" అని కాంగ్రెస్ పార్టీ పక్షాన



డిమాండ్ చేశారు.

# టికెట్ ధరలపై పరిమితి విధిస్తూ ఎయిరిండియా నిర్ణయం

**మొదటిపేజీ తరువాయి –** అనుగుణంగా ధరలను పెంచుతాయని, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అలా జరగకుండా నివారించేందుకే ఈ చర్యలు తీసుకున్నామని ఎయిర్ ఇండియా ప్రతినిధి వివరించారు.అయితే, థర్డ్–పార్టీ ప్లాట్‌ఫామ్‌లలో కనిపించే వన్–స్టాప్ లేదా టూ–స్టాప్ విమానాలు, అలాగే ఎకానమీతో పాటు ప్రీమియం ఎకానమీ లేదా బిజినెస్ క్లాస్ కలిపి బుక్ చేసే ప్రయాణాలపై పరిమితులు విధించడం సాంకేతికంగా సాధ్యం కాదని ఎయిరిండియా సంస్థ స్పష్టం చేసింది. అయినప్పటికీ, అలాంటి ప్లాట్‌ఫామ్‌లతో మాట్లాడి ధరలను అదుపులో ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొంది. ప్రయాణికులు, వారి లగేజీని వీలైనంత త్వరగా గమ్యస్థానాలకు చేర్చేందుకు అదనపు సామర్థ్యాన్ని జోడించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపింది.

**రంగంలోకి దిగిన కేంద్రం... ఇండిగోకు కీలక ఆదేశాలు**

మరోవైపు, ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. తన నియంత్రణ అధికారాలను ఉపయోగించి, ప్రభావిత మార్గాల్లో అన్ని విమానయాన సంస్థలు తప్పనిసరిగా సరసమైన ఛార్జీలనే వసూలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు ఈ ధరల పరిమితులు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. నిబంధనలను ఉల్లంఘించే వారిపై తక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఇండిగో సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రద్దయిన లేదా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు ఇవ్వాల్సిన రిఫండ్లన్నీ ఆదివారం రాత్రి 8 గంటల కల్లా పూర్తి చేయాలని గడువు విధించినట్లు చెప్పారు. అలాగే, ప్రయాణికులకు దూరమైన లగేజీని గుర్తించి, రాబోయే 48 గంటల్లో వారి ఇళ్లకు లేదా వారు కోరుకున్న చిరునామాకు చేర్చాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రియల్




టైమ్ డేటా ద్వారా విమాన ఛార్జీలను శితంగా గమనిస్తున్నామని, ప్రయాణికుల ప్రయోజ నాలను కాపాడేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రిత్వ శాఖ హామీ ఇచ్చింది.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి నీరు అందిస్తాం

**మొదటిపేజీ తరువాయి –** బహిరంగ రంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి గడీల పాలనను కూల్చారని రేవంత్ అన్నారు. పోరాటాల పౌరుషం ఉన్న గడ్డ నల్గొండ జిల్లా అని, నిజాం నిరంకుశ పాలనను ఎదురించిన జిల్లా నల్గొండ అని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు పేదలకు ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, ఉన్న రేషన్‌కార్డుల్లో పేర్లు చేర్చుకునేందుకు కూడా పదేళ్లపాటు అవకాశం ఉండలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్‌కార్డులు ఇచ్చిందని గుర్తు చేశారు. రేషన్‌కార్డులపై దొడ్డుబియ్యం రద్దు చేసి సన్నబియ్యం ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, పేదల ఆకలి తీరినప్పుడే నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని విశ్వసించామని పేర్కొన్నారు. కేటీఆర్ ఒక్కడు చాలు కేసీఆర్‌ను నాశనం చేయడానికని ఎద్దేవా చేశారు.గుజరాత్ సహా దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదని సీఎం తెలిపారు. ఇంకా ఏ రాష్ట్రంలో సన్నబియ్యం ఇస్తున్నారో బీజేపీ నేతలు చెప్పాలని కోరారు.



యూపీఏ ప్రభుత్వంలో రాష్ట్రంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. గత పదేళ్లలో ఎంతమంది పేదలకు ఇళ్లు ఇచ్చారో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఊరిలో ఓట్లు అడుగుదామని తాను సవాలు విసిరానని, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం జరిగిన గ్రామంలో మీరు ఓట్లు అడగాలని కేసీఆర్‌కు చెప్పానని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే 4.50 లక్షల ఇళ్లు పేదలకు మంజూరు చేశామని తెలిపారు. లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించిందే ఇందిరమ్మ ప్రభుత్వమని, రుణమాఫీ పేరిట పదేళ్ల పాటు రైతులను కేసీఆర్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని, ఒకే విడతలో రూ.2 లక్షల చొప్పున రూ.21 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని వివరించారు."గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా కేసీఆర్ కలవలేదు. ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌లోకి మంత్రులు సహా ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు ఫామ్‌హౌజ్‌లో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను కూడా కేసీఆర్ కలుస్తున్నారు. కేటీఆర్ ఒక్కడు చాలు కేసీఆర్‌ను నాశనం చేయడానికి. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పదేళ్లపాటు పట్టించుకోలేదు. నల్గొండ జిల్లా ప్రజల మీద పగబట్టి ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పడావు పెట్టారు. ఎస్ఎల్‌బీసీ పనులు మేం ప్రారంభించగానే సొరంగంలో దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగితే బీఆర్ఎస్ నేతలు సంబరపడ్డారు. ఏదేమైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసి నీరు

# హైదరాబాద్‌లో 'ఆపరేషన్ కవచ్'



**మొదటిపేజీ తరువాయి –** హైదరాబాద్ నగరంలో 'ఆపరేషన్ కవచ్' పేరుతో నాకాబందీ నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ వెల్లడించారు. కమిషనరేట్ చరిత్రలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు.హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలను మరింత పటిష్ఠం చేసే దిశగా, రాత్రి 10 గంటల నుంచి 'ఆపరేషన్ కవచ్' పేరుతో నగరవ్యాప్తంగా విస్తృతమైన నాకాబందీని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ కమిషనరేట్ చరిత్రలోనే మొదటిసారి దాదాపు 5,000 మంది పోలీసు సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. ఏకకాలంలో 150 కీలక ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో శాంతిభద్రతలు, ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్ విభాగాలతో పాటు ఆర్మ్‌డ్ రిజర్వ్, బ్లూ కోల్ట్స్, పెట్రోలింగ్ బృందాలు సంయుక్తంగా పాల్గొంటున్నట్లు చెప్పారు. ప్రజా భద్రత కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో నగర పౌరులందరూ పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# మల్లు భట్టి విక్రమార్క ఇంట్లో చిరంజీవి, నాగార్జున

**ప్రజా భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో చిరంజీవి, నాగార్జున భేటీ**

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఇద్దరు అగ్ర నటులను ఆహ్వానించిన భట్టి**

**ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్తుకు కీలకమని తెలిపిన ఉప ముఖ్యమంత్రి**



తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అగ్ర నటులు చిరంజీవి, అక్కినేని నాగార్జున తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో ఆయన అధికారిక నివాసం ప్రజా భవన్ లో భేటీ అయ్యారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు వారిని ప్రభుత్వం తరపున భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎంను కలిసేందుకు చిరంజీవి, నాగార్జున వెళ్లారు.ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకమని ఆయన అన్నారు. "మా విజన్ డాక్యుమెంట్ ద్వారా ప్రపంచం దృష్టిని తెలంగాణ వైపు ఆకర్షిస్తాం. ఈ సదస్సులో మొత్తం 27 సెషన్లు ఉంటాయి. వివిధ రంగాలకు చెందిన నిపుణులను, ప్రముఖులను ఆహ్వానించాం" అని వివరించారు.ఈ సమ్మిట్‌కు వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు హాజరవుతారని భట్టి తెలిపారు. "ముఖ్య అతిథులకు ఎలాంటి రవాణా సమస్య రాకుండా చూసుకుంటాం. అవసరమైతే ప్రత్యేక విమానం కూడా ఏర్పాటు చేస్తాం. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. చిత్ర పరిశ్రమ నుంచి ప్రముఖులు హాజరుకావడం సమ్మిట్‌కు మరింత శోభను తెస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్ సర్పంచ్ గా ఎస్ వెంకటేష్ మహారాజ్ ను గెలిపించండి

### మాజీ, జెడ్పీటీసి రాకేష్ మహారాజ్





**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచ్ గా ఎస్, వెంకటేష్ మహారాజ్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ జెడ్పీటిసి రాకేష్ మహారాజ్ అన్నారు. శనివారం బషీరాబాద్ గ్రామపంచాయతీలో మాజీ జెడ్పీటిసి రాకేష్ మహారాజ్ మరియు రోహిత్ మహారాజ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ స్థానిక సంస్థలో బషీరాబాద్ గ్రామ అభివృద్ధి కోసం ఎస్ వెంకటేష్ మారాజును గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు రాజన్న పవన్ ఠాగూర్ రాము నాయక్ సిద్ధార్థ (బబ్లు)మునీర్ ఫేక్ ఎండి మస్తాన్ విశ్వనాథ్ జగన్నాథరావు రవి ప్రసాద్ వార్డు సభ్యులు యువకులు మహిళలు ఉత్సాహంతో పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు



**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండలకేంద్రంలో గుడెబాల్లూరు గ్రామం లో మెయిన్ రోడ్డు లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన అంబెడ్కర్ యువజన సంగం నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం వేద పేద జాతి కొరకు అగ్రవర్ణాల నుండి విముక్తి కల్పించుటకు నిరంతరం పోరాటం చేస్తూ అందరికి సమాన హక్కులు కల్పిస్తూ పోరాడిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరించుకుంటూ అంబేద్కర్ లేకపోతే మన పేదవారగల రిజర్వేషన్ హక్కులు ఉండేవి కాదని అతని కృషి తరం నుండి మనందరినీ ఒక స్థాయిలో ఉన్నామంటే ఆది అంబేద్కర్ ఇచ్చిన వరం అందుకే గిరిజన యువతీ యువకులు అంబేద్కర్ జీవిత చరిత్ర అతను పోరాడిన ఆశయ సాధనల కోసం వాటి గురించి నిరంతరం తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో గుడెబాల్లూరు అంబెడ్కర్ యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అక్రమ నిర్మాణాలకు అండగా జొన్నాడ

### త్రిబుల్ వన్ జీవోకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు
### యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని నార్సింగ్ మున్సిపల్
### అక్రమ నిర్మాణాలు మున్సిపల్ కమిషనర్ టిపిఓ కు కనిపించడం లేదా
### అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ పరిధి జొన్నాడ లో యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నార్సింగి మున్సిపల్ అధికారులు టిపిఓ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. త్రిబుల్ వన్ జీవోకు విరుద్ధంగా పెద్ద ఎత్తున కన్వెన్షన్ హాల్ అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. 111 జీవోలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి వీల్లేదని నిబంధనలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎత్తున కన్వెన్షన్ హాల్ జోరుగా కొనసాగుతున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది అటువైపు కన్నెత్తి చూడడం లేదని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్న అయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ప్రజలు ఆరోపిస్తున్నారు. జొన్నాడ గ్రామానికి వచ్చే ముందు ప్రధాన రహదారి పక్కన జోరుగా అక్రమ నిర్మాణం జరుగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే మున్సిపల్ అధికారులు జోక్యం చేసుకొని కన్వెన్షన్ హాళ్ల అక్రమ నిర్మాణాల పై చర్యలు చేపట్టాలని స్థానికులు ప్రజలు కోరుకుంటున్నారు

# జమలాపురం ఆలయంలో భక్తులు పూజలు





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల పరిధిలోని తెలంగాణ తిరుపతిగా వాసిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు శనివారం పూజలు చేసి స్వామివారి కృపాకటాక్షములు పొందారు. స్వామివారికి ప్రాతఃకాల అర్చనలు సర్వాంగ అభిషేకం నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయానికి శనివారం భక్తుల పోటెత్తారు. ఆలయ పరిసర ప్రాంతంలోనీ ఉప ఆలయాలలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్లలు పొంగించి స్వామివారికి నివేదించారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రములో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, మురళీకృష్ణ,అర్చకులు, సిబ్బంది, భక్తులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి అశోక్ నివాసంలో అయ్యప్ప శరణు ఘోష

### ముఖ్య అతిథులుగా గూడెం మధుసూదన్ రెడ్డి
### మాజీ సర్పంచ్, సురేందర్ గౌడ్

**జిన్నారం, డిసెంబర్ 6 అక్షర విజేత :** గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం గ్రామం అంబేద్కర్ కాలనీలో మంత్రి అశోక్, కన్నయ్య ఆధ్వర్యంలో మహాపడి పూజ మహోత్సవం శనివారం ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మాదారం అంబేద్కర్ కాలనీ మార్మోగింది. సత్యనారాయణ, వినోద్ గురుస్వాములు అర్చకులు 18 మెట్ల పూజ, గణపతి, కుమారస్వామికి అభిషేకం, అర్చనలు చేశారు. మహ పడిపూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప శరణు ఘోషతో మంత్రి నివాసం దద్దరిల్లింది. ఆద్యంతం అయ్యప్పను కొలుస్తూ



ఉర్రూతలూగించారు. నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఇతర గ్రామాల నుంచి వచ్చిన స్వాములను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాళ్లని ఘనంగా స్వాగతించి, సత్కరించిన మంత్రి అశోక్ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా గూడెం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... అయ్యప్ప మాలధారణ పవిత్రంగా మారుతుందని, మానవ జీవితం భక్తి మార్గంతో సమాజానికి అయ్యప్ప దీక్ష ఎంతో దోహదపడుతుందన్నారు. అనంతరం మంత్రి అశోక్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాం చేయటం అభినందనీయమని, ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీవాసులు, భక్తులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్, సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ రామ్ లాల్

**అక్షర విజేత కృష్ణ :** గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి సీఐ రామ్‌లాల్, కృష్ణ ఎస్సై ఎస్ యం నవీద్ లు ఎస్ఎస్టి బృందంతో కలిసి కృష్ణ బ్రిడ్జి చెక్‌పోస్ట్ వద్ద విస్తృతంగా వాహనలు తనిఖీలు నిర్వహించడం జరిగింది అని చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని, వాహనాలలో తీసుకెళుతున్న అనుమానాస్పద వస్తువులు, నగదు, మద్యం, ఆయుధాలను పూర్తిగా పరిశీలిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని తెలిపారు. అంతేకాకుండా, అధికారులు గుడేబల్లూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ప్రత్యక్షంగా సందర్శించి పరిశీలించారు. ఈ గ్రామంలో మొత్తం 14 పోలింగ్ బూత్‌లు ఉండగా, వాటిలో పలు కేంద్రాలు సమస్యాత్మకంగా గుర్తించబడిన నేపథ్యంలో ప్రత్యేకంగా తనిఖీలు చేయడం, భద్రతా చర్యలను పటిష్ఠ పరచడం జరిగిందని తెలిపారు. ముందస్తు పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ





కెమెరాలు, లైటింగ్, బ్యారికేడింగ్, పోలీసులు బందోబస్తు వంటి అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడమే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ఎలాంటి ఉల్లంఘనలను సహించబోమని స్పష్టం చేశారు.



# సత్తుపల్లి వన్యప్రాణుల అక్రమ వేట కేసులో ప్రధాన నిందితుల అరెస్ట్

### జిల్లా అటవీ కాంప్లెక్స్,అటవీ కార్యాలయం ఖమ్మం.

**అక్షర విజేత ఖమ్మం:-** జిల్లా అటవీ కాంప్లెక్స్, ఖమ్మం ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐ ఎఫ్ ఎస్ , జిల్లా అటవీ కాంప్లెక్స్‌లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల సత్తుపల్లి అర్బన్ పార్క్ పరిధిలో జరిగిన వన్యప్రాణుల అక్రమ వేట కేసు నేపథ్యంలో ఈ కేసు పురోగతిపై ఆయన కీలక వివరాలను వెల్లడించారు. ఆపరేషన్ వివరాలు మరియు అరెస్టులు సుదీర్ఘ గాలింపుచర్యలు, నిరంతర నిఘా, ప్రత్యేక బృందాల సమన్వయంతో ఈ కేసులో ప్రధాన నిందితులైన మెచ్చ రఘు, కుంజా భరత్‌లను అటవీశాఖ%-%జిల్లా టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా అరెస్ట్ చేసింది. అరెస్టు అనంతరం నిందితులను సత్తుపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా, మహానీయ న్యాయస్థానం వారిని 16.12.2025 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపిన్నారు .చట్టపరమైన చర్యలునిందితులపై తెలంగాణ ఫారెస్ట్ యాక్ట్, 1967, వైల్డ్ లైఫ్ (ప్రొటెక్షన్) యాక్ట్, 1972 మరియు అర్మ్స్ యాక్ట్, 1959లలోని



సంబంధిత నిబంధనల కింద కఠిన కేసులు నమోదు చేయబడ్డాయని డి ఎఫ్ వో పేర్కొన్నా రు. అడవి జంతువుల వేట, వన్యప్రాణుల హానీ, అక్రమ ఆయుధ వినియోగంపై శూన్య సహన విధానంతో కొనసాగుతున్నామని ఆయన వివరించారు. భవిష్యత్తు కార్యాచరణ ఇలాంటి అక్రమ వేట ఘటనలను నిరోధించడానికి జిల్లాలో పహారా వ్యవస్థను బలోపేతం చేయడం, రహస్య సమాచార సేకరణను విస్తరించడం, సున్నిత ప్రాంతాల్లో లక్ష్యిత ప్రత్యేక దాడులు నిర్వహించడం వంటి చర్యలను మరింత దృఢంగా అమలు



చేయనున్నట్టు అటవీశాఖ ప్రకటించింది. మీడియాకు ధన్యవాదాలు "వన్యప్రాణి సంరక్షణ, అటవీ రక్షణ, ప్రజలలో అవగాహన పెంపు కోసం ఖమ్మం అటవీ విభాగం చేపడుతున్న చర్యలను సమాజానికి చేరవేయడంలో మీడియా భూమిక అత్యంత ముఖ్యమైనది. ఖచ్చితమైన సమాచారం, బాధ్యతాయుతమైన ప్రచారం ద్వారా మీరు అందిస్తున్న సహకారం అమూల్యంబీ ఈ మద్దతు ఇదే విధంగా కొనసాగాలని ఆశిస్తున్నాను" అని డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐ ఎఫ్ ఎస్ మీడియా సమావేశంలో తెలిపారు.

# ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



### జిల్లా ఎన్నికల అధికారి- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం పాపన్నపేట మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి పేజ్ ఎలక్షన్ల కోసం నామినేషన్ లు పూర్తయ్యాయని, ఆయా గ్రామాల్లో క్యాంపియన్ నడుస్తుందన్నారు. మొదటి పేజ్ ఎన్నికల కోసం డిసెంబర్ 11న పోలింగ్ ఉన్నందున



డిసెంబర్ 10 రోజున ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకోవాలని ఆదేశించారు. మొదటి ఫేజ్ లో ఆరు మండలాలో సర్పంచి, వార్డు సభ్యులకు జరిగే ఎన్నికలను అత్యంత పారదర్శకంగా జరగాలని తెలిపారు. మొదటి పేజ్ లో 14 గ్రామపంచాయతీల సర్పంచి, వార్డు సభ్యుల ,ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తయిన కూడా ఆయా గ్రామాల్లో ఎన్నికల నియమావళి కొనసాగుతుందన్నారు. ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులు అందితే ఫ్లైయింగ్ స్కాడ్ టీములు దర్యాప్తు చేసి ఎన్నికల నియమాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలు జరుగుతున్న గ్రామాల్లో



ఎన్నికల నియమాలు పాటించి నిబంధనల మేరకే ప్రచారం చేయాలన్నారు. గ్రామాల్లో 100 శాతం ఓటింగ్ సాధించాలన్నారు. 100 శాతం ఓటింగ్ జరిగిన గ్రామపంచాయతీలను ఘనంగా సన్మానించి ,ప్రత్యేక బహుమతులు అందిస్తామని తెలియజేశారు. ఓటింగ్ లో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. డబ్బు ,మద్యం లాంటి ప్రలోభాలకు గురికాకుండా గ్రామ ,వార్డు అభివృద్ధికి ఎవరైతే తోడ్పడేవారు ఉంటారో వారిని నిజమైన సర్పంచ్ గా , వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సిబ్బంది ఉన్నారు.

# సాటి మనిషి పట్ల సఖ్యత తో జీవించడమే దేవుని యెడల నిజమైన భక్తి



**అక్షర విజేత ఖమ్మం:** జమాఅతె ఇస్లామీ హింద్ సౌత్ శాఖ ఆధ్వర్యంలో గొల్లగూడెం మస్జిద్ సెంటర్ నందు పొరుగు వారి హక్కులు అనే అంశంపై నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రుద్రంపుర్ జమాఅతె ఇస్లామీ హింద్ సభ్యులు అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ ఆదర్శ సమాజం కోసం, శాంతియుత సత్ సమాజం కోసం మంచి పొరుగు వారిగా జీవించాలని ఇస్లాం బోధిస్తుంది పొరుగు వారు పస్తులు ఉండగా మీరు మాత్రం కడుపు నిండా తిని నిదుర పోతే మీరు విశ్వాసులే కాదు అంటే పొరుగు వారు బాధల్లో



ఉండగా మీరు మాత్రం మీ భార్య పిల్లల తో హాయిగా తింటూ ఆనందాల్లో తెలి ఆడితే మీరు దైవాన్ని విశ్వాసించే వారు కానేకాదు అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అలాగే మీ పనుల వల్ల మీ పొరుగు వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన మీరు విశ్వాసులు కాదు అని అన్నారని దైవాన్ని నమ్మేవారు పొరుగు వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి అని అన్నారు.అలాగే బజార్ లో ముఖ్యంగా పార్కింగ్ విషాయాల్లో , ఏదైనా శుభకార్యాలు జరుపుకునే సందర్భంగా లో కూడా పక్కవారికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలి అని కోరారు. చిన్న చిన్న విషయాలకు పట్టింపులకు పోకుండా ఒకరినొకరు క్షమించే మనస్తత్వం కలిగి ఉన్నప్పుడే సమాజం లో శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి అందరికీ సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని దైవం చే ప్రేమించబడాలి అంటే కులమతాలకు అతీతంగా అందరితో మంచితనం తో మసలుకోవాలి అని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా మాట్లాడుతూ జీవితం శాశ్వతం కాదని శాశ్వతమైన జీవితం మరణానంతరం జీవితం అని ఆ జీవితానికి ఈ జీవితం ఒక పరీక్ష అని అన్నారు.దేవుని న్యాయస్థానం లో మొట్టమొదట ప్రవేశ పెట్టబడే సాక్షి పొరుగు వారని వారితో మనం వ్యవహారించే తీరే మన స్వర్గ నరకాలను నిర్ణయం జరుగుతుంది అని అన్నారు. చివరిగా జమాఅతె ఇస్లామీ హింద్ సభ్యులు అమెర్ మరూఫ్ మాట్లాడుతూ ఇరుగుపొరుగు వారితో మానవతా సంబంధాలు పటిష్టమైతేనే సామాజిక ఐక్యత వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ , నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్ , హాఫీజ్ అజీముద్దిన్ , మౌలానా ఇంతియాజ్, అబ్దుల్ రహీం , ఇమ్రాన్, ముజీబ్ , మదర్ , ఫయాజ్, పురుషులు, స్త్రీలు అదిక సంకేలో పాల్గొన్నారు.

# పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం



### గణితం మాష్టారుగా వ్యవహరించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**అక్షరవిజేత,పాపన్నపేట :** జిల్లాలో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. పాపన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి గణితంలో విద్యా సామర్థ్యాలను పరీక్షించిన అనతరం పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రతిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సమానత్వం, న్యాయం కోసం పోరాడిన యోధుడు డా. బి.ఆర్. అంబేద్కర్

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

డిసిసి లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు.





**అక్షర విజేత ఖమ్మం:** సమానత్వం, న్యాయం కోసం పోరాడిన యోధుడు డా. బీ ఆర్ అంబేద్కర్ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయలనాగేశ్వరరావు,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసన సభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రస్సన్నకృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,మరియు పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు భారతదేశంలో రక్షణ కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. బలహీన వర్గాల రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం మరవలేనిదని అన్నారు. భరతజాతి ఉన్నంతకాలం అంబేద్కర్ను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుజిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ ,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్ నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, షేక్ అబ్బాస్ బేగ్,కిలారి అనిల్ కుమార్,సంపటం నరసింహారావు, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్,నారాయణ, కాళంగి కనకరాజు, బెజ్జం గంగాధర్, వసీం, రజీ, జహీర్,మహమూద్,కిరణ్, సుదర్శన్,యశ్వంత్, జయప్రకాష్ నాయుడు, చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ,ఊరుకొండ చంద్రిక,సుకన్య,నీలవేణి, దామా స్వరూప,అన్నపూర్ణ, భూక్యా సురేష్ నాయక్, ఫజల్, రమాదేవి, నల్లమో తు రవి, తలారి నాగభూషణం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉంది

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలి

పరకాల మండల స్థాయి సన్నాహక సమావేశంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





**అక్షర విజేత: హన్మకొండ/ పరకాల :** శనివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్ నందు నిర్వహించిన పరకాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు మరియు పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సమావేశాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐక్యమత్యంతో కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు.పరకాల మండలం లోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల జాబితాను తెలిపారు.పాత కొత్త తేడా లేకుండా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఓటు అడిగే హక్కు ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని,గత రెండు సంవత్సరాలుగా మనం చేసిన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రచార అస్త్రాలుగా ఉపయోగించుకొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై నమ్మకం కలిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు.

# భావితరాల ఐకమత్యం తోనే బహుజన రాజ్యాధికారం









**అక్షర విజేత ఖమ్మం : -** అంబేద్కర్ స్టాచ్యు వద్ద బహుజన కులాల ఐక్యవేదిక జేఏసీ చైర్మన్ , మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా బహుజన ముద్దుబిడ్డ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయనకు ఘనమైన నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ ఎనలేని సేవ చేశారని , ఆయన ప్రపంచ జ్ఞాని అని కొనియాడారు . ఆయన ఆశయాలు భావితరాలు ఐకమత్యంతో కుల మత , భేదాలు లేని మానవతా ..దృక్పథంతో స్వేచ్ఛ సమానత్వంతో మెలగాలని ఆయన కన్న కలలు మనం నెరవేర్చాలని వారన్నారు . విశ్వవిఖ్యాత జ్ఞాని భారత దేశ బహుజనుల ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్యాణము పొందిన రోజు భారతీయులకు మరియు బహుజనులకు విషాదకరమైన బాధాకరమైన రోజు మానవ సమాజం సోదర భావంతో మెలగాలని కుల , మత , భేదాలు లేని జ్ఞానవంతమైన సమాజం నా భారతదేశం ఉండాలని, తన జీవితాంతం పోరాడి ఆరాటపడిన అలసి సొలసిన భరతమాత ముద్దుబిడ్డ ఆశయాలు సాధించాలని పిలుపునిచ్చారు . ఎంతో భవిష్యత్తు ఉన్న బీసీ బిడ్డ సాయి ఈశ్వర చారి అకాల మరణం పట్ల సానుభూతిని ప్రకటిస్తూ సాయి ఈశ్వర చారి చిత్రపటానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ , మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుంతెటి వీరభద్రం , బహుజన కులాల సమన్వయకర్త కత్తి నెహ్రూ గౌడ్, అంబేద్కర్ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . నీ త్యాగం వృధా కాదని అన్నారు . ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్లూరి విజయ్ కుమార్ , వంశరాజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం వెంకన్న , ఖమ్మం గర్జన బహుజన కులాల జేఏసీ సలహాదారులు గౌరవరపు డేవిడ్ రాజ్ , చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటుక లాలత , జానపద కళాకారులు పమ్మి రవి , పాగి వెంకన్న పడిశాల వెంకన్న , టీఎంహెచ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లిగుండ్ల ముత్తయ్య , ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ తంబర్ల వెంకట్ కర్ణ మరియు ఖమ్మం నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన.. స్వర్ణ విజయ చంద్ర





**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని శనివారం ప్రత్యేక అధికారి విజయ చంద్ర అకస్మిక తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల జీవిత లక్ష్యాన్ని గురించి ఉన్నత చదువులు గురించి తగుచూచనలు చేశారు. అనంతరం ఎంఈఓ మురళీమోహన్రావు తో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి, విద్యార్థుల హాజరు పట్టిని తనిఖీ చేశారు .అలాగే స్టాక్ రిజిస్టర్ స్టాక్ ను పరిశీలించి ప్రతిరోజు రిజిస్టర్ లో తప్పనిసరిగా స్టాకు నమోదుచేయాలని ఎస్ ఓ సరితకు సూచించారు. తదుపరి విద్యార్థులతో కలిసి సహా పంతి భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యాలయం సమస్యల గురించి అడిగి తెలుసుకుని ఇట్టి సమస్యలను జిల్లా కలెక్టర్కు తెలిపి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునియులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిండు మనసుతో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించండి

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పి,సునీత రంగా రెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలం గన్వర్ గ్రామంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో నిండు మనసుతో ఆశీర్వదించి గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పి,సునీత రంగారెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు గ్రామ పరిస్థితులు మార్చే లక్ష్యం తో మీ ముందుకు వచ్చానని నిండు మనసుతో సర్పంచ్ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించాలని గ్రామానికి ఉన్న ప్రధాన సమస్యలకు పరిష్కారం చూస్తానని అందరికీ అందుబాటులో ఉంటూ సాయ సహకారాలు శక్తి వంచన లేకుండా గ్రామంలో కృషి తో ముందుకు సాగుతుందని ఇంటింటి ప్రచారంలో ఎక్కడ పోయిన కూడా వారికి ఘనంగా స్వాగతం పలుకుతూ వారిని ఆశీర్వదించి మా ఓటు మీకే అని భరోసా కల్పిస్తున్నారు స్థానిక ఓటర్ మహాసేనులు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ యువకులు మహిళలు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలిజగిత్యాల అడిషనల్ ఎస్పి శేషాద్రి రెడ్డి (ఐ.పీ.ఎస్)

రాయికల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ






**అక్షరవిజేత, రాయికల్ :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పి శేషాద్రి రెడ్డి (ఐ.పీ.ఎస్.) అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ ను శనివారం రోజు జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి రెడ్డి(ఐ.పీ.స్) ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా అడిషనల్ ఎస్పీ శేషాద్రి రెడ్డి (ఐపీస్) మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడు తో మరియు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళల,బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం అల్లిపూర్ గ్రామంలోని ఎన్నికలపోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అడిషనల్ ఎస్పీ శేషాద్రి రెడ్డి వెంట డి.ఎస్.పి. రఘు చందర్, జగిత్యాల రూరల్ సి.ఐ. సుధాకర్, రాయికల్ ఎస్సై సుధీర్ రావు ఉన్నారు.

# నిజాంపేట్ లో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి నివాళు అర్పించిన ప్రముఖులు



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ భారత రాజ్యాంగ రూపకర్త, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన మహానుభావుడు, భారత రత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘన నివాళులు అర్పించారు. నిజాంపేట్, రాజీవ్ గృహకల్ప, ప్రగతినగర్ కమాన్, బావార్చి సమీపంలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక చైర్మన్, దళిత రత్న అవార్డు గ్రహీత మేకల నగేష్ మాట్లాడుతూ"అంబేద్కర్ కలలుగొన్న అసమానతలు లేని సమాజం, నిజమైన స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ తన వంతు బాధ్యతగా పనిచేయాలి. సమాజ అభ్యున్నతికి ఆయన చూపిన దారిలో నడవడం మన అందరి కర్తవ్యం" అని తెలిపారు.కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ సంస్కృతిక సేన అధ్యక్షులు డాక్టర్ ఎస్.పీ. నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి %ఢ% కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర నాయక్, గోపాల్ మహారాజ్, దళిత రత్న అవార్డు గ్రహీత మరియు మాల కులాల యునైటెడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొదమగండ్ల అమృతయ్య, బాల పీరు, ముత్యాలు, లబిశెట్టి నరేష్ గుప్తా, పాల శ్రీనివాసులు, సురేష్, శ్రీనివాసులు, రవీందర్ నాయక్, మల్లయ్య నాయక్, శంకరన్న, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకై కృషి చేద్దాం

వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వార చిత్రపటానికి వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవమైన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు మిర్యానం సురేష్, రాజు నాయక్, వట్టం నర్సిములు, నాయకులు రహీం, గజేందర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా నూతన కాంగ్రెస్ అధ్యక్షులు ని మర్యాదపూర్వకం గా కలిసిన భూక్యా సురేష్ నాయక్



**అక్షర విజేత ఖమ్మం:-** కాంగ్రెస్ అధిష్టానం నూతనంగా నియమించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని ఈ రోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు మర్యాదపూర్వకం గా కలిసి వారికీ శుభాకాంక్షలు చెప్పి అభినందనలు తెలిజేసి వారి సేవలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ కి మరియు జిల్లా ప్రజానీకానికి ఉండాలని అందరిని సమన్వయం తో కలుపుకొని ముందుకు సాగాలని కోరుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకన్న, కేసిరెడ్డి సురేష్ రెడ్డి.

# ఉంగరం గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధి కి పట్టం కట్టండి

ప్రజల ప్రేమ ఆదరణ నాకు నిజమైన బలం

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలారి సుశీల వీరప్ప





**అక్షర విజేత, తాండూరు :** సేవా తత్వాన్ని నా లక్ష్యం అంటూ బీఆర్ఎస్ పార్టీ మాజీ,సర్పంచ్ అభ్యర్థి తలారి సుశీల వీరప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధి కి పట్టం కట్టండి పదవులు వస్తాయి అన్నది ముఖ్యం కాదు ప్రజల మనసులో చోటు సంపాదించడం నిజమైన గౌరవం సేవ తత్వం నా కుటుంబం అన్నారు శనివారం పెద్దముల్ మండలం గాజీపూర్ గ్రామంలో ఇంటి ఇంటి ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తలారి సుశీల వీరప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేయండి అభివృద్ధి కీ పట్టం కట్టండి గతంలో గ్రామ సేవా నాయకుడిగా ప్రజల సేవ స్ఫూర్తిని మరింత బలపరుస్తాను అని ఇంటి ఇంటి ఇంటి ప్రచారంలో గ్రామ ప్రజలు ఒకసారి మళ్ళీ ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తా అని ఆయన అన్నారు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ సధారణ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని గ్రామంలో తాగునీరు రహదారులు విద్యుత్ వంటి ప్రజా సమస్య లను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేశాను ప్రజల ప్రేమ ఆదరణ నాకు నిజమైన బలం అని అదే తనను సేవా మార్గంలో నడిపిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు ప్రచారంలో పాల్గొన్నరు

# గణపురం లో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

కటుకూరి రాధిక శ్రీనివాస్ వెనుకనే మేముంటాం అంటున్న గ్రామ ప్రజలు





**అక్షర విజేత, గణపురం:** గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి రాధిక శ్రీనివాస్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని నాయకులు కార్యకర్తలు కోరారు. అనంతరం రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తీర్చడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేస్తానని ప్రజలకు సర్పంచ్ బాధ్యతను వహిస్తానని ప్రజలు తమ అమూల్యమైన ఓటునుతన బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

# 8వ వార్డులో అధ్వాన స్థితిలో మురికి కాలువ

రోడ్డుపై పారుతున్న మురుగునీరు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని 8వ వార్డులో మురుగు కాలువల పరిస్థితి అధ్వాన స్థితిలో మారాయి. మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో రోడ్డుపై నుండి మురుగునీరు పారుతున్నాయి. దీంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# పోటాపోటీగా నామినేషన్లు.... ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల పర్వం

బిచ్కుంద మండలంలో సర్పంచ్ కు 141, వార్డు మెంబర్లకు 436 నామినేషన్లు




**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలు చేశారు. సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరగడంతో, స్వీకరణ కేంద్రాల వద్ద అభ్యర్థులు భారీ క్యూలు కట్టారు. బిచ్కుంద మండలంలో సర్పంచ్ కు 141, వార్డు మెంబర్లకు 436 నామినేషన్లు వచ్చాయని మండల పరిషత్ అధికారి గోపాలకృష్ణ తెలియజేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం









## బాబాసాహెబ్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన,కిషన్ నాయక్,పి ఆనంద్ మాదిగ, అర్ధ సుధాకర్ రెడ్డి

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాదిగ మాట్లాడుతూ,ప్రపంచంలోనే మొట్టమొదటగా వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఆర్థిక మూల సూత్రాలను అందించిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అంతేకాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, అతి పెద్ద న్యాయవ్యవస్థ తయారవ్వడానికి కారకులైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.ఆయన గురువు అయినటువంటి మహాత్మ జ్యోతిబాపూలే సూచించినటువంటి సామాజిక రుగ్మతలను విడనాడి కేవలం కొన్ని వర్గాలకే అక్షరం నేర్చుకునే అర్హత ఉండేది అలాకాకుండా సబండవర్ణాలకు అక్షరం నేర్పించినటువంటి మొట్టమొదట ఈ దేశంలో బడుగు బలహీన వర్గాలకు అక్షరాన్ని అందించిన వ్యక్తి మహాత్మ జ్యోతిబాపూలే అయితే వాటిని అన్నిటిని చట్ట రూపంగా దాల్చే విధంగా చేసినటువంటి వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. దేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించినటువంటి ఆర్థిక, సామాజిక, రాజకీయ సంస్కరణలను కనీసం పాటించిన ఈ దేశం ప్రపంచ పటంపై ముందు వరుసలో ఉంటుందనడానికి ఈ మధ్యకాలంలో ప్రపంచ దేశాలు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని ప్రపంచ జ్ఞాన దినంగా ప్రకటించడమే కాకుండా,దాదాపుగా అన్ని దేశాల చట్టసభల ముందు చట్టసభలలో అంబేద్కర్ ని కొలుస్తున్న విషయం మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. మనదేశంలో అంబేద్కర్ ఆలోచన విధానం కుంట పడుతుంది, ప్రశ్నించే తత్వం కనుమరుగైపోతుంది నిజంగా ఇదే కొనసాగితే అంబేద్కర్ ఆలోచన విధానం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా మారే అవకాశం ఈ దేశంలో ఉందని అన్నారు. యావత్ ప్రజానీకం డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరిస్తూ ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, వికారాబాద్ మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు పెద్ది అంజయ్య, సీనియర్ నాయకులు పెండెల అనంతయ్య, మాజీ జెడ్పిటిసి ముత్తార్ షరీఫ్, పరశురాం నాయక్, మాజీ కౌన్సిలర్ మురళి, ఎమ్మార్పీఎస్ ఎంఆర్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివక్ష, అధిపత్యం పై అక్షర సమరం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్









జార్జిరెడ్డి పి డి ఎస్ యు

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రపంచ మేధావి, భారత ప్రజల ఆశాజ్యోతి ,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన అమరత్వాన్ని స్మరిస్తూ ఖమ్మం నగరంలోని ఎస్.ఆర్. ఎండ్ బి.జి. ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల , నయాబజార్ జూనియర్ కళాశాల, యూనివర్సిటీ సబ్ క్యాంపస్,లలో వేరు వేరుగా నివాళులు కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ %ఉ% టీటీవో జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ చెరుకూరి రవి కుమార్ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సురేష్ (ఎంఎస్), ప్రధాన కార్యదర్శి బి.రాము, జిల్లా గర్ల్స్ కన్వీనర్ పి.శ్యామల లు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ విప్లవకారుడు, అక్షర సమర యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి నిత్య అనుసరణీయం అని అన్నారు. దళిత, గిరిజన, పీడిత వర్గాల శ్రేయోభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ఈ దేశానికి స్ఫూర్తిదాయకమైనదని కొనియాడారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న సామాజిక అన్యాయానికి, వివక్షకు, అధిపత్యానికి వ్యతిరేకంగా సమాన హక్కులు కలిగిన ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి ఆయన ఆ కాలంలోనే పునాదులు వేశారని అన్నారు. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను ప్రతి భారత పౌరుడికి అందించాలని అంబేద్కర్ భావించారని, ఆ భావనను సాకారం చేసే దిశగా విద్యార్థి సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళా, విద్య, హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆనాడు ఆయన సాగించిన కృషి నేటి తరానికి స్ఫూర్తినియం అని అన్నారు. దేశంలో అధిపత్యం , వివక్ష, జెండర్ అసమానత, సామాజిక అన్యాయాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో విద్యార్థులు, యువత అంబేద్కర్ రచనలు అధ్యయనం చేసి సమకాలీన పరిస్థితులకు అనుగుణమైన ఉద్యమ నిర్మాణం చేపట్టాలని పిలుపునిచ్చారు. విద్య ప్రాథమిక హక్కుల జాబితాలో చేర్చడానికి ఆయన కృషి చేస్తే నేటి పాలకులు విద్యను కార్పొరేటీకరణ చేస్తున్నారని మండి పడ్డారు. దేశం లోనీ ప్రజల హక్కులు పరిరక్షణ కోసం పోరుబాటలో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలోయూనివర్సిటీ పీజీ, బీఈడీ కళాశాల, స్టార్%ఉ%బిజినార్ కళాశాల, నయాబజార్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల, అధ్యాపకులు శ్రీనివాస్, కిరణ్ కుమార్, రామయ్య, అరుణ్ కుమార్ కృష్ణవేణి, జార్జి రెడ్డి పిడిఎస్ యు ఖమ్మం జిల్లా కోశాధికారి రాహుల్, శిరీష, అమూల్య, సాయి, చరణ్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత బిచ్కుంద :** స్వాతంత్ర సమరయోధులు, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహనేత, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిచ్కుంద మండల కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్, సొసైటీ డైరెక్టర్ సాయిని అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగ్నాథ్ పటేల్, సీనియర్ నాయకులు అసద్ అలీ, గౌస్ సేట్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు యోగేష్ సేట్, ఖలీల్, నౌషా నాయక్ స్వామి, బొగడ మీది సాయిలు, గంగారాం సార్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

గుడుంబా,తయారీవిక్రయంపై కఠిన చర్యలు



**అక్షర విజేత బెల్లంపల్లి :** దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీతండా (డి) గ్రామ శివారులో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. సమాచారం మేరకు గుట్టుచప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నట్లు గుర్తించిన దేవాపూర్ ఎస్ఐ గంగారాం పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు చేసి సుమారు 1500 లీటర్ల బెల్లం పానకం, తయారీకి ఉపయోగించిన సామగ్రిని ధ్వంసం చేశారు.దాడుల అనంతరం ఎస్ఐ గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో గుడుంబా తయారీ లేదా విక్రయం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాన్ని నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ ఎస్ఐ గంగారాం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బి కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ ఉచిత వైద్య శిబిరం







**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125వ డివిజన్ గాజులరామారంలో బి కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ ఉచిత వైద్య శిబిరం శనివారం విజయవంతంగా నిర్వహించారు. మమత హాస్పిటల్ వైద్య బృందం సహకారంతో జరిగిన ఈ శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయిలో ఆరోగ్య సేవలు అందించడమే ఈ శిబిరాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఇలాంటి శిబిరాలను మరింతగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజ ఆరోగ్య మెరుగుదలకు సేవలు అందిస్తున్న మమత వైద్య బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరం స్థానిక ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడంలో మరో ముందడుగుగా నిలిచింది. శిబిరంలో స్థానిక ప్రజలు విశేషంగా పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో గంటా శివారెడ్డి, రవి కుమార్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల కల సాకారమయ్యేనా



"నేను అధికారంలోకి వచ్చాక.. చాయ్ తాగినంత సేపట్లో మిమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తా" హన్మకొండ ఏకశిలా పార్కు వద్ద ఆందోళన చేస్తున్న సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులతో గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి అన్న మాటలివి. ఆయన సీఎం అయ్యాక ఇన్నాళ్లకైనా ఆ హామీలపై దృష్టి సారిస్తారా? రాష్ట్రంలో దాదాపు ఇరవై వేల మంది సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు ఇరవై ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో వివిధ హెూదాల్లో పని చేస్తున్నారు. మండల వనరుల కేంద్రం, భవిత కేంద్రాల్లో, పాఠశాల స్థాయిలోని కేజీబీవీల్లో, డీపీఓ కార్యాలయంలో ఇలా పలు శాఖల్లో వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. పది, ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాలలతో సమానంగా కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. ఇందులో ఎస్ఎస్ఏ ఉద్యోగుల తోడ్పాటు ఎనలేనిది. గత సమ్మె సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీతో ఏ ప్రయోజనమూ సాధించకుండానే ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మెను విరమించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడచినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గత డిసెంబర్‌లో వారు మళ్లీ సమ్మెకు దిగారు. మొత్తంగా 28 రోజులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ పెద్దల హామీతో, విద్యార్థుల పరీక్షలనూ దృష్టిలో ఉంచుకొని మళ్లీ సమ్మెను విరమించారు. గతంలో హామీ ఇచ్చినట్టుగా... 'ఎస్ఎస్ఏ ఆర్థిక సంబంధ అంశాలు క్యాబినెట్ సబ్ కమిటీకి అప్పగింత, టర్మినేషన్ విధానం రద్దు, 28 రోజుల సమ్మె కాలపు పూర్తి వేతనం చెల్లింపు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లకు పూర్తి ఏడాది వేతనం చెల్లింపు, ప్రతి సంవత్సరం 20 శాతం జీతాల పెంపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఏడాదికి పురుషులకు 22, మహిళలకు 27 సీఎల్స్, ఆప్షనల్ హాలిడేస్, అనారోగ్య పరిస్థితుల్లో వేతనంతో కూడిన సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్, రెసిడెన్షియల్ క్లస్టర్ల పెంపు' వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలన్నప్పుడు కొన్ని సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు రావచ్చు. ఇప్పటివరకు ఎస్ఎస్ఏలో రెగ్యులర్ ఉద్యోగులంటూ ఎవరూ లేరు కాబట్టి వీరికి అలాంటి అడ్డంకులేవి రావు. రాతపరీక్ష, మెరిట్, రోస్టర్ ప్రకారమే వీరు భర్తీ అయ్యారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలతో (206 సంఘాలు)ఏర్పడిన టీజీఈ జేఏసీలో సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు కూడా భాగంగా ఉన్నారు. జేఏసీ 57 డిమాండ్లలో వారి డిమాండ్లు కూడా ఉన్నాయి. జేఏసీ డిమాండ్లపై ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటవడం సంతోషకరం. ఇప్పటికైనా వారు మా జేఏసీ డిమాండ్లను పరిశీలించి, మాకు సత్వర న్యాయం చేయాలి.

# జాతికిబాట పైడిమర్రి ప్రతిజ్ఞ



జాతీయ గీతం, జాతీయ గేయాలను ఎవరు రచించారని విద్యార్థులనడిగితే.. ఠక్కున సమాధానం చెప్తారు. ఆ రచయితలకు చరిత్రలో సముచిత స్థానం లభించింది. 'ప్రతిజ్ఞ' రచయిత ఎవరని అడిగితే మాత్రం కొందరే సమాధానం చెప్తారు! జూన్ 10, 1916లో నల్లగొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో పైడిమర్రి వెంకటసుబ్బారావు జన్మించారు. పలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి.. వెట్టిచాకిరి, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా పలు రచనలు చేశారు. ఆయన తన 18వ ఏటనే 'కాలభైరవుడు' కలం పేరుతో ఓ నవల రాశారు. 'ఉషస్సు కథలు' కథా సంపుటిని రచించారు. దేవదత్తుడు, తులసీదాస్, త్యాగరాజు మొదలైన పద్యకావ్యాలు, బ్రహ్మచర్యం, గృహస్థ జీవితం, స్త్రీధర్మం, ఫిరదౌసి, శ్రీమతి అనే నాటకాలు రాశారు. అనేక అనువాద రచనలూ చేశారు. 1945–46సంవత్సరాల్లో నల్లగొండలో నిర్వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభల్లో ప్రముఖ పాత్ర వహించారు. ప్రతిజ్ఞను పైడిమర్రి 1962లో రచించారు. దాన్ని చదివి ఉప్పొంగిపోయిన సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథం, నాటి విద్యాశాఖ మంత్రి పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లారు. తరువాత బెంగళూరులో నిర్వహించిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశంలో ఈ రచనను జాతీయ ప్రతిజ్ఞగా ఆమోదించారు. 'భారతదేశం నా మాతృభూమి..' అంటూ సాగే ప్రతిజ్ఞ (జనవరి 26, 1965 నుంచి) దేశంలోని ప్రతి పాఠశాలలో రేపటి పౌరుల గుండెల నిండా దేశభక్తిని పాదుకొల్పుతున్నది. పైడిమర్రి పేరు అంతగా ప్రాచుర్యంలో లేకపోవడం పెద్ద చారిత్రక తప్పిదంగా నేటితరం రచయితలు, మేధావులు గుర్తించారు. ఎలికట్టి శంకర్రావు 2011లో 'ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి' అనే పేరుతో ప్రత్యేక సంచికను ప్రచురించారు. అంతకుముందు ఇదే పేరుతో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఓ వ్యాసాన్ని ప్రచురించింది. పైడిమర్రి జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని జన విజ్ఞాన వేదిక డిమాండ్ చేసింది. ఫలితంగా 6వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో పైడిమర్రి జీవిత చరిత్రను పొందుపర్చారు. పైడిమర్రి జీవిత చరిత్రను ఎం.రాంప్రదీప్ తెలుగులో 'భారతదేశం నా మాతృభూమి' పేరుతోనూ, ఆంగ్లంలో 'ది ఫర్గాటెన్ పేట్రియాట్' పేరిట ప్రచురించారు. పైడిమర్రి విగ్రహాన్ని ఆయన స్వగ్రామంలో ఏర్పాటు చేయిస్తామని ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా 2016లో తెలంగాణ సాహితీవేత్తలు ప్రకటించారు. కానీ అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడం విచారకరం. దేశానికి 'ప్రతిజ్ఞ'ను అందించిన పైడిమర్రిని సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పాలను ఇలా మరిగిస్తే.. ఆరోగ్యానికి ముప్పు తప్పదు..



నేటి కాలంలో ప్రజలు తమ ఇళ్లలో రాగి, ఇత్తడి వంటి అనేక రకాల లోహ పాత్రలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే, పొరపాటున కూడా ఈ పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పాలను ఏ పాత్రలలో మరిగించడం ప్రమాదకరమో, ఏ పాత్రలలో మరిగించడం సురక్షితమో ఇప్పుడు తెలుసుకుందాం..

**రాగి పాత్రలు**

రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ పాలు లేదా పాల ఉత్పత్తులను పొరపాటున కూడా రాగి పాత్రలో ఉడికించకూడదు లేదా నిల్వ చేయకూడదు. పాలను రాగిలో వేడి చేసిన వెంటనే, అది పాలలో కరగడం ప్రారంభమవుతుంది. దీనివల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**ఇత్తడి పాత్రలు**

ఇత్తడి పాత్రలు చాలా మందికి సంప్రదాయంగా ఇష్టమైనవే. కానీ ఇందులో లోపలి పొర (టిన్ లైనింగ్) లేకపోతే, దాని లోహం నేరుగా పాలతో రియాక్ట్ అవుతుంది. దీని వల్ల పాలు త్వరగా పాడవుతాయి. ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి.

**అల్యూమినియం పాత్రలు**

అల్యూమినియం పాత్రలు రోజువారీ వంటలో ఎక్కువగా వాడతారు. కానీ ఇందులో ఎక్కువసేపు పాలు మరిగిస్తే అల్యూమినియం పాలలోకి చేరి అది తినేవారికి నెమ్మదిగా నష్టాన్ని కలిగిస్తుంది.

**నాణ్యత లేని స్టీల్ పాత్రలు**


చౌకగా దొరికే స్టీల్ పాత్రలు ఫుడ్ గ్రేడ్ కాకపోతే అందులో ఉండే లోహాలు వేడికి లొంగి పాలలోకి కలిసే ప్రమాదం ఉంది. దీని వల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**గాజు పాత్రలు**

గాజు రసాయనాలతో రియాక్ట్ కావు. అందుకే గాజు పాత్రలలో పాలను ఉడికించడం పూర్తిగా సురక్షితం. కానీ గాజు పగిలే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల జాగ్రత్తగా వాడాలి.

# పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి

మన దేశ ఆర్థిక వ్యవస్థ 2014కి ముందు నత్తనడక నడిచేది. సరైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోయేవి. ఎక్కడ చూసినా అవినీతి, దిగజారిన శాంతిభద్రతలు, నిర్భయ వంటి ఘటనలు, నక్సల్స్ విధ్వంసం, కశ్మీర్‌లో రాళ్ల దాడులు, తెలుగు రాష్ట్రాల్లో విభజన చిచ్చుతో మంటలు. 2025 నాటికిమన దేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. ఆరోగ్య, సాంకేతిక విద్యలో ప్రపంచస్థాయి ఇన్‌స్టిట్యూట్స్ వెలిశాయి. పరిశ్రమలు, పెట్టుబడులు వెల్లువలా వచ్చిపడ్డాయి. అవినీతి తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి జరిగింది. కశ్మీర్ సమస్య, అయోధ్య సమస్యలు పరిష్కారమయ్యాయి. నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరింది. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తున్నది. ఆశల్లేని స్థితి నుంచి జీవం పోసి పరుగులు పెట్టించే శక్తి వల్లనే గత పదకొండేళ్ళలో ఈ మార్పు సాధ్యమైంది. ఆ శక్తి ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ). దేశంలో ఎన్డీఏ పాలనకు 11 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014–18 మధ్య ఎన్డీఏ పాలనలో పోలవరం ప్రాజెక్టు ఊహించని పురోగతి సాధించింది. 2019 నాటికి పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి. దీనికి కారణం డబుల్ ఇంజిన్ సర్కార్. తర్వాత ఐదేళ్ళ వైసీపీ పాలనలో జరిగిన పనులు 3.84శాతం మాత్రమే. ఇప్పుడు గత ఏడాదిలో డబుల్ ఇంజిన్ పాలనలో జరిగిన పనులు 5.93శాతం. ఐదేళ్లలో జరిగిన పనుల కన్నా ఏడాదిలో జరిగింది చాలా ఎక్కువ. ఒక్క పోలవరం మాత్రమే కాదు, డబుల్ ఇంజిన్ పాలనలో అమరావతి నిర్మాణం పరుగులు పెట్టింది. మళ్లీ ఇప్పుడు ఆ వేగం కనిపిస్తోంది. పదకొండేళ్ల మోదీ పాలనలో భారత పురోగతి అంకెల్లో చెప్పుకుంటే ఇంత పురోగమించామా అని మనం ఆశ్చర్యపోతాం. 2014లో భారతదేశ నామినల్ జీడీపీ సుమారు 2.1 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. 2025%–%26 ఆర్థిక సంవత్సరంలో నామినల్ జీడీపీ సుమారు 4.3 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. పదకొండేళ్లలో జీడీపీ రెట్టింపు అయింది. జపాన్‌ను అధిగమించి భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. పర్చేసింగ్ పవర్




పారిటీ' (%ప్పీపీ%) ఆధారంగా, భారతదేశం ప్రపంచంలో చైనా, అమెరికాల తర్వాత మూడవ స్థానంలో ఉంది. అదే పదకొండేళ్ల కిందట భారత్ స్థానం 20! భారత్ విదేశాంగ విధానం ఎంత బలంగా ఉందో పాకిస్తాన్‌పై ఆప పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి ంషన్ సిందూర్ నిరూపించింది. పాకిస్థాన్‌కు చైనా, టర్కీ మద్దతు తెలిపాయి. అంతమాత్రానికే ఆ దేశానికి ప్రపంచమంతా అండగా ఉందని మన దేశంలో ఉంటూ మన దేశానికే వ్యతిరేకంగా మాట్లాడేవారు చెబుతూ ఉంటారు. కానీ భారత్ సూపర్ పవర్‌గా ఎదిగితే తమ ఆధిపత్యానికి భంగం కలుగుతుందని భయపడే దేశాలు, మతమౌఢ్యం ఎక్కువగా గల దేశాలు మాత్రమే పాకిస్థాన్‌కు మద్దతు పలికాయి. మిగతా ప్రపంచం అంతా పహల్గాం దాడిని ఖండించింది. ఆపరేషన్ సిందూర్‌ను అభినందించింది. అంతర్జాతీయంగా భారత్ ఇమేజ్ పెరగడానికి ముఖ్య కారణం అంతర్గత అభివృద్ధి. అన్ని రాష్ట్రాలు కలిస్తేనే భారతదేశమనే స్ఫూర్తిని టీమ్ ఇండియాగా భావించిన ప్రధానమంత్రి మోదీ అన్ని రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా పదకొండేళ్లుగా సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. ఈ పదకొండేళ్ల కాలంలో దేశంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. భారత్‌మాల పరియోజన ద్వారా సుమారు 50వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 550 జిల్లా కేంద్రాలను నాలుగు%–%లేన్ హైవేల ద్వారా అనుసంధానించారు. భారతదేశ తీరప్రాంత మౌలిక సదుపాయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవుల నిర్మాణం, తీర ఆర్థిక మండళ్ల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేశారు. 1,386కి.మీ పొడవైన ఢిల్లీ, ముంబై ఎక్స్‌ప్రెస్ హైవేను లక్ష కోట్లతో పూర్తి చేస్తున్నారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్, చినాబ్ బ్రిడ్జి వంటి ఇంజనీరింగ్ అద్భుతాలు ఇందులో ఉన్నాయి. దేశం పురోగతికి అభివృద్ధి ఎంత ముఖ్యమో ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2025 నాటికి 3 కోట్ల అదనపు ఇళ్లను నిర్మిస్తోంది. 25 కోట్ల మంది పేదలకు గృహభద్రతను అందిస్తుంది. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా 2024 నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా గృహాలకు టాయిలెట్లు నిర్మించారు. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందాయి. ఆరోగ్య ప్రమాణాలు పెంచుకున్నాయి. ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన పథకం ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా ఎల్‌పీజీ కనెక్షన్‌లు అందించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 2024 నాటికి 12 కోట్లకు పైగా రైతులకు రూ.2.5లక్షల కోట్లకు పైగా నేరుగా బదిలీ చేశారు. 'నేషన్ ఫస్ట్' నినాదంతో దేశాన్ని ప్రపంచం స్థాయి శక్తిగా మార్చే లక్ష్యంతో పాలన సాగిస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఈ పదకొండేళ్ల ప్రధాని మోదీ పాలనలో ఋజువైంది. ఇదే వేగంతో, దార్శనికతతో ముందుకు సాగితే వచ్చే దశాబ్దంలో భారత్ ప్రపంచాన్ని శాసిస్తుంది.

# తెలంగాణ జీవన స్పర్శ బాపు






ఎవరికైనా తల్లిదండ్రులే ఆదర్శం. బిడ్డలకు వారే నిజమైన హీరోలు. హీరోలంటే 'రీల్' జీవితంలోని వారు కాదు, 'రియల్' జీవితంలోని వారు. ఆ తల్లిదండ్రులు లేని రోజొకటి వస్తుందనే విషయం ఊహకు కూడా రాదు. అకస్మాత్తుగా కన్నవారు దూర మైతే ఆ దుఃఖం ఎంత వేదనాభరితమో ఊహించాల్సిందే. గడ్డం సతీష్ పుస్తకం 'బాపు' అలాంటి వేదనాభరిత తలపోత. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి తెలంగాణ పల్లె పేద రైతు. తల్లి అజ్జిరవ్వ (వజ్రమ్మ). 30 గుంటల తరిపొలం, 10 గుంటల శెల్క (పెరడి)లో జీవితమంతా ఆ మట్టితోనే బతికిన పేద రైతు. ఆరుగాలం కష్టించి పనిచేసినా ఆ పూటకు ఎల్లదీసుకోవటమే కనాకష్టంగా జీవితాన్ని గడిపిన కష్టజీవి. ఉన్నొక్క బిడ్డ పెండ్లి కోసం తరిపొలాన్ని, కన్న కొడుకు కాలేజీ ఫీజు కోసం ఇంటి పైకప్పుగా ఉన్న రేకులను అమ్మిన కూలి రైతు. ఆయన జీవితాన్ని చెప్పే క్రమంలో తెలంగాణ జీవన సౌందర్యం ఈ పుస్తకం పేజీల నిండా పరుచుకున్నది. 'బాపు'లో విజువల్ ఫ్రేమ్ లన్నీ రవివర్మ గీసిన అందమైన సహజమైన తెలంగాణ జీవన చిత్రాల వంటివి. ఈ పుస్తకంలో ఉన్న ఇరవై రెండు దృశ్య ఖండికలలో మొదటి మూడు సతీష్ తండ్రి గడ్డం రామస్వామి స్మరణలో రాసినవి కాగా, తర్వాతి ఆరు ఆయనతో ఉన్న ఆవిరవని అనుభవాలు, జ్ఞాపకాలు. సతీష్ రాతలో ఉత్తర తెలం గాణ యాస వన్నెలద్దుకున్నది. తెలంగాణ మట్టి పరిమళం అద్దుకున్న భాష ఎంత అందమైనదో సతీష్ రాసిన ప్రతి వాక్యం లోనూ కనపడుతుంది: "ఎప్పుడు అడ్లమ్మినా లాగోడి కర్సులు, కైకిలోళ్ల కర్సులు అన్నివోను మిగిలేటియి రెండు వేలో, మూడు వేలో. అవిదెచ్చి అజ్జిరవ్వకిస్తే వాటిని ఓరకు వెట్టేది అమ్మ. ఓరకు వెట్టుడంటే బ్యాంకు లాకర్లనో, అల్మార్లనో గాదు. ఇటుకపెల్లల కిందనో, బియ్యం సంచిల్నో.. సందుగుల్నో దాసివెట్టేది. ఇగ ఇంట్ల పైసలుంటే బాపు చేతులుత్తగుండయి. వాటిని నాల్గయిదు సార్లు లెక్కవేడ్తడు. అట్లెందుకు, అన్ని సార్లు లెక్కవెడ్తవే బాపు.. అని నేనోసారి అడిగిన. 'మీ అయ్య ఊకె లెక్కవెడ్తే పైసలు డబులైతయిరా' అని అజ్జిరవ్వ పరాష్కమాడుకుంట ఇల్లూడుస్తున్నది. 'నిజమేనానె బాపు' అని అడిగిన. 'దాని మొకం.. అదట్లనే ఒర్రుతది బిడ్డా. మన జేతుల గిన్నిగనం పైసలెప్పుడుంటయిరా, అడ్ల పైసలొచ్చినప్పుడేనాయె! రెండు మూడ్రోజులైతే ఎక్కడియక్కడ గడ్డం. అట్లా గట్టినంక మనకేం ఉంటయి. ఐదార్నెల్లు కట్టవడ్తె అచ్చిన పైసల్ని నాలుగైదు సార్లనన్న లెక్కవెట్టుకోవద్దారా? కట్టాన్ని కండ్ల నిండా సూసుకోవద్దారా కొడుకా?" ('రేకుల కింద రెక్కలు') ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చినంక పెట్టుబడులు, చేసిన అప్పులు పోను ఏమీ మిగలని జీవితాలకు, వడ్లు మార్కెట్‌కు పంపి అమ్మిన తర్వాత వచ్చిన బిల్లు పైసలనే తనివిదీరా లెక్కవెట్టి తుర్తిపడే తెలంగాణ రైతు జీవితాల మురిపాలు, ఆనందాలకు ఇదొక తార్కానం. తెలంగాణ జన జీవితంలోని కష్టనష్టాలు, కన్నీళ్లు, చిన్న చిన్న ఆనందాలు, పిల్లల మురిపాలు ఒక ఎత్తు అయితే, శ్రమజీవుల జీవనంలోని ప్రజాస్వామికత మరో ఎత్తు. స్త్రీ పురుష సమానత్వం విలువల గురించి సిద్ధాంతాలు, వాద సంవాదాలు ఎన్నో ఉన్నాయి. కానీ, సహజంగానే తెలంగాణ జన జీవితంలో ప్రజాస్వామికత, స్త్రీ పురుష సమానత్వం అడుగడుగునా కనిపిస్తుంది. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి, తల్లి అజ్జిరవ్వనే తీసుకుంటే%–% రామస్వామి పొద్దున ఎగిలివారంగనే (అంటే ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు) లేసి పొయ్యి అంటివెడ్తడు. కిరసనాయిల్, ఇంకా ఇతర చెత్తా చెదారం లేకుండనే పొయ్య అంటివెట్టుట్ల అతనికి అతనే సాటి. పొయ్యి అంటివెట్టి ఇంటిల్లి పాదికి ఆ పొయ్యి మీద చాయ వెడ్తడు. ఆ తర్వాత అజ్జిరవ్వ లేసి బాసన్లు తోమి పొయ్యి అల్కి, ఇంటిముంగట వాకిలు ఊడుస్తది. అప్పుడు రామస్వామి బోరింగ్ కాన్నుంచి బిందెల నీళ్లు తెచ్చి వాకిట్ల సల్లుతడు. రామస్వామి నీళ్లు జల్లితే అజ్జిరవ్వ ముగ్గులేస్తది. అజ్జిరవ్వ బట్టలుతికితే రామస్వామి ఆరేస్తడు. ఏడెనిమిది గంటలకల్ల ఇంత వండి బిడ్డకు బడికి సద్దిగట్టి, మిగిలింది గిన్నెల వెట్టుకొని, నెత్తిమీద గంప ఎత్తుకొని బాయికాడికి బయల్దేరుతరు. ముంగట రామస్వామి, ఎనుక అజ్జిరవ్వ. రామస్వామి వాడ్కకల్లు ఇంత తాగి సొలుగుకుంట వచ్చినా అజ్జిరవ్వ పరాష్కం ఆడుకుంటనే మొట్టీలు మొత్తినా, రామస్వామి నవ్వుకుంటనే, "ఇగ సాల్ తియ్యే.. ఎగసెక్కాలు. నేను కొంచెం సొల్గిన కనీ.. కిందవడి ఇజ్జిత్ కచ్రా చేసుకొని ఎచ్చీర్కం కాలె తియ్యే" అని చెప్పుకుంటడు. ఎన్ని కష్టాలొచ్చినా కలిసి మాట్లాడుకొని ఎల్లదీసుకునే ఉపాయం జేస్తరు. ఆలు మొగలుగా స్త్రీ పురుషుల సహజీవనం ఎంత ప్రజాస్వామికంగా ఉంటదో తెలంగాణ జన జీవితమే తార్కానం. ఈ ప్రజాస్వామిక జీవనం యాంత్రిక మధ్యతరగతి నగర జీవితాల్లో చూడటం సాధ్యం కాదు. పిల్లలను నాలుగైదేండ్ల నుంచే ప్రత్యేక పడకగదుల్లో బంధించే నవనాగరిక జీవనంలో అమ్మానాన్నల అనురాగ స్పర్శ వారికి అందుతున్నదా? నిజానికి ఇవ్వాళ పిల్లల్లో ఉన్న మానసిక వికారాలకు పునాది ఇక్కడనే ఉన్నదా? ఈ మధ్యన బంధువు పురుడు పోసుకుంటే%–% పరామర్శ కోసం ఓ హాస్పిటల్‌కు పోయిన. పుట్టిన ఒక రోజు పసికందు ఏడుస్తుంటే, ఆపరేషన్ తర్వాత ఇంకా కదల్లేని స్థితిలో ఉన్న తల్లి దగ్గర పడుకోబెడితేనే పాపకు తల్లి స్పర్శ అందుతుందనీ, అప్పుడే పాప ఏడుపు మానుతుందని నర్సులు చెప్పటం విని కదిలిపోయాను. తల్లి స్పర్శ లేకుండా చేయటమే నాగరికత అయితే, అది అనవసరం. ఈ నేపథ్యంలో గడ్డం సతీష్ రాసిన 'బాపు' తెలంగాణ తల్లి స్పర్శ.

# రైతు లాభంతో కార్పొరేట్లకు నష్టమా

శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంలో 'బిజినెస్ స్టాండర్డ్' అనే ఒక ఆంగ్ల వాణిజ్య పత్రిక ఆయనను ఇంటర్వ్యూ చేసింది. గతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసి, వ్యవసాయ రంగం పట్ల విశేష శ్రద్ధ చూపిన వాడిగా, కేంద్రంలో ఆయన హయాంలో రైతాంగానికి మంచి జరుగుతుందని మనం ఆశించడం సహజం. కాగా, ఆయన ఇచ్చిన ఈ ఇంటర్వ్యూను పరిశీలిస్తే ఆయన పని చేస్తున్న చట్రంలో రైతాంగానికి ఆయనైనా ఎవరైనా పెద్దగా ఒరగ పెట్టగలగింది ఏమీ లేదని అర్థం అవుతుంది. మొదటగా అసలు దేశంలో రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కావల్సింది ఏమిటి? అనేది ప్రశ్న. దీనికి రెండు జవాబులు ఉన్నాయి: ఒకటి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడం. రెండవది%–% వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను హామీ చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం. ?అనేక దశాబ్దాల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే, హరిత విప్లవం అనంతరం దేశంలో వ్యవసాయ ఉత్పత్తి భారీగా పెరిగినప్పటికీ, వ్యవసాయదారుల స్థితిగతులు మాత్రం రాను రాను దిగజారిపోతున్నాయి. 1970-2015ల మధ్య 45ఏళ్ళ కాలంలో గోధుమలకు కనీస మద్దతు ధర కేవలం 19 రెట్లు మాత్రమే పెరిగింది. కాగా, అదే కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయాలు 120 రెట్లు, కళాశాల ఉపాధ్యాయుల వేతనాలు 150 రెట్లు, పాఠశాల ఉపాధ్యాయుల ఆదాయాలు 280 రెట్లు పెరిగాయి! అంటే ఇక్కడ, ఉత్పత్తిని పెంచుతూ పోయినా రైతాంగం ఆర్థిక స్థితి మెరుగుపడదని మనకు అర్థం అవుతుంది. ఇందుకే స్వయంగా శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయరంగ 'అనుకూల' పాలనా కాలంలో కూడా మధ్యప్రదేశ్‌లో రైతాంగ సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వాస్తవానికి శివరాజ్ సింగ్ పాలనా కాలంలో మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగం దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అద్భుతమైన ముందడుగు సాధించింది. అక్కడ ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఉదాహరణకు, ఆ రాష్ట్రంలో 2011%–%12లో 149 లక్షల టన్నులుగా ఉన్న వరి, గోధుమలు, ముతకధాన్యాలు, పప్పుధాన్యాల ఉత్పత్తి, 2021%–%22 నాటికి 349 లక్షల టన్నులకు, అంటే రెట్టింపుకు పెరిగింది. ఇది, ఆ రాష్ట్ర వ్యవసాయ రంగంలో సగటున 9.12 శాతం వార్షిక వృద్ధి రేటుకు సమానం. ఇంతగా ఉత్పత్తి సాధించినప్పటికీ రైతాంగానికి వ్యవసాయం మాత్రం లాభసాటి కాలేదు. పైగా, ఈ రికార్డు స్థాయి పంటల ఉత్పత్తితో మార్కెట్‌లో సరఫరా భారీగా పెరిగి ధరలు పతనమయ్యాయి. రైతులు రికార్డు స్థాయి పంటలను పండించినా, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నా%–% అంటే, పంట ఉత్పత్తి పెరిగినా, పడిపోయినా%–% అంతిమ ఫలితం మాత్రం రైతు నష్టపోవడమే అన్నది మధ్యప్రదేశ్ రైతాంగానికి అర్థమయింది. అందుకే 2017లో మధ్యప్రదేశ్‌లోని మాందసూర్‌లో రైతాంగం ఆందోళనలకు దిగింది. గిట్టుబాటు ధరల కోసం, వర్షాభావం వల్ల జరిగిన పంట నష్టానికి పరిహారం కోసం ఉద్యమిస్తోన్న రైతాంగంపై కాల్పులు జరిగాయి, ఆరుగురు రైతులు చనిపోయారు. ఫలితంగా, వ్యవసాయ ఉత్పత్తిలో ప్రగతి సాధించినప్పటికీ, మధ్యప్రదేశ్‌లో 2018 ఎన్నికలలో శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఓటమి పాలయ్యింది. ఈ సమస్యల నేపథ్యంలోనే దేశ రైతాంగం కూడా మూడు రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీని చుట్టుముట్టి ఆందోళనకు దిగింది. ప్రధాని నరేంద్ర మోదీ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్నారు. అలాగే కనీస మద్దతు ధర అంశం పైన కమిటీని కూడా ఏర్పరిచారు. అయితే, అనంతంగా సాగుతోన్న చర్చోపచర్చలు, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచనల తర్వాత కూడా, నేటికీ, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలనే రైతాంగ డిమాండ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఈ విషయంలో ప్రభుత్వ మొండి వైఖరికి కారణం ఏమిటి? ఇంటర్వ్యూలో ఈ అంశంపై శివరాజ్ సింగ్ చౌహాన్ పలుమార్లు జవాబును దాటవేశారు.. వీరు ధరల భారాన్ని భరించలేక తమ యజమానులను అధిక వేతనాల కోసం డిమాండ్ చేస్తారు. అదీ అసలు కథ! అంటే, రైతుకు మద్దతు ధర ఇవ్వటం వల్ల ఉద్యోగులూ, కార్మికులు అధిక వేతనాల కోసం కార్పొరేట్ల మీద ఒత్తిడి తెస్తారు కాబట్టే, కార్పొరేట్లకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టే, ప్రభుత్వం మద్దతు ధరలకు సుముఖంగా లేదు! కార్మికులనూ, ఉద్యోగులనూ సాధ్యమైనంత తక్కువ వేతనాలతో పని చేయించుకోవడం కార్పొరేట్ల స్వభావం. లాభాలను పెంచుకోవడం కోసం వారికి ఇది అవసరం. దీని కోసం నగర ప్రాంతాల్లో నిత్యవసరాల ధరలు సాధ్యమైనంత తక్కువ ఉండటం కూడా వారికి అవసరం. ఇందుకోసమే కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు రైతు ప్రయోజనాలనూ, ఆర్థిక స్థితిగతులనూ పణంగా పెట్టి, వారి ఉత్పత్తులను తక్కువ ధరకు నగరాలకు తరలిస్తున్నాయి. నేడు అమలు జరుగుతున్న సంస్కరణల సారాంశం ఇదే. గ్రామాలను కొట్టి నగరాలకూ పెట్టడమే! నగరాలకు



పెట్టడమంటే అంతిమంగా నగర ప్రాంత కార్పొరేట్లకు దోచిపెట్టడమే! ఈ క్రమంలో గత మూడు దశాబ్దాలుగా రైతాంగానికి వ్యవసాయం నష్టదాయకమై, వారి ఆత్మహత్యలు పెరిగిపోయాయి. అలాగే, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధతను ఇచ్చేందుకు ప్రభుత్వాల అయిష్టత వెనుక మరో కారణం కూడా ఉంది. అది నగర ప్రాంతాల్లోని కార్పొరేట్లకు అవసరమైన కార్మికులు, ఉద్యోగుల సరఫరా. వ్యవసాయ రంగంలో బతకడం కష్టమైతేనే రైతు వలసకూలీగా మారి నగర బాట పడతాడు. కార్పొరేట్లకు కావల్సింది ఇదే. నగరాలలో మానవవనరుల సరఫరా అధికంగా ఉండాలి. ఉంటేనే ఉపాధి కోసం పోటీ పెరుగుతుంది. పెరిగితేనే ఉద్యోగులకు ఇచ్చే వేతనాలను తగ్గించే అవకాశం కార్పొరేట్లకు కలుగుతుంది. దీని తాలూకు మరొక కొనసాగింపే %–% ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చివేసే ప్రయత్నం. ఈ పథకం వలన గ్రామాల్లో ఉపాధి పెరిగి నగర ప్రాంతాలకు వలసలు తగ్గుతాయి. దీనివల్ల నగర ప్రాంత కార్పొరేట్లకు కార్మికుల సరఫరాను తగ్గిపోతుంది. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యక్తిగతంగా ఎంతటి మానవీయ కోణం కలిగిన వారయినా, రైతాంగానికి మేలు కోరుకునే వారయినా, వాస్తవంలో ఆయన వర్గపరిమితులు, రాజకీయ పరిమితులు దానిని అనుమతించవు. ఇక ఇప్పుడు ఈ ప్రభుత్వాల హయాంలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత అటుంచి, కనీసం అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలలో దిగుమతి టారిఫ్‌ల తగ్గింపు పేరుతో భారత వ్యవసాయ రంగం పూర్తిగా బలిపీఠం ఎక్కదని ఆశించడం మాత్రమే మనం చేయగలిగింది!

### ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి రాపిడో..

# స్విగ్గీ, జొమాటోకు గట్టి పోటీ




నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది.. బైక్, టాక్సీ యాప్ సేవలను అందించే రాపిడో కంపెనీ భారతదేశంలో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించబోతోంది. కంపెనీ ఈ నిర్ణయం తర్వాత స్విగ్గీ, జొమాటో కఠినమైన సవాలును ఎదుర్కోబోతున్నాయి. స్విగ్గీ, జొమాటోలకు గట్టి పోటీని ఇస్తుంది. నివేదికల ప్రకారం, రెస్టారెంట్లకు చాలా తక్కువ కమీషన్ అందించడం ద్వారా రాపిడో మార్కెట్‌ను పెంచుకోవాలని యోచిస్తోంది. ఆర్డర్ ధర ఆధారంగా రెస్టారెంట్ల నుండి రాపిడో 8-15 శాతం కమీషన్ వసూలు చేస్తుంది. ఈ ధర జొమాటో, స్విగ్గీ 16-30 శాతం కంటే చాలా తక్కువ. నివేదికల ప్రకారం, రాపిడో రూ.400 కంటే తక్కువ ఆర్డర్‌లకు రూ.25, రూ.400 కంటే ఎక్కువ ఆర్డర్‌లకు రూ.50 స్థిర రుసుము వసూలు చేస్తుంది. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్య ఒప్పందం ద్వారా రాపిడో రెస్టారెంట్లతో వాణిజ్య నిబంధనలను కుదుర్చుకుంది. %చీ=ూ×% 5 లక్షలకు పైగా రెస్టారెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తుంది. వినియోగదారులకు అత్యంత సరసమైన ధరలకు వేగవంతమైన సేవలను అందిస్తున్నట్లు రాపిడో పేర్కొంది. ప్రస్తుతం యాప్ బైక్, ఆటో, ఆటో షేర్, పార్సెల్, క్యాబ్ ఎకానమీ, క్యాబ్ ప్రీమియం వంటి సేవలను అందిస్తోంది. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు

**బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి? ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?**

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి ప్రవేశించిన మొదటి యాప్ రాపిడో కాదు. గతంలో ఓలా 2015లో ఓలా కేఫ్‌ను ప్రారంభించడానికి విజయవంతమైన ప్రయత్నం చేసింది. 2017లో ఫుడ్‌పాండా ఇండియాను కొనుగోలు చేసింది. ఇటీవల ఓలా ప్రభుత్వ మద్దతుగల డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయిన ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (%ూచీణజ%) ద్వారా తిరిగి ప్రవేశించింది. అదేవిధంగా ఉబెర్ 2017లో భారతదేశంలో ఉబెర్ ఈట్స్‌ను ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్, డెలివరీ ప్లాట్‌ఫామ్‌గా ప్రారంభించింది. కానీ అది విజయవంతం కాలేదు. అలాగే ఉబెర్ తన వ్యాపారాన్ని జోమాటోకు విక్రయించడం ద్వారా మార్కెట్ నుండి నిష్క్రమించింది. దీనిలో ఉబెర్ జొమాటోలో 10 శాతం వాటాను పొందింది.

# నాలుగో రోజూ లాభాలొచ్చాయ్



భారత స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో పాటు గతవారం ఆర్‌బీఐ రెపో రేటును 0.50 శాతం తగ్గించిన నేపథ్యంలో మదుపరులు వడ్డీ రేట్ల ప్రభావిత రంగాలైన బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, వాహనం, క్యాపిటల్ గూడ్స్ కంపెనీల షేర్లలో కొనుగోళ్లు పెంచడం ఇందుకు దోహదపడింది. సోమవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 480 పాయింట్ల వరకు ఎగబాకినప్పటికీ, చివరికి 256.22 పాయింట్ల లాభంతో 82,445.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్ల వృద్ధితో 25,103.20 వద్ద స్థిరపడింది. నిఫ్టీకి ఈ ఏడాదిలో ఇదే గరిష్ఠ ముగింపు స్థాయి. లలిత జువెలరీ రూ.1,700 కోట్ల ఐపీఓ: తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో షోరూమ్‌లను నిర్వహిస్తున్న స్వర్ణ, వజ్రాభరణాల విక్రయ సంస్థ లలిత జువెలరీ తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓలో భాగంగా మొత్తం రూ.1,700 కోట్లు సమీకరించాలనుకుంటున్నట్లు డీఆర్‌హెచ్‌పీలో వెల్లడించింది. అందులో రూ.1,200 కోట్లు తాజా ఈక్విటీ జారీతో పాటు ప్రమోటర్ కిరణ్ కుమార్ జైన్ రూ.500 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు.

### వచ్చే వారం రానున్న ఐపీఓలు ఇవే..

# ఈసారి ఎన్ని వస్తున్నాయంటే..




మళ్లీ ఎప్పటిలాగే ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. అయితే ఈసారి స్టాక్ మార్కెట్లో ఎన్ని ఐపీఓలు రాబోతున్నాయి. ఎన్ని కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం పదండి. ఇన్వెస్టర్లకు కీలక అలర్ట్. ఎందుకంటే మళ్లీ (మే 19 నుంచి) ఐపీఓల వీక్ రానే వచ్చేసింది. అయితే ఈసారి వచ్చే వారంలో ఎన్ని ఐపీఓలు వస్తున్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లో ఒకటి కాదు, రెండు కాదు, ఏకంగా ఐదు ఐ రాబోతున్నాయి. ఇది పెట్టుబడిదారులకు మంచి అవకాశాలను అందిస్తుంది. మరోవైపు మూడు కంపెనీలు కూడా స్టాక్ మార్కెట్లో లిస్ట్ కానున్నాయి.

**మే 19 నుంచి మొదలయ్యే వారంలో రానున్న ఐపీఓలు**

బోరానా వీవ్స్: బోరానా వీవ్స్ మే 20, 2025న ప్రారంభమై, మే 22, 2025న ముగుస్తుంది. దీంతో పాటు, ఇది రూ. 144.89 కోట్లను సేకరించబోతోంది. దీని ముఖ విలువ రూ. 10 కలిగిన తాజా ఇష్యూ రాబోతుంది. బోరానా వీవ్స్ లిమిటెడ్ వస్త్ర తయారీలో ప్రసిద్ధి చెందిన బ్రాండ్ విక్షరీ ఎలక్ట్రిక్ వెహికల్స్: విక్షరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ %ళూ% మే 20, 2025న మొదలై, మే 23, 2025న పూర్తవుతుంది. ఈ %ళూ% ద్వారా దాదాపు రూ. 40.66 కోట్లను సేకరించాలని యోచిస్తోంది. విక్షరీ ఎలక్ట్రిక్ వెహికల్స్ ఇంటిగ్రేషనల్ లిమిటెడ్ ఎలక్ట్రిక్ వాహనాల రూపకల్పన, ఉత్పత్తి, పంపిణీలో పాల్గొంటుంది. దార్ క్రెడిట్: దార్ క్రెడిట్ %ళూ% మే 21, 2025న ప్రారంభమై, మే 23, 2025న ముగుస్తుంది. ఈ %ళూ% పరిమాణం రూ. 25.66 కోట్లు, దీని ముఖ విలువ రూ. 10గా ప్రకటించారు. దార్ క్రెడిట్ %ఐ% క్యాపిటల్ అనేది వ్యక్తిగత, అసురక్షిత, సెక్యూర్డ్ %ుీంజు% రుణాల వంటి ఆర్థిక సేవలను అందిస్తుంది. బెలైజ్ ఇండస్ట్రీస్: ఈ ఐపీఓ మే 21, 2025న ప్రారంభమవుతుంది. మే 23, 2025న ముగుస్తుంది. ఇది దాదాపు రూ. 2,150 కోట్లు సేకరించాలని యోచిస్తోంది. ఈ ఇష్యూ పూర్తిగా కొత్తగా ఉంటుంది. దీని ముఖ విలువ రూ. 5. 1996లో స్థాపించబడిన బెలైజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ బాగా స్థిరపడిన ఆటోమోటివ్ కాంపోనెంట్ తయారీదారు. ఇది ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలకు భద్రత, ఇంజనీరింగ్ పరిష్కారాలను అందించడంలో ప్రసిద్ధి చెందింది. యునిఫైడ్ డేటా-టెక్: యునిఫైడ్ డేటా-టెక్ %ళూ% ప్రారంభ తేదీ మే 22, 2025, ముగింపు తేదీ మే 26, 2025. దీని ధర పరిధి ఒక్కో షేరుకు రూ.260 నుంచి రూ.273 వరకు ఉంటుంది. ఈ పరిమాణం రూ.144.47 కోట్లు. ఈ లో రూ. 10 ముఖ విలువ కలిగిన 52,92,000 షేర్లు కింద ఉంటాయి.

**ఈ కంపెనీల జాబితా**

వర్గువల్ గెలాక్సీ ఇన్ఫోటెక్ లిస్టింగ్ మే 19న ఉంటుంది. ఇంటిగ్రిటీ ఇన్‌ఫ్రావెల్త్ డెవలపర్స్ కేటాయింపు మే 20న జరుగుతుంది. అక్విజిషన్ ఫార్మాస్యూటికల్స్ %ళూ% లిస్టింగ్ మే 21న జరగనుంది.

# ఆన్‌లైన్ డెలివరీ బాక్స్‌పై ఈ చిన్న గుర్తు ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు!


ఈ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ దాని అధిక-విలువైన ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి ప్రత్యేక రకమైన భద్రతా టేప్‌ను ఉపయోగిస్తోంది. ఈ టేప్‌పై చిన్న గులాబీ, ఎరుపు చుక్కలు ఉంటాయి. ఈ సాంకేతికత చాలా సురక్షితమైనది. ఎవరైనా ఎంత తెలివిగా పార్శిల్.. నేటి బిజీ జీవితంలో ఆన్‌లైన్ షాపింగ్ మన రోజువారీ అవసరంగా మారింది. కానీ, దానితో పాటు, మోసాలు, పార్శిళ్లను ట్యాంపరింగ్ చేసే కేసులు కూడా పెరిగాయి. ఖరీదైన మొబైల్స్ లేదా ఎలక్ట్రానిక్స్ ఆర్డర్ చేసి, సబ్బు లేదా ఇటుకలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఒక ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ తన ఉత్పత్తులను సురక్షితంగా ఉంచడానికి కొత్త, ప్రత్యేక సాంకేతికతను ఉపయోగిస్తోంది. ఇది మిమ్మల్ని మోసం నుండి రక్షిస్తుంది.

**ఈ చిన్న గుర్తు మీ భద్రతా కవచం:**

ఈ ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్ దాని అధిక-విలువైన ఉత్పత్తులను ప్యాక్ చేయడానికి ప్రత్యేక రకమైన భద్రతా టేప్‌ను ఉపయోగిస్తోంది. ఈ టేప్‌పై చిన్న గులాబీ, ఎరుపు చుక్కలు ఉంటాయి. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు

**ఈ భద్రతా టేప్ ఎలా పనిచేస్తుంది? రంగు మారే చుక్కలు:**

ఎవరైనా పార్శిల్ తెరవడానికి ప్రయత్నిస్తే, ఈ చుక్కలు వెంటనే రంగు మారుతాయి. వేడికి కూడా గురవుతాయి. ఎవరైనా హీట్ గన్ లేదా ఏదైనా ఇతర వేడిని ఉపయోగించి పార్శిల్ తెరవడానికి ప్రయత్నించినప్పటికీ, రంగు మారే చుక్కలు స్పష్టంగా కనిపిస్తాయి.




ఎవరో పార్శిల్‌ను ట్యాంపర్ చేశారని స్పష్టమవుతుంది. ఈ సాంకేతికత చాలా సురక్షితమైనది. ఎవరైనా ఎంత తెలివిగా పార్శిల్ తెరవడానికి ప్రయత్నించినా వీలుకాని పరిస్థితి ఉంటుంది. ఈ రంగు మారే చుక్కలు ట్యాంపరింగ్‌కు రుజువుగా మారుతున్నాయి.

**మోసాన్ని నివారించడానికి ఏమి చేయాలి?**

మీ ఆన్‌లైన్ డెలివరీ బాక్స్‌లో అటువంటి గులాబీ లేదా ఎరుపు చుక్కలు కనిపిస్తే, పార్శిల్ తెరవడానికి ముందు ఈ క్రింది చర్యలు తీసుకోవడం తప్పనిసరి:

1. వీడియో చేయండి: పార్శిల్ తెరవడానికి ముందు దాని వీడియో చేయండి.
2. ట్యాంపరింగ్ జరిగితే తిరస్కరించండి: టేప్‌లోని చుక్కల రంగులో ఏదైనా మార్పు లేదా ఏదైనా ట్యాంపరింగ్ కనిపిస్తే, పార్శిల్‌ను అంగీకరించడానికి నిరాకరించండి.
3. కస్టమర్ సర్వీస్‌ను సంప్రదించండి: వెంటనే సంబంధిత ఆన్‌లైన్ షాపింగ్ కంపెనీ కస్టమర్ కేర్ సర్వీస్‌ను సంప్రదించి ఫిర్యాదు చేయండి.

అప్పుడప్పుడు, మీకు ఖరీదైన ఆర్డర్ వచ్చినప్పుడల్లా, ముందుగా ఈ సెక్యూరిటీ టేప్‌లోని చుక్కలను తనిఖీ చేయడం మర్చిపోవద్దు. ఈ చిన్న గుర్తు మిమ్మల్ని పెద్ద మోసం నుండి కాపాడుతుంది.

# జుట్టు రాలే సమస్యకు చెక్ పెట్టే పతంజలి దివ్య ఔషధం! ఎలా వాడాలంటే..?




ఈ రోజుల్లో జుట్టు రాలడం చాలా సాధారణం. పతంజలి దివ్య కేశ్ కాంతి టాబ్లెట్లు, నూనె ఆయుర్వేద మూలికలతో తయారవుతాయి, ఇవి జుట్టు రాలడాన్ని నివారిస్తాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. అధ్యయనాలు 80 శాతం మందిలో జుట్టు రాలడం తగ్గిందని చూపించాయి. ఇది జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ రోజుల్లో జుట్టు రాలడం ఒక సాధారణ సమస్యగా మారింది. చిన్న వయసులోనే ప్రజలు ఈ సమస్యతో బాధపడుతున్నారు. మానసిక ఒత్తిడి, ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం, హార్మోన్ల మార్పులు, కాలుష్యం కారణంగా ప్రజలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. స్త్రీలు లేదా పురుషులు అయినా, జుట్టు రాలడం వల్ల ఆత్మవిశ్వాసం కూడా తగ్గుతుంది. జుట్టు రాలడాన్ని నివారించడానికి మార్కెట్లో అనేక ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి, ఇవి జుట్టు రాలడాన్ని ఆపుతాయని చెప్పుకుంటాయి, కానీ పతంజలి నుండి వచ్చిన ఆయుర్వేద ఔషధం జుట్టు రాలడాన్ని ఆపడంలో చాలా ప్రభావవంతంగా ఉందని నిరూపించబడిందని మీకు తెలుసా. జుట్టు రాలడం సమస్యను అధిగమించడానికి పతంజలి తయారుచేసిన ఔషధం ఆయుర్వేద మూలికలతో తయారు చేయబడింది. ఈ ఔషధం పేరు "పతంజలి దివ్య కేశ్ టెల్, దివ్య కేశ్ కాంతి టాబ్లెట్". ఇది జుట్టు మూలాలను బలోపేతం చేయడానికి, కొత్త జుట్టు పెరగడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. బ్రాహ్మి, ఆమ్ల, భ్రింగ్‌రాజ్, జటమాన్సి, అశ్వగంధ వంటి శక్తివంతమైన ఆయుర్వేద మూలికలను ఈ ఔషధంలో ఉపయోగించారు. ఈ మూలికలు జుట్టుకు పోషణ ఇవ్వడమే కాకుండా నెత్తిమీద రక్త ప్రసరణను పెంచుతాయి, ఇది క్రమంగా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. పతంజలి పరిశోధనా సంస్థ ఇటీవల నిర్వహించిన పరిశోధనలో, ఈ ఔషధాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించే వ్యక్తులను అధ్యయనం చేసినప్పుడు, ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. పరిశోధనలో, 80 శాతం కంటే ఎక్కువ మంది జుట్టు రాలడం తగ్గినట్లు కనుగొనబడింది. కొన్ని సందర్భాల్లో, కొత్త జుట్టు పెరుగుదల కూడా కనిపించింది. పరిశోధన ప్రకారం, పతంజలి దివ్య కేశ్ కాంతి మాత్రలు, నూనెను 8 నుండి 12 వారాల పాటు నిరంతరం ఉపయోగించిన వ్యక్తుల జుట్టు నాణ్యతలో మెరుగుదల కనిపించింది, తల చర్మం ఆరోగ్యంగా మారింది.

**ఎలా ఉపయోగించాలి?**

దివ్య కేశ్ టెల్- పడుకునే ముందు జుట్టు మూలాలపై మీ వేళ్లతో సున్నితంగా మసాజ్ చేసి రాత్రంతా అలాగే ఉంచండి. ఉదయం తేలికపాటి షాంపూతో కడగాలి. దివ్య కేష్ కాంతి మాత్రలు- డాక్టర్ సలహా మేరకు ప్రతిరోజూ ఒకటి నుండి రెండు మాత్రలు గోరువెచ్చని నీటితో తీసుకోండి.

**ఎవరికి ఎక్కువ ప్రయోజనం?**

ఈ ఔషధం చాలా కాలంగా జుట్టు రాలడం సమస్యతో బాధపడుతూ, రసాయన ఉత్పత్తులను ఉపయోగించి అలసిపోయిన వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది జుట్టును వేర్ల నుండి పోషిస్తుంది, జుట్టును బలంగా, మందంగా, మెరిసేలా చేస్తుంది. మార్కెట్లో ప్రజలు ఈ ఔషధాన్ని చాలా ఇష్టపడుతున్నారు. చాలా మంది సోషల్ మీడియా, పతంజలి ప్లాట్‌ఫామ్‌లో దీని మంచి ఫలితాలను పంచుకున్నారు. చాలా మంది వినియోగదారులు ఖరీదైన చికిత్సలను వదిలి ఈ ఆయుర్వేద ఔషధాన్ని తీసుకున్నప్పుడు, వారికి నిజమైన ఉపశమనం లభించిందని చెబుతారు.

# రేపు మార్కెట్లోకి వివో సరికొత్త 5జీ ఫోన్.. ఫీచర్లు ఇవే!

చైనాకు చెందిన మొబైల్ తయారీ కంపెనీ వివో తన టీ4 సిరీస్‌లో సరికొత్త మోడల్‌ను దేశీయ మార్కెట్లోకి తీసుకొస్తున్నది. ఇప్పటికే స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తీసుకొచ్చిన సంస్థ వివో టీ4 అల్ట్రా 5జీ పేరుతో ) యూజర్లకు పరిచయం చేసింది. 50 ఎంపీ కెమెరా, 5500 బ్యాటరీతో బడ్జెట్ ధరలో అందించనుంది. దీనిని జూన్ 11న మధ్యాహ్నం 12 గంటలకు భారతదేశంలో విడుదల చేయనుంది. ఈ మొబైల్ ధర, ఫీచర్ల వివరాలు ఇవే.. వివో నుంచి వస్తున్న ఈ కొత్త ఫోన్ 120హెర్జ్ రిఫ్రెష్ రేట్‌తో 6.67 అంగుళాల (16.94 సెంటీమీటర్లు) క్వాడ్-కర్వ్ డిస్‌ప్లేను కలిగి ఉంటుంది. ఇందులో మీడియాటెక్ 9300o చిప్‌సెట్‌ను ఉపయోగించింది. అదేవిధంగా ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఫన్‌టచ్ ఓఎస్ 15 పై రన్ అయ్యే ఈ ఫోన్‌లో 3.1 స్టోరేజ్ అందుబాటులో ఉన్నాయి. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ సపోర్ట్‌తో 50ఎంపీ సోనీ ఐఎంఎక్స్ 921 ప్రైమరీ కెమెరా, 50ఎంపీ 3ఎక్స్ పెరిస్కోప్ లెన్స్, 8ఎంపీ అల్ట్రా-వైడ్ కెమెరా ఉన్నాయి. ఫ్రీ ప్రియుల కోసం, ఈ ఫోన్‌లో 50% సెల్ఫీ కెమెరా ఉన్నాయి. ఇందులో 90%ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 5,500% బ్యాటరీ ఉండనుంది. అధికారికంగా ఇంకా వెల్లడించనప్పటికీ.. భారతదేశంలో వివో ధర దాదాపు రూ. 35 వేల లోపు ఉంటుందని తెలుస్తున్నది. గతంలో వివో 3 అల్ట్రా 5% మోడల్‌ను కూడా రూ.31,999కి ప్రవేశపెట్టింది. ఈ ఫోన్ ప్రముఖ ఈకామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌తోపాటు వివో ఇండియా ఈ-స్టోర్, ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో (ఆఫ్‌లైన్‌లో) అందుబాటులో ఉన్నది.




### ఆర్ఆర్ఎల్ఆర్, ఎంసీఎల్ఆర్‌లకు బ్యాంకర్ల కోత..

# దిగొస్తున్న లోన్ టెన్యూర్, ఈఎంఐల భారం



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్రవ్యసమీక్షలో రెపోరేటును అర శాతం కోత పెట్టిన నేపథ్యంలో ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులూ తమ రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. గత వారం జరిగిన ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షలో రెపోను ఆర్బీఐ 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కరూర్ వైశ్యా బ్యాంక్‌లు రెపో లింక్‌డ్ లెండింగ్ రేటు (ఆర్ఆర్ఎల్ఆర్) ఆధారిత రుణాలపై, మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్) ఆధారిత లోన్లపై వసూలు చేస్తున్న వడ్డీరేట్లకు 10 నుంచి 50 బేసిస్ పాయింట్లదాకా కత్తెర వేశాయి.

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) తమ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. తగ్గిన వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచే వర్తిస్తాయని ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ తెలిపింది. కాగా, ప్రస్తుతం బీవోబీ ఆర్ఆర్ఎల్ఆర్ 8.15 శాతంతో మొదలవుతున్నది.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్**

ప్రైవేట్ రంగ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ ఎంసీఎల్ఆర్ అన్ని కాలపరిమితులపై 10 బేసిస్ పాయింట్లు తగ్గింది. ఈ నెల 7 నుంచే తగ్గిన వడ్డీరేట్లు అమల్లోకి వచ్చింది. దీంతో ఎంసీఎల్ఆర్ ఆధారంగా రుణాలు తీసుకున్న రుణగ్రహీతలకు ఈ నిర్ణయం లాభిస్తుంది. కాగా, ప్రస్తుతం ఓవర్‌నైట్, నెల ఎంసీఎల్ఆర్ 8.90 శాతంగా ఉన్నాయి. ఇదిలావుంటే ఆర్ఆర్ఎల్ఆర్‌ను హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 50 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయి. దీని ఆధారంగా రుణాలు తీసుకున్నవారికి వచ్చే నెల నుంచి ఈ లాభం అందనున్నట్టు తెలుస్తున్నది.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్**

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఆర్ఆర్ఎల్ఆర్ 50 బేసిస్ పాయింట్లుదాకా తగ్గింది. సోమవారం నుంచే ఇది అమల్లోకి వచ్చింది. దీంతో గృహ రుణాలపై వడ్డీరేట్లు 7.45 శాతం నుంచి మొదలవుతుండగా, వాహన రుణాలపై 7.80 శాతం నుంచి ప్రారంభమవుతున్నది.

**యూకో బ్యాంక్**

అన్ని రకాల టెన్యూర్లపై యూకో బ్యాంక్ ఎంసీఎల్ఆర్ తగ్గింది. తగ్గిన వడ్డీరేట్లు మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయని ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. నెల ఎంసీఎల్ఆర్ 8.35 శాతానికి, ఓవర్‌నైట్ 8.15 శాతానికి, 3 నెలలు 8.50 శాతానికి, 6 నెలలు 8.8 శాతానికి, ఏడాది ఎంసీఎల్ఆర్ 9 శాతానికి దిగొస్తున్నాయి. అయితే సోమవారం నుంచే ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించినట్టు బ్యాంక్ వెల్లడించింది. ప్రస్తుతం ఇది 8.30 శాతంగా ఉన్నది.

**బ్యాంక్ ఆఫ్ ఇండియా**

బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ) ఆర్ఆర్ఎల్ఆర్‌ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. తగ్గించిన వడ్డీరేట్లు ఈ నెల 6 నుంచే అమల్లోకి వచ్చినట్టు ఈ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ తెలిపింది.

**కరూర్ వైశ్యా బ్యాంక్**

6 నెలల ఎంసీఎల్ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు, ఏడాది ఎంసీఎల్ఆర్‌ను 20 బేసిస్ పాయింట్లు కోతపెట్టి 9.80 శాతానికి తీసుకొచ్చింది ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ కరూర్ వైశ్యా బ్యాంక్. కొత్త వడ్డీరేట్లు ఈ నెల 7 నుంచే అమల్లోకి వచ్చాయి.

**ఆర్ఆర్ఎల్ఆర్ అంటే?**

రెపో లింక్‌డ్ లెండింగ్ రేటు (ఆర్ఆర్ఎల్ఆర్) ఆర్బీఐ రెపోరేటు ఆధారంగా ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేట్ల (ఈబీఎల్ఆర్)లో ఆర్ఆర్ఎల్ఆర్ కూడా ఒకటి.

**ఎంసీఎల్ఆర్ అంటే?**

మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్ఆర్‌ను) ఆర్బీఐ మార్గదర్శకాలను అనుసరించి బ్యాంకులే నిర్ణయిస్తాయి. దీన్ని ఇంటర్నల్ బెంచ్‌మార్క్ లెండింగ్ రేటు (ఐబీఎల్ఆర్)గా కూడా పరిగణిస్తారు. బ్యాంక్ ఆర్థిక పరిస్థితి, అందుబాటులో ఉన్న నిధులు, వాటికయ్యే ఖర్చులపై ఈ వడ్డీరేటు ఆధారపడి ఉంటుంది.

## భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

# వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!











ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్త ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చుట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభావన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చుట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.


భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చుట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట. భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చుట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హెూటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చుట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చుట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

## మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!



గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

### గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూఎ×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

### ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

### లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?

ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

### గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

## బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

# ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

### 9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

### బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

### బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

### శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

## గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

## కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!




కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

## గర్భనిరోధక మాత్రలు నిజంగా సేఫేనా..? నిపుణులు ఏం చెబుతున్నారు..?



మహిళలందరూ గర్భనిరోధక మాత్రలు వాడటం సౌకర్యంగా భావిస్తారు. ఇవి గర్భధారణను నియంత్రించడం కోసం ఎంతో కాలంగా ఉపయోగిస్తున్న పద్ధతులు. అయితే ఇలాంటి మాత్రలు వాడినప్పుడు కొంతమందికి ప్రమాదాలు ఉండవచ్చని కొత్త అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఈ మందులు కొన్ని రకాల గుండె సంబంధిత సమస్యలతోపాటు పక్షవాతం అనే తీవ్రమైన ప్రమాదాన్ని కూడా పెంచవచ్చని పరిశోధనలు సూచిస్తున్నాయి. గర్భనిరోధక మందుల వాడకానికి ముందు వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మధ్యకాలంలో 18 నుంచి 49 ఏళ్ల మధ్య యువతుల్లో కనిపించే క్రిప్టోజెనిక్ స్ట్రోక్ (ఏ కారణం లేకుండా మెదడులో రక్త ప్రవాహం ఆగిపోవడం)పై పరిశోధనలు జరిగాయి. వీటిలో హార్మోన్ మాత్రలు వాడే మహిళల్లో ఈ ప్రమాదం మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గుర్తించారు. అంతేకాకుండా ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదకారక అంశాలు ఉన్నా కూడా స్ట్రోక్ వచ్చే అవకాశంలో గణనీయమైన తగ్గుదల కనిపించలేదని పరిశోధకులు పేర్కొన్నారు. నిపుణుల వివరణ ప్రకారం.. హార్మోన్ మాత్రల్లో ఉండే ఈస్ట్రోజెన్ అనే పదార్థం రక్తం గడ్డ కట్టే ప్రభావాన్ని పెంచుతుందని తెలియజేశారు. సాధారణంగా రక్తంలో గడ్డకట్టే ప్రక్రియ సహజమే అయినప్పటికీ.. ఈస్ట్రోజెన్ ఎక్కువ మోతాదులో ఉంటే ఇది ప్రమాదకరం అవుతుంది. గడ్డ కట్టడం వల్ల మెదడుకు రక్తం సరఫరా తగ్గి పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువవుతుంది. ఇంకొక ముఖ్యమైన అంశం ఏమిటంటే.. పొగ తాగడం, అధిక బరువు, మైగ్రేన్ లాంటి పరిస్థితులు ఉంటే ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. ప్రత్యేకించి ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ కలిపిన హార్మోన్ మాత్రల్లో ఉండే కృత్రిమ ఈస్ట్రోజెన్ వల్ల ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వజైనల్ రింగ్, ప్యాచ్ లాంటి ఇతర హార్మోన్ల పద్ధతుల వాడకం కూడా పక్షవాతం ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉంది. అయితే ఇది చాలా అరుదైన ప్రమాదం మాత్రమే. 4,700 మందిలో ఒక్కరికి మాత్రమే ఇది సంభవించవచ్చు. కానీ ఈ మాత్రలు వాడే మహిళల సంఖ్య భారీగా ఉండటం వల్ల.. మొత్తం మీద ఈ ప్రమాదం అందరికీ పెద్ద సమస్యగా మారుతుంది. అయితే ఈ ప్రమాదాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. గర్భనిరోధక మందులు వాడటం వల్ల కలిగే ప్రమాదాలతో పాటు, గర్భధారణ సమయంలో కూడా రక్తం గడ్డ కట్టే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుందని కూడా తెలుసుకోవాలి. అందువల్ల తల్లి బిడ్డ ఆరోగ్య ప్రయోజనాలను అన్నింటినీ పరిగణించి జాగ్రత్తగా ఎంచుకోవడం అవసరం. ఈ అంశంపై మరింత పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉంది. మహిళలు తమ శరీరానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు పూర్తి సమాచారం కలిగి ఉండటం చాలా అవసరం. ఈ మాత్రలు వాడటం వల్ల కొంతమేర రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుందని తాజా అధ్యయనాలు సూచిస్తున్నాయి. కానీ ప్రతి వ్యక్తి పరిస్థితి వేరు కావడం వల్ల వైద్యులతో మాట్లాడి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇలాంటి మందుల వాడకానికి ప్రత్యామ్నాయాలు ఉంటే అవి కూడా పరిశీలించాల్సి ఉంటుంది.

# రికార్డుల మీద రికార్డ్ సృష్టిస్తోన్న వెండి ధర..
# దీపావళి నాటికి కిలో ఎంతకు చేరుకుంటుందో తెలిస్తే షాక్..



బంగారం తర్వాత ఎక్కువగా కొనడానికి ఆసక్తిని చూపించే లోహం వెండి. కొన్ని సంవత్సరాల క్రితం వరకూ వెండి చాలా సాధారణంగా ఉపయోగించబడేది.. అయితే ఇప్పుడు వెండిని వివిధ రకాలుగా ఉపయోగిస్తున్నారు. వెండి కరెన్సీగా, ఆభరణాల తయారీలో, కొన్ని పారిశ్రామిక ప్రక్రియలలో ఉపయోగిస్తున్నారు. అంతేకాదు ముదుపరులు వెండిని మంచి పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెండి ధరలు చుక్కలను తాకుతూ నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. వెండి ధర కిలో ఇప్పుడు లక్ష దాటింది. అయితే దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరగవచ్చని.. దాదాపు రూ. లక్ష 30 వేలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ రోజుల్లో వెండి పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. నిరంతరం రికార్డులను బద్దలు కొడుతున్న వెండి ధరలు.. ఇప్పుడు కొత్త శిఖరాల వైపు కదులుతున్నాయి. ఈ దీపావళి నాటికి వెండి ధర కిలోకు రూ.1.30 లక్షలకు చేరుకుంటాయని నిపుణులు భావిస్తున్నారు. ఈ అంచనా పెట్టుబడిదారులకే కాదు, సామాన్యులకు కూడా పెద్ద సంకేతం. కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి వరకు వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర రూ. 1 లక్ష 25 వేల నుంచి రూ. 1 లక్ష 30 వేలకు పెరగవచ్చు. దీనికి ప్రపంచ మార్కెట్లో సాంకేతిక పురోగతి అతిపెద్ద కారణమని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు %వి%37 స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన కారణం అంతేకాదు అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం పారిశ్రామిక డిమాండ్‌ను పెంచింది. క్లీన్ ఎనర్జీ, 5% టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు (%జుఎ%లు) వంటి పారిశ్రామిక రంగాలలో వెండిని 53-56% వరకు ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా వెండికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.

### బంగారం-వెండి నిష్పత్తి ప్రభావం

ప్రస్తుతం బంగారం వెండి నిష్పత్తి 91కి దగ్గరగా ఉందని,.. బంగారంతో పోలిస్తే వెండి ఇప్పటికీ పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉందని ఇది చూపిస్తుందని అజయ్ కేడియా అన్నారు. చారిత్రాత్మకంగా ఈ నిష్పత్తి అరుదుగా 90 కంటే ఎక్కువగా ఉంది. అది తగ్గినప్పుడు, వెండి ధరలు పెరుగుతాయి. సిల్వర్ ఇన్స్టిట్యూట్ ఇటీవల నివేదిక ప్రకారం వెండి సరఫరా తగ్గడంతో పాటు రోజు రోజుకీ వెండికి డిమాండ్ పెరుగడం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం. మరోవైపు డిమాండ్ కు తగ్గట్లుగా వెండి సప్లయి లేదు.. ఈ కారణంగా వెండి లోటులో ఉన్న ఐదవ సంవత్సరం ఇది. ఈ లోటు వెండి ధరలను మరింత పెంచింది. వనవాస సమయంలో పాండవులు నిర్మించిన శివాలయాలు.. ఎక్కడ ఉన్నాయంటే.. ఈ ఫోటోలో మీరు మొదట చూసిన చిత్రం మీ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది సమయం విలువ తెలియని వ్యక్తి జీవితం వ్యర్థం అంటున్న విదుర నీతి మెట్ల కింద టాయిలెట్ ఉంటే.. నివారణ చర్యలు ఏమిటంటే.. పెరుగుతున్న పెట్టుబడి ఆసక్తి వెండిలో పెట్టుబడులను ప్రోత్సహించడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (%జుఖీ%లు) ముఖ్యమైన పాత్ర పోషించాయి. గతంలో ధన్ తేరస్ లేదా అక్షయ తృతీయ వంటి సందర్భాలలో మాత్రమే వెండిని కొనుగోలు చేసేవారు.. అయితే ఇప్పుడు ప్రజలు వెండిని మంచి పెట్టుబడిగా చూస్తున్నారు. డిజిటల్ వెండి ,ల ద్వారా తక్కువ మొత్తంలో చిన్న పెట్టుబడిదారులు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా వెండిని మల్టీ-అసెట్ ఫండ్లలో చేర్చడం ప్రారంభించాయి. ఇది వెండి పెట్టుబడి విషయంలో ప్రజాదరణను పెంచింది.

### భవిష్యత్తు గురించిన అంచనా ఏమిటి?

ఈ ఏడాది చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి వెండి ధర కిలోకి రూ.1.30 లక్షలకు చేరుకోవచ్చని కేడియా అంటున్నారు. గత 60 రోజుల్లో వెండి 24% రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరా లేకపోవడం, పెట్టుబడిదారులలో ఆసక్తి పెరుగుతున్న కారణంగా.. వెండి ధరల్లో ఈ పెరుగుదల కొనసాగే అవకాశం ఉంది. అదే సమయంలో బంగారం కంటే వెండి రాబడికి మంచి ఎంపికగా పరిగణించబడుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తుంటే.. వెండి ధరలపై దృష్టి పెట్టండి. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే వెండి ధర.. దాని రికార్డ్ ని అదే బీట్ చేసే స్టేజ్ కి చేరుకుంటుందని మార్కెటింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇది రికార్డుల తర్వాత రికార్డులను సృష్టించగలదు.

# కుర్రాళ్ల కలల బైక్‌పై రూ.45 వేల తగ్గింపు..!
# బైక్ కొనలానుకుంటున్న వారికి ఇదే మంచి ఛాన్స్



కవాసకి మోటార్‌సైకిల్స్‌పై భారీ తగ్గింపులను ప్రకటించింది. జూన్ 2025 వరకు, నింజా 500, 900, ఎలిమినేటర్ వంటి బైక్‌లపై రూ.45,000 వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ ఆఫర్ నగరాలు, డీలర్‌షిప్‌లను బట్టి మారవచ్చు. వివరాల కోసం మీ దగ్గరి కవాసకి డీలర్‌ను సంప్రదించండి. కుర్రకారు స్పోర్ట్స్ బైకులంటే పడిచస్తారు. వాటిని రోడ్లపై రైయ్ రైమ్ మంటూ పరుగులు పెట్టించాలని కలలు కంటూ ఉంటారు. కానీ, ప్రస్తుతం బైక్‌లు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. దాంతో చాలా మంది కుర్రాళ్ల బైక్ కల కలగానే ఉండిపోతుంది. అలాంటి వారికోసమే అన్నట్లు.. ఓ స్పోర్ట్స్ బైక్ కంపెనీ భారీ ఆఫర్‌తో ముందుకొచ్చింది. కవాసకి ఇప్పుడు దేశంలోని తన ప్రసిద్ధ బైక్ లైనప్‌పై డిస్కౌంట్లను ప్రకటించింది. నింజా 500, 900, ఎలిమినేటర్, మరిన్నింటిపై రూ. 45,000 విలువైన డిస్కౌంట్లను పొందవచ్చు. అయితే ఈ ఆఫర్ లభ్యత, నగరం, డీలర్‌షిప్‌కు భిన్నంగా ఉండవచ్చు.

### కవాసకి నింజా 500

జూన్ 2025 లో కవాసకి నింజా 500 పై రూ.45,000 వరకు తగ్గింపు లభిస్తుంది. ఇందులో 451%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజన్ ఉంది, ఇది 45.4 %, 43.6 చీఎ% టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది రూ.5.29 లక్షల (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరకు లభిస్తుంది.

### కవాసక్గి 900

కవాసకి ప్రస్తుతం 900 పై రూ.40,000 వరకు తగ్గింపును అందిస్తోంది. దీని ప్రారంభ ధర రూ.9.52 లక్షలు (ఎక్స్-షోరూమ్). ఈ సూపర్‌నేక్డ్ మోటార్‌సైకిల్ 948% లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్-ఫోర్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 125 98.6% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.

### కవాసకి నింజా 650

కవాసకి నింజా 650 బైక్ 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్ తో పనిచేస్తుంది, ఇది 68% పవర్, 64% టార్క్ ఉత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 7.27 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుండి లభిస్తుంది.

### కవాసకి వెర్సిస్ 650

జూన్'25లో కవాసకి వెర్సిస్ 650 రూ.20,000 వరకు ఆఫర్‌లను అందుకుంటుంది. ఇది 649%, లిక్విడ్-కూల్డ్, ప్యారలల్ ట్విన్ ఇంజిన్‌ను కలిగి ఉంటుంది, ఇది 68% , 61% టార్క్‌ను అందిస్తుంది. దీని ప్రారంభ ధర రూ.7.93 లక్షలు (ఎక్స్-షోరూమ్).

### కవాసకి ఎలిమినేటర్

కవాసకి ఎలిమినేటర్ 451%, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌తో పనిచేస్తుంది, ఇది 5.62 లక్షలు (ఎక్స్-షోరూమ్) బయటకు నెట్టగలదు. కవాసకి ప్రస్తుతం జూన్ 2025లో ఎలిమినేటర్‌పై రూ.20,000 వరకు తగ్గింపును అందిస్తోంది.

# భూమికి 400 అడుగుల ఎత్తులో విజయ్ మాల్యా ఇల్లు.. హౌస్ ఖరీదు ఎంతో తెలుసా?











దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు.. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది. బెంగళూరులోని యుబి సిటీలో ఉన్న కింగ్‌ఫిషర్ టవర్‌లోని 34వ అంతస్తులో ఉన్న రెండంతస్తుల పెంట్‌హౌస్ బహుశా చాలా మంది ఊహలకు అందనిది. ఈ బంగ్లా భూమి నుండి 400 అడుగుల ఎత్తులో ఉంది. ఈ స్కై-విల్లాలో స్విమ్మింగ్ పూల్, ప్రైవేట్ హెలిప్యాడ్, 360-డిగ్రీల కోణంలో చూడవచ్చు. అలాగే అనేక అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి. ఈ విల్లా విజయ్ మాల్యాకు చెందినది.

కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు. కింగ్‌ఫిషర్ టవర్ 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మొత్తం 33 అంతస్తులు, 81 అపార్ట్‌మెంట్‌లను కలిగి ఉంది. మాలియా పై అంతస్తులో తెల్లటి పెంట్‌హౌస్‌ను నిర్మించింది. ఆ బంగ్లా దాదాపు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. మాలియా దానిని తన ఇష్టానుసారం నిర్మించుకుంది.కానీ అతను ఈ ఇంట్లో ఒక్కరోజు కూడా ఉండలేకపోయాడు.

విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు. విజయ్ మాల్యా ఎన్నో కలలతో ఈ బంగ్లాను నిర్మించుకున్నాడు. ఈ బంగ్లాను నిర్మించిన ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ సంస్థ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ ప్రకారం.. 33 అంతస్తుల భవనం పైన ఇంత పెద్ద పెంట్ హౌస్ నిర్మించడం ఒక సవాలు.

దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మంది ఈ విలాసవంతమైన టవర్‌లో నివసిస్తున్నారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు. దేశంలోని అతిపెద్ద వ్యాపారవేత్తలు చాలా మందిఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, రచయిత్రి సుధా మూర్తి, జెరోధర్ నిఖిల్ కామత్, బయోకాన్ కిరణ్ మజుందర్ షా వంటి వ్యవస్థాపకులు ఇక్కడ ఫ్లాట్‌లను కొనుగోలు చేశారు. ప్రతి అపార్ట్‌మెంట్ సుమారు 8000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. కనీస ధర రూ. 20 కోట్లు.

ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు 20 మిలియన్లు (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు. ఈ పెంట్ హౌస్ ఖరీదు దాదాపు %వి%20 మిలియన్లు (లేదా దాదాపు రూ.170 కోట్లు ఉంటుందని అంచనా). కానీ విజయ్ మాల్యాకు అక్కడ ఒక్కరోజు కూడా ఉండే అవకాశం రాలేదు. కోట్లాది రూపాయల కుంభకోణంలో చిక్కుకున్న విజయ్ మాల్యా లండన్ పారిపోయాడు. అతను తన కొడుకు, కోడలితో కలిసి అక్కడే నివసిస్తున్నాడు.

## పైసా పెట్టుబడి అక్కర్లేకుండానే నెలకు రూ.1 లక్ష సంపాదించే మార్గం! ఎలాగో ఇప్పుడో తెలుసుకోండి..



ఖాళీ స్థలం లేదా ఇంటి పైకప్పును మొబైల్ టవర్లకు లీజుకు ఇవ్వడం ద్వారా నెలకు లక్ష రూపాయలు సంపాదించుకోవచ్చు. 2000 చదరపు అడుగుల స్థలం లేదా 500 చదరపు అడుగుల ఇంటి పైకప్పు సరిపోతుంది. జీటీఎల్, ఇండస్ టవర్స్ వంటి కంపెనీలను సంప్రదించి, టవర్ ఏర్పాటుకు కావాల్సిన నిబంధనలను తెలుసుకోవచ్చు. చాలా మందికి బిజినెస్ చేయాలనే ఆలోచన ఉంటుంది. కానీ, వందలో 90 మందికి ఉండే సమస్య పెట్టుబడి. మంచి ప్లాన్, మంచి ఐడియా, బిజినెస్ చేయగల నైపుణ్యం ఉన్నప్పటికీ.. పెట్టుబడికి డబ్బులు లేక వెనకడుగు వేస్తుంటారు. అయితే.. అలాంటి వారికి ఒక అదిరిపోయే విషయం. అదేంటంటే.. పైసా పెట్టుబడి లేకుండా నెలకు లక్ష రూపాయాలు ఇంట్లో కూర్చొని సంపాదించుకోవచ్చు. అయితే అందుకోసం.. మీకు కొంత ఖాళీ స్థలం ఉండాలి. అది కూడా ఎకరాకలకు ఎకరాలు కాదు.. జస్ట్ 2000 చదరపు అడుగులు ఉంటే చాలు. భూమి లేకపోయినా.. ఇంటిపైన 500 చదరపు అడుగులు ఉన్నా సరిపోతుంది. ఏం లేదంటి.. మొబైల్ టవర్ల ఏర్పాటుకు మీ స్థలాన్ని, ఇంటిపై భాగాన్ని లీజ్‌కు ఇచ్చి.. నెలా నెలా డబ్బు సంపాదించుకోవచ్చు. అందుకోసం నేరుగా ఈ టవర్లు ఏర్పాటు చేసే కంపెనీలను మనం సంప్రదించవచ్చు. మొబైల్ టవర్లు ఇన్‌స్టాల్ చేసి నిర్వహణ బాధ్యతలు చూసే కంపెనీలు జీటీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, ఇండస్ టవర్స్, మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్, హెచ్ఎఫ్‌సీఎల్, టాటా కమ్యూనికేషన్స్, టాటా టెలిసర్వీసెస్, తేజస్ వంటి కంపెనీలను సంప్రదిస్తే వాళ్లే టవర్ ఏర్పాటు చేసి.. నెలకు ఇంత రెంట్ మనకు చెల్లిస్తారు. జియో, ఎయిర్‌టెల్ సహా ఇతర కంపెనీలు కూడా సొంతంగా టవర్లు ఏర్పాటు చేస్తున్నాయి. మొబైల్ టవర్ ఏర్పాటు ఏం కావాలంటే..? టవర్ ఏర్పాటుకు కనీసం 2000 చదరపు అడుగుల స్థలం ఉండాలి. బిల్డింగ్ పైన అయితే 500 చదరపు అడుగులు ఉండాలి. ఖాళీ స్థలంపై ఎలాంటి లోన్ ఉండొద్దు. బిల్డింగ్ పైభాగంలో టవర్ ఏర్పాటు చేయాలనుకుంటే స్ట్రక్చరల్ సేఫ్టీ సర్టిఫికెట్ ఉండాలి. ఆసుపత్రులు, పాఠశాలలు పక్కన ఉండకూడదు. వాటికి 100 మీటర్ల దూరంలో ఉంటేనే అనుమతిస్తారు. టవర్ ఇన్‌స్టాలేషన్ కంపెనీలను సంప్రదించి టవర్లను మీ స్థలంలో ఇన్‌స్టాల్ చేసేందుకు ఆహ్వానించవచ్చు. ఆన్‌లైన్ ద్వారానూ సంప్రదించవచ్చు. కొన్నిసార్లు తమ సేవలను విస్తరించే క్రమంలో టెలికాం సర్వీస్ ప్రొవైడర్లే మిమ్మల్నే సంప్రదించవచ్చు. ఇన్‌స్టాలేషన్‌కు ముందే మీ స్థలం రేడియో ఫ్రీక్వెన్సీకి అనుకూలమా లేదో చూస్తారు

# ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ... ఈయూతో త్వరలోనే ఎఫ్‌టీఏ : కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ బెర్న్ (స్విట్జర్లాండ్): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు. ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్దంగా ఉన్నట్టు తెలిపారు.ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత

# మార్కెట్లో లాభాల స్వీకరణ



దేశీయ స్టాక్ మార్కెట్లో నాలుగు రోజుల వరుస ర్యాలీకి అడ్డుకట్ట పడింది. మదుపరులు బ్యాంకింగ్, ఇంధన రంగ షేర్లలో లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో ప్రామాణిక సూచీలు మిశ్రమంగా ముగిశాయి. మంగళవారం లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. ఉదయంసెషన్‌లో 235 పాయింట్ల వరకు ఎగబాకింది. అయితే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫసీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి దిగ్గజ షేర్లలో అమ్మకాల కారణంగా సూచీలపై ఒత్తిడి పెరిగింది. ఒక దశలో 205 పాయింట్ల వరకు క్షీణించిన సెన్సెక్స్.. ఐటీ షేర్లలో కొనుగోళ్లతో చివరికి 53.49 పాయింట్ల నష్టంతో 82,391.72 వద్ద ముగిసింది. నిఫ్టీ మా త్రం ఒక పాయింటు పెరిగి 25,104.25 వద్ద స్థిరపడింది. 13నెలల కనిష్ఠానికి ఈక్విటీ ఫండ్లలోకి పెట్టుబడులు గత నెలలో ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు 13 నెలల కనిష్ఠ స్థాయి రూ.19,013 కోట్లకు తగ్గాయి. ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఫండ్లలోకి పెట్టుబడుల ప్రవాహం తగ్గడం ఇందుకు ప్రధాన కారణం. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (యాంఫీ) డేటా ప్రకారం.. ఈక్విటీ ఫండ్లలోకి నిధులు తగ్గడం వరుసగా ఇది ఐదో నెల. అంతేకాదు, ఈ ఏప్రిల్‌లో వచ్చిన రూ.24,269 కోట్ల పెట్టుబడులతో పోలిస్తే గత నెలలో 22 శాతం తగ్గుదల నమోదైంది.

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం..
## సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు





ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమస్య తలెత్తింది. మధ్యాహ్నం 3:15కి సమస్య గరిష్ఠ స్థాయికి చేరింది. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఏదైనా ప్రశ్నలు వేయగా దాన్ని స్వీకరించేందుకు చాట్ జీపీటీ నిరాకరిస్తోందని, ప్రశ్న తీసుకున్నా త్వరగా స్పందించడం లేదని యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటి వరకూ వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు డౌన్‌డిటెక్టర్ తెలిపింది. 'చాట్ జీపీటీ డౌన్' అంటూ యూజర్లు ఎక్స్‌లో పోస్టులు పెడుతున్నారు. దేశంలో 88శాతం మంది వెబ్ సైట్ ద్వారా చాట్ జీపీటీ వినియోగించే వాళ్లు ఫిర్యాదు చేయగా, 8 శాతం మంది మొబైల్ అప్లికేషన్ ఉపయోగించే యూజర్లు ఫిర్యాదు చేశారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు. ఎలాంటి క్లిష్ట ప్రశ్నకైన ఇది అలవోకగా సమాధానం చెబుతుండటంతో చాలా మంది దీన్ని వాడేందుకు మక్కువ చూపుతున్నారు.

## జాయ సేనాపతి.. చారిత్రక కాల్పనిక నవల



కాకతీయ రాజధానిలో తిరుగుబాటు! సూత్రధారి మురారిదేవుడు!! తను ఎప్పుడూ చూడనిది, విననిది ఈ ముదిమి వయసులో చూస్తున్నాడు జాయసేనాపతి. తన బొందిలో ప్రాణం ఉండగా గణపతిదేవుని మాటకు ఎదురు ఎవ్వరు చెప్పినా బతకనివ్వనని తీర్మానించుకున్నాడు. పౌరులందరినీ ఏకం చేసి.. రాతికోట మహాద్వారం వద్దకు చేరుకున్నాడు. అక్కడున్న మురారిదేవుడు.. జాయసేనాపతిని, ఆయన వెంట ఉన్న పౌరసైన్యాన్ని చూసి తత్తరపడ్డాడు. రెండు చేతులతో కరవాలాన్ని గట్టిగా బిగించి పట్టుకున్నాడు జాయసేనాపతి. 'కాకతీయ సామ్రాజ్యంలో పుట్టిన కలుపుమొక్కను తొలగించాల్సిందే!' జీవితంలో తొలిసారి తనవారిపై.. తను ఎత్తుకుపెంచిన మేనల్లుడిపై కత్తి దూయక తప్పలేదు జాయసేనాపతికి. జాయప, మురారి.. ఇద్దరూ కత్తులతో తలపడ్డారు. ద్వారం లోపల జాయపుడు మురారితో యుద్ధం.. ద్వారం బయట రుద్రమ, మురారి సేనానులతో యుద్ధం. ప్రజలు నిబిడాశ్చర్యంతో మేనమామ, మేనల్లుళ్ల యుద్ధాన్ని చూస్తున్నారు. నాట్యకళ, యుద్ధకళ సమపాళ్లలో రంగరించిన డబ్భై ఐదేళ్ల జాయసేనాపతి మహా కౌశలం.. దుర్మార్గమూ, అర్హతలేని సింహాసనం కోసం అర్రులు చాస్తున్న కుటిలత్వమూ కలబోసిన మురారి కౌశలం ముందు గెలవలేకపోతోంది. హరిహరుణ్ని చంపిన ఉద్రేకంలో ఉన్న పురజనులు ఉద్వేగంతో మామ అల్లుళ్ల యుద్ధాన్ని ఉత్కంఠతో చూస్తున్నారు. అవతల రుద్రమ యుద్ధం.. ఇవతల జాయసేనాపతి యుద్ధం.. న్యాయంకోసం.. నీతి కోసం.. కాకతీయ సామ్రాజ్యం కోసం. పోరాడుతున్న వృద్ధ సింహం జాయసేనాపతి.. యువ దుర్మార్గం మురారిదేవుని ముందు నిలబడలేకున్నాడు. అంతా గమనిస్తున్న ప్రజలు అరిచారు. "జాయసేనాపతి.. రక్షించు.. కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు!" "రుద్రమదేవిని రక్షించు.." "గణపతిదేవుణ్ని రక్షించు.." "కాకతీయ సామ్రాజ్యాన్ని రక్షించు" "ఆంధ్ర సామ్రాజ్యాన్ని రక్షించు" "తెలుగు సామ్రాజ్యాన్ని రక్షించు" మళ్లీ మళ్లీ అదే హోరు.. అదే పిలుపు.. ముక్తకంఠంతో.. దిక్కులు పిక్కటిల్లేలా.. ప్రజల నినాదాలు ఇస్తున్న శక్తితో ఓపిక తెచ్చుకుని వేగంగా కత్తి తిప్పుతున్నాడు జాయసేనాపతి. అప్పటికే తన కరవాలంతో ఆయన మీదికి దగ్గరగా వచ్చాడు మురారి. జాయపునికి శక్తి సరిపోవడం లేదు. పైచేయి సాధిస్తున్నాడు మురారి.. ఏదైనా చేయాలి.. హరహర మహాదేవ.. నటరాజా.. కరుణించు! హఠాత్తుగా ఏదో కొత్త శక్తి ఆవహించినట్లు చటుక్కున నడికట్టులో ఉన్న చురికను మరోచేతితో తీసి.. లిప్తపాటులో మురారి గుండెల్లో పొడిచాడు జాయపుడు. చివ్వున పొంగుతోంది రక్తం. మురారితోపాటు రక్తసిక్తం అయిపోతోంది జాయపుని శరీరం. ఏదో అయిపోతోందని.. ప్రాణాలు తనను వదలిపోతున్నట్లు గుర్తించాడు మురారి. గజగజ వణుకుతున్న చేతులను ఓపిక కూడదీసుకుని రెండు చేతులతో ఖడ్గం పట్టి ఎత్తి జాయసేనాపతి మీదికి ప్రహారం చేశాడు. అది తగలకముందే తప్పుకొని కరవాలంతో లాఘవంగా మురారి డొక్కలో గుచ్చాడు జాయపుడు. గుండెలోంచి, కడుపులోంచి ఉవ్వెత్తున రక్తం ఉబుకుతుంటే.. మురారి శరీరం నిలబడలేక తూలి, వణుకుతూ కూలిపోయింది. రెండు మూడు లిప్తలు గిలగిల కొట్టుకుని అచేతనమయ్యింది. పౌరులు వేగంగాపోయి కోట ప్రధాన ద్వారం తీశారు. పూర్తి రక్తసిక్తమైన శరీరంతో తడిసి కరవాలం పట్టి నిలబడి ఉంది రుద్రమదేవి! చుట్టూ పది పదిహేను శవాలు!! మహాద్వారం అవతల రుద్రమ.. ఇవతల జాయసేనాపతి!! శత్రువుల రక్తంతో తడిసి రొప్పుతున్న శరీరాలు.. ఒకరినొకరు చూసుకుని విజయచిహ్నంగా కత్తులు ఎత్తి పట్టారు. జనులు జయజయధ్వానాలు చేశారు. జనం ప్రవాహంలా పరుగుపరుగున వస్తున్నారు. కొందరు పిడికిళ్లు పట్టి రుద్రమదేవి వైపుగా పోతూ జయజయధ్వానాలు చేస్తున్నారు. ఆంధ్రనగరి సింహద్వారం వద్ద పిడికిళ్లు గాలితో ఎగసిపడుతుండగా.. కాకతీయ ప్రజానీకపు సింహనాదాలు మారుమోగుతున్నాయి. "కాకతీయ సామ్రాజ్యానికి.. జై..' "తెలుగు రాజ్యానికి.. జయ జయ.." "ఆంధ్ర నగరి.. జయ జయ జయ" అప్పటికి యుద్ధావేశం కొంత తగ్గింది. కాళ్ల వద్ద కింద పడి ఉన్న ముద్దుల మేనల్లుడి పార్థివ శరీరం చూడలేక కళ్లు మూసుకున్నాడు. మురారి ఊపిరి తీసిన చురకత్తిని బుగ్గకు ఆనించుకుని తలవొంచుకుని గుండెలు పగిలేలా ఏడుస్తున్నాడు మేనమామ జాయచోడ మహారాజు. రుద్రమదేవి పరుగున వచ్చి వచ్చి కత్తి పారవేసి జాయసేనాపతి కాళ్లపై పడిపోయింది రొప్పుతూ. ఆమె కన్నీరు ఆయన పాదాలను తడుపుతున్నాయి. "కాకతీయ యోధుడివి నువ్వే మామా.. నేను కాదు.. నువ్వే!!" గుండెలు పగిలేలా పెద్దపెట్టున ఏడుస్తున్నారు ఇద్దరూ.. వారితో గొంతు కలిపి ఏడుస్తోంది అనుమకొండ!! నిశ్శబ్దంగా ఉంది అంతఃపురం. విశాలమైన మందిరాలు విషాదంగా.. చెప్పలేని బాధ అంతటా వ్యాపించినట్లు.. లోలోపలి బడబాగ్ని ఏదో పెటిల్లున పగిలినట్లు.. వ్యాకులిత అంతరంగం కల్లోలితమవుతూ తల్లడిల్లిపోతున్నట్లు.. వేల శవాలు కాలుతున్న శ్మశానమేదో లోలోపల మండుతున్నట్లు.. మెల్లగా నిశ్శబ్దంగా లోపలికి వచ్చాడు జాయసేనాపతి. శరీరమంతా రక్తసిక్తం. చెయ్యరానిది చేసినట్లు.. రక్తంతో తడిసిన చేతులు, వేళ్లు వణుకుతున్నాయి. కాళ్లు స్వాధీనంలో లేవు. అయినా బలవంతంగా నడిచివచ్చినట్లు నిస్సత్తువుగా కూలబడి తల్పం వైపు చూశాడు. కుడ్యానికి శరీరాన్ని ఆనించి శూన్యంలోకి చూస్తూ గణపతిదేవుడు. నిశ్శబ్దంగా పడుకుని ఊర్ధ్వముఖంగా చూస్తోన్న నారాంబ.. ఒక్కొక్క మాటే కూడబలుక్కుంటూ ఊపిరితో కలగలిసిన అక్క నారాంబ మాటలు.. "రా జాయా! అక్కడే ఆగిపోయావేం తమ్ముడా.. నా కొడుక్కి ఎవ్వరూ శిక్ష వెయ్యకూడదని.. వేస్తే నువ్వే వెయ్యి అన్నాను. నాకు గుర్తుంది జాయా.. గుర్తుంది. 'అక్కా! నీ ఆజ్ఞను పాటించి నీ కొడుక్కి శిక్షవేశాను అక్కా!' అని చెప్పడానికి వచ్చావేమో జాయా.. ఆ శిక్ష నాకు తెలిసింది. నాకు.. తెలి.." నారాంబ ఆఖరివాక్యం పూర్తవ్వలేదు. పూర్తి నిశ్శబ్దం. భర్త గణపతిదేవుడు, తమ్ముడు జాయసేనాపతి.. ఇద్దరూ కదలలేదు. తల్పం వంక తలతిప్పి చూడలేదు. ఎవరికి వారు కుమిలికుమిలి ఏడుస్తున్న శబ్దం.. వారిద్దరికీ తప్ప మరొకరికి వినిపించడం లేదు. అన్నిటికంటే కాలం గొప్పది. దానికి విజయాలు అపజయాలు ఒక్కటే.. అన్నిటికీ మరపు అనే మందు పూసి ఊరడిస్తుంది. మురారి చేసిన రాజ్యద్రోహం, తన చేతులతో ఎత్తుకుని పెంచిన తన మేనల్లుడిని కాకతీయ రాజ్యం కోసం స్వహస్తాలతో ఆంధ్రనగరి ప్రధానద్వారం వద్ద పొడిచి చంపిన జాయసేనాపతి మహోన్నత త్యాగం.. చివరికి.. కేతకిపురం వద్ద తనపై దాడి చేసిన దుండగులతో పోరాడుతూ వచ్చి అనుమకొండ కోట మహాద్వారం బయట రాణి రుద్రమ మట్టుపెట్టడం.. గర్భశోకంతో నారాంబ మరణం.. అన్నీ కాలం రెక్కల కింద ముడుచుకుంటున్న వేళ.. రుద్రమదేవికి అధికారికంగా పట్టాభిషేకం నిర్వహించాలని గణపతిదేవుడు నిర్ణయించాడు. ఈసారి కూడా రుద్రమ అంగీకరించలేదు. "ఇంతకాలం నేను సింహాసనంపై కూర్చునే యుద్ధాలు చెయ్యలేదు. పరిపాలన చెయ్యలేదు. ఇప్పుడు మాత్రం సింహాసనం అవసరమా తండ్రీ.." "నిజమే బిడ్డా! స్పష్టమైన నిర్ణయం తీసుకోలేని మా అశక్తతను ఆ రుద్రదేవుడు కోపగించుకున్నాడేమో. ఇన్ని ఘోరాలు మేము బతికి ఉండగానే చూశాం తల్లీ. చాలమ్మా.. ఇక చాలు. ఈ ఘోరాలు ఇక చాలు!" అంతకుమించి ఏమీ అనలేక పోయాడు. వారసత్వ పోరులో మురారిదేవుడు మరణించడం తెలిసి తీవ్రంగా బాధపడ్డవాడు దేవగిరి మహాదేవుడు! కాకతీయ సామ్రాజ్య నాశనాన్ని నరనరానా కోరుకునే ఆగర్భశత్రువు దేవగిరి మహాదేవుడు! ముత్తుకూరు యుద్ధంలో గెలిచినా కూడా రాణిరుద్రమ బతికే ఉండటం.. తమ విజయానికి సహకరించిన ప్రాణమిత్రుడు మురారిదేవుడు మరణించడం.. మహాదేవుడు భరించలేకపోతున్నాడు. ఏది ఏమైనా ఆమెను తుదముట్టించాలని.. కాకతీయ రాజధాని అనుమకొండపై దండెత్తి వస్తున్నాడు. కనీస సంధివిగ్రహి మర్యాదలను కూడా తోసిరాజని మహాసైనిక పారావారంతో బయలుదేరాడు. అనుమకొండ కోటపైకి సరాసరి దాడి చేయడానికి కదలి వస్తున్నాడు. వేగులు చెప్పిన సమాచారంతో రాణి రుద్రమ కూడా అందుకు సంతోషించింది. "రా.. రా.. నీ చావు ఇక్కడ నా కోటలో ఉంది!" "సింహాసనం అధిష్టించినా లేకున్నా నువ్వే కాకతీయ సామ్రాజ్ఞివి. మా వారసురాలివి. ఆంధ్రప్రజల ధన మాన ప్రాణాలను కాపాడాల్సిన మహానేతవు, యుద్ధయోధవు నువ్వే. ఏం చేస్తావో చెయ్యి. ఇంతకాలం మనం వెళ్లి యుద్ధం చేశాం. ఇప్పుడు మనం బలహీనపడ్డామని, ఆడది పాలిస్తున్నదని, చులకనగా భావిస్తూ మనపైకే దండెత్తి వస్తున్నాడు ఆగర్భశత్రువు దేవగిరి రాజ్యపు ప్రస్తుత పాలకుడు మహాదేవుడు. ఏం చేస్తావో చెయ్యి. నిన్ను నువ్వు నిరూపించుకో! పోరాడు. చరిత్రలో నీకొక స్థానాన్ని సృష్టించుకో.." తల్పానికే పరిమితమైన చక్రవర్తి గణపతిదేవుడు కలిగించిన ఉద్వేగం రాణిరుద్రమలో ఉద్రేకమయ్యింది. తన ముఖ్య అనుచరులతో మంతనాలు జరిపింది. తదితర మహాయోధులు. స్కంధావారం నిర్మించి యుద్ధస్తంభం పాతి తాంబూలాలు ఇచ్చిపుచ్చుకుని ధర్మయుద్ధం చేయడం వేరు, స్థల దుర్గాలైన రాజధానులపై దాడిచేయడం వేరు. ఎలాంటి చర్చలు లేకుండా వచ్చి పడుతున్నాడు మహాదేవుడు. సేనానులకు, సాహిణులకు, మందడిలకు వారివారి స్థానాలను చెప్పింది. చతురంగ బలగాలతో దళాలను నిర్మించింది. ప్రజలను సమాయత్తపరచింది. అంచె దళాలను హెచ్చరించింది. కోట ద్వారాలు ఎప్పుడు మూసివేయాలో, ఎప్పుడు తెరవాలో ప్రణాళిక రచించింది. నిర్మాణంలో ఉన్న సౌకర్యాలనన్నింటినీ ఎలా ఉపయోగించుకోవాలో నగర దండనాయకులతో చర్చించి తగిన ఏర్పాట్లు చేసింది. ఆంధ్రనగరి ఓరుగల్లు నగరం ప్రణాళిక ప్రకారం నిర్మించిన మహానగరం. మూడు తరాలుగా నిర్మిస్తోన్న మహాసృష్టి. మొత్తంగా ఏడుకోటలతో బలిష్టమై దుర్భేద్యమైనది. ఇటుకకోట, కంపకోట, కంచుకోట, ఇనుపకోట, మట్టికోట, గవని కోట, రాతికోట అనే ఈ ఏడుకోటల మధ్యలో సమాజం ఉంటుంది. కోట అంటే ప్రాకారం. ప్రతి ప్రాకారం దాదాపు పది గవ్యూతుల ఆవృత్తంలో ఉంటుంది. బయటి ప్రాకారం మట్టికోట అయితే.. లోపల చివరి ప్రాకారం రాతికోట. ప్రతి ప్రాకారానికి నాలుగు ద్వారాలు, డబ్భై రెండు బురుజులు ఉన్నాయి. బురుజులపై ప్రత్యేక సైనికదళం. ఒంటరులు అంటారు వాళ్లను. ఒంటరిగా పోరాడటంలో వారు నిష్ణాతులు. అన్నిరకాల ఆయుధాలనూ ఉపయోగించగలరు. మొత్తం అన్ని ప్రాకారాలు అభేద్యమైన రక్షణ వ్యవస్థలతో ఉన్నాయి. ప్రతి కోటకు బయటవైపు అగడ్త ఉంటుంది. దానిలో ఉన్న మొసళ్లు నాలుగడుగులు ఎగిరి.. మొత్తం మనిషిని పట్టి మింగివేయగలవు. వాటిని దాటి ప్రాకారం ఎక్కడం కలలో కూడా సాధ్యం కాదు. లోపలివైపు మెట్లు ఉంటాయి. వాటి వెంట వేడినీళ్లు మరిగించే ఏర్పాట్లున్నాయి. ఆ నీటిని పట్టి శత్రువులపై పోయగల వసతులున్నాయి. అత్యంత కట్టుదిట్టమైన ఏడు ప్రాకారాలు దాటి మహారాజును పట్టి బంధించడం దేవతలరాజు ఇంద్రుడి తరం కూడా కాదు. ఎవడైనా శత్రువులాంటి వాడు లోపలికి ప్రవేశిస్తే గందరగోళమై కుక్కచావు చావడం తప్పదు. ఊహించినట్లుగానే మహా సైన్యంతో ఉప్పెనలా అనుమకొండ పొలిమేరకు చేరాడు మహాదేవుడు.

# జల్ జో న హెూతా తో ఏ జగ్ జాతా జల్



రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్‌రెడ్డి సర్కారు కొలువుదీరాక కాళేశ్వరం ప్రాజెక్టుకు మకిలిపట్టింది. ఆ ప్రభుత్వం కక్షపూరితంగా ప్రాజెక్టును పండబెట్టడంతో పంటలన్నీ ఎండిపోయాయి. తత్ఫలితంగా ఈ ఏడాది సాగు విస్తీర్ణం భారీగా పడిపోయింది. పంటలు ఎండిపోయి తెలంగాణ తల్లి తల్లడిల్లుతున్నది. అన్నపూర్ణగా వెలుగొందిన రాష్ట్రం కాస్త రైతన్న కన్నీటితో, ఆకలితో అల్లాడే దుస్థితికి చేరుకున్నది. కేసీఆర్ పేరును చెరిపివేయాలనే కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నది. పానీకి హర్ ఏక్ బూంద్ దేతీహై జిందగాని జల్ జో నహెూతా తో ఏ జగ్ జాతా జల్'అంటే ప్రతీ నీటి చుక్క మనకు జీవితాన్నిస్తుంది. జలం లేకపోతే జగం ఎండిపోతది, మండిపోతది' అని దీనర్థం. ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన గోదావరి గురించి పెద్దాయన సుందిల్ల రాజన్న రాసిన ఓ పాట గుర్తువస్తున్నది. 'పుష్కరాలకొకసారి నీ వొడిలో స్నానమాడి పసివాన్ననుకుంటా తల్లి, జలాశయాలకు నిలయం జలచరాసుల సహవాసం పశువులు పక్షులకే కాదు జీవకోటికాధారం పుడమిని తరియింపజేసి పుష్కలంగ పారుతల్లి గోదారమ్మ ఓ గోదారమ్మ..' జీవనది పుష్కలంగా పారుతూ బంగాళాఖాతంలో కలిసి వృథా కాకుండా ప్రతీ బొట్టును ఒడిసిపట్టుకొనే దృఢసంకల్పమే ఈ పాజెక్ట్. కానీ, పుడమి ఏం పాపం జేసిందని నిర్దాక్షిణ్యంగా చుక్క చుక్క ఒడిసిపట్టుకున్న నీటిని వదిలేసిండు రేవంత్‌రెడ్డి. సహజమైన సర్వకోటి జీవరాశికి ఆధారమైన జలసంపదను నాశనం జేశాడు రేవంత్ రెడ్డి. అదీ కేసీఆర్ ఆనవాళ్లు ఉన్నాయనే గదా. రేవంత్ ప్రభుత్వానికి చేతనైతే ప్రజాపాలనలో ప్రజల యోగక్షేమాలే పరమావధి అయినప్పుడు నీళ్లిచ్చి నిరూపించుకోవచ్చు గదా ఈ రేవంత్. రైతుల ఆత్మహత్యలను ఆపాలని, ప్రజాసంక్షేమం కోసం చారిత్రక నిర్ణయంతో కేసీఆర్ నీరిచ్చారు. మరి రేవంత్ ప్రభుత్వమేం జేసింది? వ్యక్తిగత, రాజకీయ కక్ష కోసం నిండు గోదావరినే ఎండబెట్టింది కదా. దానిపై సవాలక్ష అభియోగాలు మోపుతుంది గదా. బహుళార్థ సాధక ప్రాజెక్టుల నిర్మాణాల్లో ఆటంకాలు, అవరోధాలు, విధివంచితాలు, కష్టనష్టాలు అనివార్యంగా సంభవిస్తాయనేది చరిత్ర ఎరిగిన సత్యం. గత ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాల కోసం తీసుకున్న నిర్ణయాలను గాని, నిర్మించిన ఏ ప్రాజెక్టులను గాని పరిరక్షించి అనునిత్యం ప్రజలకు ఉపయోగంలో ఉంచే బాధ్యత ప్రస్తుత ప్రభుత్వానిదే. కానీ, ఈ ప్రభుత్వం అలా చేయడం లేదు. ఇది పేరుకే ప్రజాపాలన. నిజానికి అప్రజాపాలనే గాని ఇంకోటికాదు. ఓ దిక్కు పక్కరాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి జలాలను మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం 150 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో బొల్లపల్లి వద్ద ఒక భారీ కృత్రిమ బరాజ్‌ను నిర్మించడానికి ప్రతిపాదించారు. రూ.80 వేల కోట్ల ఖర్చుతో కూడుకున్న ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కోరిన వెంటనే మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు వార్తలు వస్తున్నాయి. ఏపీకి దీన్నొక గేమ్‌ఛేంజర్‌గా చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు అంతాఇంతా కాదు. కొంచెం నిగూఢంగా ఆలోచిస్తే పేరుకే 200 టీఎంసీల వరద నీళ్లని అంటున్నారు. కానీ, దీని ద్వారా ఊహించలేని జలదోపిడీ జరుగబోతుందన్నది వాస్తవం. ఒకవేళ చంద్రబాబు చెప్తున్నట్టుగానే జీబీ లింక్ పూర్తయితే ఏపీలోని నలుమూలలకు గోదావరి పరవళ్లు తొక్కుతుంది. అందుకు అవసరమైన కెనాల్ వ్యవస్థను కూడా ఎప్పుడో సిద్ధం చేసుకున్నారు. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు-మోదీ జతకట్టి మన నీటి హక్కులను హరించేందుకు విఫలయత్నం చేస్తున్నారు. ఒక జల గజ దోపిడీ. కానీ, ఏ మాటకామాట చెప్పుకోవాలి. ప్రజల ఆకాంక్షల ప్రకారం పాలన చేయడమనేది నాయకుడి లక్షణం. కానీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం మాత్రం ఇలా ఉంది. స్వరాష్ట్ర ప్రజలు నీరులేక కటకటలాడినా ఆయనకు పట్టదు. అంతేగాక, కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌కు నోటీసులు పంపుతూ, తన సీటును కాపాడుకునేందుకు ఢిల్లీకి మూటలు మోసుకెళ్లడమే తప్ప అక్కడి నుంచి చిల్లిగవ్వ తెచ్చిన దాఖలాల్లేవు.

# పని ఆవగింజంత.. ప్రచారం గుమ్మడికాయంత!



'రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనతోనే మా ప్రభుత్వం ఉన్నది. మొదటి తారీఖునే జీతాలు చెల్లిస్తున్నాం. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలూ తీసుకొచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వ బాధ్యత. ఉద్యోగుల సమస్యలకు క్యాబినెట్ సమావేశంలో పరిష్కార మార్గాన్ని కనుగొంటాం' అని ఉద్యోగ సంఘాల జేఏసీ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉద్యోగులను నమ్మబలికారు. అంతకుముందు ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై, స్వీకరించిన విజ్ఞప్తులను మంత్రుల కమిటీకి నివేదించింది. కానీ, ఇప్పుడు ఉద్యోగులకు ఒరిగిందేమిటి? అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల తక్షణ చెల్లింపు, మొదటి తారీఖున వేతనాలు, సప్లిమెంటరీ బిల్లులను 15 పని దినాల్లో చెల్లించడం, సీపీఎస్ విధానం స్థానంలో ఓపీఎస్, సకాలంలో డీఏ ప్రకటన, జీవో 317ను సమీక్షించడం, ఏటా వేసవిలో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, ఆరు నెలల్లోపు కొత్త వేతన సవరణ కమిషన్ సిఫారసుల అమలు, అన్ని దవాఖానల్లో, అన్ని రోగాలకు వైద్య సదుపాయం అందేలా హెల్త్‌కార్డులు లాంటి అనేక హామీలను అభయహస్తం పేరిట విడుదల చేసిన మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పొందుపరిచింది. కానీ, 16 నెలలైనా డిమాండ్లపై ఉలుకుపలుకు లేదు. ఈ నేపథ్యంలో 205 ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కూడిన ఉద్యోగుల జేఏసీ 2024 ఆగస్టు 29న ఏర్పాటైంది. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు సహా 57 డిమాండ్లను (అందులో 12 మాత్రమే ఆర్థికపరమైనవి) ప్రభుత్వం ముందుంచింది. కానీ, ఉద్యోగులకు దక్కింది ఒక డీఏ, మిగతా ఆర్థిక డిమాండ్లను మార్చి తర్వాత పరిష్కరిస్తామనే హామీ మాత్రమే. నిజానికి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ఆర్థిక భారం లేని 45 డిమాండ్లకు పరిష్కారం దొరికేది. వాస్తవానికి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 16 నెలల వరకు ఉద్యోగులు వేచిచూశారు. అయినప్పటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదు. ఆందోళనకు సిద్ధమైన ఉద్యోగులతో చర్చించకుండా ముఖ్యమంత్రి తన హోదాను మరచి అసహనంతో 'నన్ను కాల్చుకు తిన్నా.. కోసుకుతిన్నా, జీతాలివ్వడానికి డబ్బులు లేవు. జీతాలివ్వడం కోసం ఏ సంక్షేమ పథకాన్ని ఆపమంటారో చెప్పండి' అని ప్రకటించారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని, ప్రజలకు, ఉద్యోగులకు మధ్య చిచ్చుపెట్టే కుట్ర ఆ వ్యాఖ్యల వెనుక దాగి ఉన్నదని జేఏసీ స్పందించింది. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని మాత్రమే తాము కోరుతున్నామని జేఏసీ బదులిచ్చింది. అయితే, తాజాగా క్యాబినెట్ ఆమోదించిన డిమాండ్లు ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురిచేశాయి. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలలో ప్రస్తుతం ఒక్క డీఏ మాత్రమే చెల్లిస్తామని, ఆరునెలల తర్వాత ఏప్రిల్‌లో మరో డీఏ ఇస్తామని క్యాబినెట్ ప్రకటించింది. ప్రతినెలా రూ.700 కోట్లను ఉద్యోగుల బకాయిల చెల్లింపు కోసం విడుదల చేస్తామని చెప్పింది. ఉద్యోగి భాగస్వామ్య చెల్లింపుతో వైద్య చికిత్సలకు అనుమతిస్తూ ఆరోగ్య ట్రస్టు ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, ఇందులో ఆర్థిక భారం లేని డిమాండ్లను వెంటనే ఆమోదిస్తున్నామనే ప్రకటన లేదు. మరి అభయహస్తం హామీల సంగతేమిటి? వెంటనే మూడు డీఏలు, ఆరు నెలల్లో పీఆర్సీ, సీపీఎస్ రద్దు వంటి హామీలను క్యాబినెట్ బుట్టదాఖలు చేసిందా? అనే అనుమానాలు ఉద్యోగుల్లో మొదలయ్యాయి. 2025 జూలై, 2026 జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించే డీఏలతో కలిపి మళ్లీ 5 డీఏలు పెండింగులో ఉంటాయి. 5 డీఏలు ఏ రాష్ట్రంలోనూ పెండింగ్‌లో లేవు. డీఏ ఇవ్వడానికే బడ్జెట్ లేకపోతే ఇంకా పీఆర్సీ అటకెక్కినట్టేనా? క్యాబినెట్ చర్చలో పీఆర్సీ ప్రస్తావనే లేదు. 2023 జూలై 1 నుంచి ఇవ్వాల్సిన పీఆర్సీకి ఇప్పటికే 24 నెలలు గడిచిపోయింది. ఈ పీఆర్సీ ప్రకటనతో ఇంకెన్ని నెలలు నష్టపోవాలో? నగదు రహిత చికిత్స కోసం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ నుంచి నెలకు రూ.500 తీసుకునే ప్రతిపాదన వల్ల లాస్ట్ గ్రేడ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు, గెజిటెడ్ ఉద్యోగులకు మధ్య తేడా ఉండదు. గుడ్డిలో మెల్లలాగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న గరిష్ఠ పరిమితి లేని నగదు రహిత వైద్యం అందుబాటులోకి రావడం సంతోషకరం. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా అధికారులతోపాటు ఉద్యోగులతో ట్రస్ట్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగినది. ఇక నెలకు రూ.700 కోట్ల చొప్పున బకాయిలు చెల్లిస్తే రూ.11 వేల కోట్లు చెల్లించడానికి ఎన్ని సంవత్సరాలు పడతాయో ఆలోచించాలి? ప్రతి నెల ఉద్యోగులు రిటైర్ అవుతుంటారు. ఏ నెలలో రిటైర్ అయినవారికి ఆ నెలలోనే బెనిఫిట్స్ చెల్లించడం కోసం ఇంకా ఎంత కాలం ఎదురుచూడాలో? ఇచ్చేది ఆవ గింజంత, చేసుకునే ప్రచారం మాత్రం గుమ్మడి కాయంత! ప్రభుత్వం ఒక డీఏ ఇస్తూ, 2 డీఏలు ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటున్నది. ఈ మాత్రం దానికే ఘనత వహించిన జేఏసీ హర్షం వ్యక్తం చేస్తున్నది. ప్రభుత్వానికి కృతజ్ఞతలూ చెప్పింది. ఆందోళన చేస్తారా, లేదా అన్నది స్పష్టత లేదు. ఉద్యోగుల్లో పోరాట పటిమను పెంచి, ఆందోళనను తీవ్రతరం చేయాల్సిన నాయకత్వం చేష్టలుడిగి, ఇచ్చిందే మహాభాగ్యమని సంతోషపడటం శోచనీయం. ఇప్పటికైనా జేఏసీ నాయకత్వం మేల్కొని ఉద్యోగులను పోరాట పథంలో నడిపించాలి. ఆర్థిక, ఆర్థికేతర డిమాండ్ల సాధనలో కీలకపాత్ర పోషించాలి. లేకపోతే ఉద్యోగుల ప్రయోజనాలు అపరిష్కృతంగా ఉండి, తీవ్రంగా నష్టపోతారు.

# తక్కిన వారికైనా వివేకం వద్దా?

కాంగ్రెస్, ప్రజాస్వామిక సంప్రదాయాలు గల పార్టీ అయినప్పుడు, ముఖ్యమంత్రికి వివేకం లేకున్నా తక్కినవారికైనా ఉండనక్కరలేదా? తక్కిన అందరికీ కాకపోయినా కొందరికైనా? కొందరు మంత్రులు, కొందరు పార్టీ నాయకులకు? వీరందరికి మించి ఢిల్లీ పెద్దలకు? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు వల్ల ప్రభుత్వ పాలన భ్రష్ఠమవుతూ, కాంగ్రెస్ ప్రతిష్ఠ నానాటికి అడుగంటుతుండగా వీరంతా ఏమి చేస్తున్నట్టు? పరిస్థితులు ఇదేవిధంగా కొనసాగితే, ఆ ముఖ్యమంత్రి అనే అతిథి పాత్రధారుని మాట ఎట్లున్నా చివరికి పార్టీతో పాటు తమ పడవ కూడా మునుగుతుందనే ప్రమాదాన్ని గ్రహించలేని వారా వీరంతా? గత ఏడాదిన్నరగా రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ ఏ విధంగా ఉన్నాయో రాష్ట్ర ప్రజలతో పాటు కాంగ్రెస్ వాదులు, పార్టీ అధిష్ఠానం గమనిస్తున్న విషయమే. వారు గమనిస్తున్నారనేందుకు అనేక సూచనలు కనిపిస్తున్నాయి కూడా. మంత్రులు ఆయనతో క్యాబినెట్‌లోనే విభేదించటం, బయట తమ వారి మధ్య విమర్శించటం, ఎమ్మెల్యేలు తలలు పట్టుకోవటం, కార్యకర్తలూ పార్టీ అభిమానులైతే నిట్టూర్పులూ, ప్రజల వద్ద తాము సైతం వాపోవటం వంటివి ఈ సరికి సాధారణ దృశ్యాలైపోయాయి. రేవంత్‌రెడ్డి వంటి స్వభావం గలవారు, అధికారాన్ని ఆశ్రయించి లాభపడటం తప్ప పార్టీతో ఎటువంటి అనుబంధం లేనివర్గాలు మాత్రం ఆయన కోసం గొంతులు చింపుకొని చిందులు వేయటం కనిపిస్తున్నది. ఇక ఢిల్లీ నాయకత్వం విషయానికి వస్తే, పార్టీకి రేవంత్‌రెడ్డి ఒక గుదిబండగా మారారన్నది వారికి అర్థమైందని చెప్పేందుకు రెండే రెండు దృష్టాంతాలు మాత్రం చెప్తే సరిపోతుంది. ఒకటి, పార్టీకి మకుటం లేని మహారాజైన రాహుల్‌గాంధీ తనకు ఎన్నిసార్లు ఢిల్లీకి తిరిగినా కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవటం. ఆ స్థితి, లేదా దుస్థితి కూడా అంతకుముందు కూడా ఉండగా, ఇటీవల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆయన కుటుంబంతో సహా ఆహ్వానించి, తెలంగాణ భవన్‌లో చెమటలు కక్కుతూ ఎదురుచూస్తుండిన ముఖ్యమంత్రికి ఆహ్వాన తిరస్కార సత్కారం చేయటం పుండు మీద కారం చల్లినట్టు చేసింది. ఆయనకు గల గౌరవం, స్థానం ఎటువంటివో ప్రజలకు సరేసరి కాగా, కాంగ్రెస్‌లో ఆబాలగోపాలానికి ఇన్నాళ్లలో మరెప్పుడూ లేనంతగా కొట్టవచ్చినట్టు అర్థమైంది. ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలోనూ తన మాట చెల్లలేదు. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టెడ్ కంపెనీల స్టాక్ సూచీల ఎగుడు దిగుడులు మనకు రోజువారీగా రిపోర్టు అయినట్టు, నాయకుల స్టాక్ సూచీలు తెలిసే పద్ధతి లేదుగానీ, ఉండి ఉంటే ఆ రోజున రేవంత్ రెడ్డి సూచీ ఎంత పతనమైందో తెలిసేది. పాశ్చాత్య దేశాలలో 'ప్యూ' (పీఈడబ్ల్యూ) వంటి ప్రజాభిప్రాయ సేకరణ సంస్థలు ప్రతి ముఖ్యమైన అంశంపై, పరిణామంపై ఎప్పటికప్పుడు సేకరణలు జరిపి ఫలితాలను ప్రకటిస్తుంటాయి. భారతదేశంలో రకరకాల సంస్థలు అనేకం ఉన్నాయి. ఎన్నికలతో సంబంధం గలవి కూడా ఉన్నాయి. కానీ, ఎందువల్లనో 'ప్యూ' తరహావి లేవు. ఉండినట్టయితే, రేవంత్ రెడ్డి స్టాక్ ఆ రోజున ఎంత పతనమైందో తెలిసేది. అసాంఘిక శక్తుల వ్యక్తిత్వాలు ఎప్పుడైనా బలమైనవే అయినట్టు, రేవంత్‌రెడ్డి వంటి నేపథ్యం గల రాజకీయ నాయకులలోనూ అటువంటి బలం కనిపిస్తుంటుంది. తమ వల్ల ప్రభుత్వానికి, పార్టీకి, ప్రజలకు ఎన్ని నష్టాలు జరిగినా, ఎన్ని విమర్శలు వచ్చినా, రేవంత్‌రెడ్డి వంటివారు తమను తాము మార్చుకోకపోవటం, లేదా మార్చుకోలేకపోవటం అటువంటి వ్యక్తిత్వాలకు గల బలంలోని బలహీనత. ఇక్కడ అర్థం కావలసిన విషయాలు రెండున్నాయి. అటువంటి బలం కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రత్యేక పరిస్థితిలో అవసరమైంది. తెలంగాణలో పార్టీ వరుసగా రెండు సార్లు అధికారంలోకి రాలేకపోయిన సమయంలో, రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులలో ఒక దాదా వలె మాట్లాడి ప్రవర్తించి అధికారం ఆశ కల్పించగల వారు ఎవరూ కనిపించలేదు అధిష్ఠానానికి. హిమాచల్, కర్ణాటక తర్వాత ఇంకొక రాష్ట్రంలోనైనా అధికారం రాకపోతే పరువు నిలిచేటట్టు లేదు. అందుకోసం 'ఎటువంటి' వాడైనా సరేననుకున్నారు. అట్లా అనుకోవటానికి, రేవంత్ రెడ్డి తరహా 'బలా'నికి సరిపోయింది. అందుకు అలవిగాని హామీలను హిమాచల్, కర్ణాటక తరహాలో తోడు చేసుకున్నారు. అంతవరకు అంతా బాగున్నది. లక్ష్యం నెరవేరింది. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి పరిపాలన, వ్యక్తిగత వ్యవహరణ సవ్యంగా ఉండినట్టయితే ఎవరికీ ఏ సమస్య ఉండకపోయేది. రెండవ కోణం రుణాంశ అయినందున మొదటి కోణపు ధనాంశను నెగేట్ చేసి శూన్యస్థితికి నెట్టివేసింది.. కానీ ఆయన దిద్దుబాటుకు బదులు మరింత రెచ్చిపోయారు. పైన చెప్పుకొన్న తరహాలో ఆయన వంటి వ్య క్తిత్వం గలవారు సర్వసాధారణంగా అనుభవాల ను బట్టి దిద్దుబాటు చేసుకునే బదులు మరింత రెచ్చిపోతుంటారు. తమ 'బలా'నికి అదే నిదర్శనమని నమ్ముతారు. మానసికతలు, వ్యక్తిత్వాల రీ త్యా ఇటువంటి వారు ఒక తరగతి. వారు ఒక వయసు తర్వాత మారటం చాలా అరుదు. రేవం త్ ఇక మారడని కాంగ్రెస్ వారే అంటున్నారు. అందువల్ల, నిర్ణయించుకోవలసింది వారి ఉనికికి బాధ్యులైనవారు. మరొక విధంగా చెప్పాలంటే వారిని భరించేవారు. ప్రజలను ఎక్కడ కదిలించినా ఒక్క రోజు కూడా భరించలేమని అంటున్నారు. ఇంకా మూడేండ్లు భరించాలా అని బాధపడుతున్నారు. నిర్ణయం అంతవరకు వారి చేతుల్లో లేదు. కానీ, పార్టీ చేతిలో ఉంది. ఉద్దేశం తనను తప్పించాలని కాదు. కానీ, సరిదిద్దాలని. ఆయన తనను తాను సరిదిద్దుకోనప్పుడు, కనీసం అటువంటి ఆలోచనైనా ఉన్నట్టు



కనిపించనప్పుడు, ఆ బాధ్యతను పార్టీ తీసుకోక తప్పదు. పార్టీ అనే మాటలోకి మంత్రివర్గ సభ్యులు, పీసీసీ, సీనియర్ నాయకులు, ఇతర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానుల నుంచి అంతిమంగా ఏఐసీసీ నాయకత్వం వరకు వస్తారు. వివేకం రేవంత్‌రెడ్డికి లేకపోయినా, పార్టీ శ్రేయస్సు దృష్ట్యా తక్కినవారికైనా ఉండాలి. కానీ, కనిపిస్తున్నదేమంటే, పైన అన్నట్టు కొందరు రేవంత్‌రెడ్డి వల్ల, పార్టీ అధికారంలో ఉండటం వల్ల కలిగే రకరకాల ప్రయోజనాలు పొందటం కోసమని అసలేమీ మాట్లాడటం లేదు, లేదా తనకు మద్దతుగా గొంతులు చించుకొని చిందులు వేస్తున్నారు. కొందరు రేవంత్‌రెడ్డి ఎంత అప్రతిష్టపాలై తొందరగా పోతే తమకంత అవకాశాలు వస్తాయనుకుంటున్నారు. కొందరు జనాంతికంగా మాట్లాడుకోవడం తప్ప మౌనం వహిస్తున్నారు. ఢిల్లీ నాయకులేమో ఈయన వల్ల కలిగే ప్రయోజనాల కారణంగా సగం సగం మాట్లాడటం, తమ నిరసనను సగం సగం చూపడం తప్ప, విషయం చేయి దాటకుండా ఉండేందుకు, చివరికి పుట్టి మునగకుండా జాగ్రత్త పడటానికి చేయవలసిందేమిటో చేయడం లేదు. సాధారణ ప్రజల్లో అనేకులు మాత్రం, రేవంత్‌రెడ్డి ఇట్లాగే ఉండాలని, మళ్లీ ఎన్నికల దాకా పాలించాలని, అట్లయితేనే తను, కాంగ్రెస్ పార్టీ కూడా చిత్తు చిత్తుగా ఓడటం ఖాయమవుతుందని కోరుకుంటున్నారు. మరొక స్థాయిలో ఆలోచిస్తే, 140 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీలో నాయకులను, ముఖ్యమంత్రులను, చివరికి ప్రధానమంత్రులను, ఏఐసీసీ అధ్యక్షులను కూడా విమర్శలతో, అవసరమైన చర్యలతో క్రమశిక్షణలో పెట్టిన గొప్ప సంప్రదాయం ఉంది. ఇందిరాగాంధీ కాలం నుంచి అది జాతీయ స్థాయిలో భంగపడింది. ఆ తర్వాత పార్టీ బలహీనపడి అధికారాన్ని కోల్పోతూ, చీలుతూ కొత్త దశ ఆరంభమైంది. రాష్ట్రాల్లో పార్టీని గెలిపించగలవారి మాటకు దాదాపు ఎదురులేకుండా పోయింది. నిధుల సేకరణకు కూడా వారే ఆధారం కావడంతో వారు మరింత బలవంతులయ్యారు. ఇవే అనుపాతాల్లో కేంద్ర నాయకత్వాలు బలహీనపడసాగాయి. రేవంత్‌రెడ్డి వంటి వారిని అనీ అనలేని పరిస్థితి ఎదురుకావడం వెనుక ఈ పరిస్థితులన్నీ ఉన్నాయి. అవెట్లున్నా అంతిమ విశ్లేషణలో వివే కం లేని తనం వివేకం లేకపోవడమే. కాంగ్రెస్ స్లో మోషన్ ఆత్మహత్యకు అదీ ఒక కారణం.

# జియోకు జైకొట్టి వోడాఫోన్‌కు షాకిచ్చారు.. అగ్రస్థానంలో జియో నెట్‌వర్క్!




మొత్తం బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య సెప్టెంబర్ చివరి నాటికి 995.63 మిలియన్ల నుండి అక్టోబర్ చివరి నాటికి 999.81 మిలియన్లకు పెరిగింది. నెలవారీ వృద్ధి రేటు 0.42 శాతం. RJio 50.84 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉండగా.. దేశీయ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో దూసుకుపోయింది. లక్షలాది మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది. అక్టోబర్ నెలలో జియోకు కొత్తగా 19.97 లక్షల మంది చేరినట్లు ట్రాయ్ వెల్లడించింది. దీంతో కంపెనీ మొబైల్ కస్టమర్లు 48.47 కోట్లకు చేరుకున్నారు. అలాగే ఎయిర్‌టెల్ వైర్‌లెస్ యూజర్లు 12.52 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 39.36 కోట్లకు చేరుకున్నారు.

### బీఎస్ఎన్ఎల్‌కు ఎంత మంది?

ట్రాయ్ వివరాల ప్రకారం.. అంతకు ముందు నెలలో 39.24 లక్షల మంది ఉన్నారు. ఇక ప్రభుత్వరంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 9.25 కోట్లకు చేరారు. కానీ, వొడాఫోన్ ఐడియాకు మరోసారి భారీ షాక్ తగిలింది. గత నెలలోనూ కంపెనీ నెట్‌వర్క్ నుంచి 20.83 లక్షల మంది వెళ్లిపోయారు. దీంతో కంపెనీ మొబైల్ యూజర్లు 20 కోట్లకు పడిపోయినట్లు ట్రాయ్ తన నెలవారి సమీక్షలో వెల్లడించింది. మొత్తంమీద దేశీయంగా 123 కోట్ల మంది టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు ట్రాయ్ తెలిపింది.

### బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య:

మొత్తం బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య సెప్టెంబర్ చివరి నాటికి 995.63 మిలియన్ల నుండి అక్టోబర్ చివరి నాటికి 999.81 మిలియన్లకు పెరిగింది. నెలవారీ వృద్ధి రేటు 0.42 శాతం. 50.84 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ 31.26 శాతం, 12.72 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి. 2025 సెప్టెంబర్ చివరి నాటికి 46.61 మిలియన్లుగా ఉన్న వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 2025 అక్టోబర్ చివరి నాటికి 46.75 మిలియన్లకు పెరిగింది. వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌లో నికర పెరుగుదల 0.14 మిలియన్లు, నెలవారీ వృద్ధి రేటు 0.30 శాతం. అక్టోబర్ 2025లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 30.75 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 22.86 శాతం, వొడాఫోన్ ఐడియా 1.74 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మూడు PSU యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన %దీూచీూ, మీచీూ, ఙూూఖీూ% వైర్‌లైన్ మార్కెట్ వాటాలో 20.22% శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2025 సెప్టెంబర్ 1,182.32 నాటికి వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 1182.32 మిలియన్ల నుండి 2025 అక్టోబర్ చివరి నాటికి 1184.62 మిలియన్లకు పెరిగింది. తద్వారా నెలవారీ వృద్ధి రేటు 0.19 శాతంగా నమోదైంది. 2025 అక్టోబర్‌లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 41.36 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 33.59 శాతం, వొడాఫోన్ ఐడియా 17.13 శాతం వాటాను కలిగి ఉన్నాయి. రెండు యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన %దీూచీూ, మీచీూ% మార్కెట్ వాటా కేవలం 7.92 శాతం మాత్రమే.

# డిసెంబర్‌లో స్టాక్ మార్కెట్ ఎన్ని రోజులు మూసి ఉంటుంది?









డిసెంబర్ 2025లో %చీూజు, దీూజు% స్టాక్ మార్కెట్లు ఎన్ని రోజులు మూసి ఉంటాయో తెలుసుకోవడం ముఖ్యం. స్టాక్ మార్కెట్ మూసి ఉండే రోజుల సమాచారాన్ని తెలుసుకున్న తర్వాత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ప్లాన్ చేసుకోవడం బెటర్. అలాగే స్టాక్..

2025 సంవత్సరం చివరి నెల 'డిసెంబర్' సోమవారం నుండి ప్రారంభమవుతుంది. %చీూజు% అధికారిక సెలవు క్యాలెండర్ ప్రకారం.. డిసెంబర్‌లో వారాంతపు సెలవులు కాకుండా, మొత్తం నెలలో ఒకే ఒక ట్రేడింగ్ సెలవు ఉంటుంది.

**1 / 5**

అంటే భారత స్టాక్ మార్కెట్ వచ్చే నెలలో మొత్తం 9 రోజులు మూసి ఉండనుంది. డిసెంబర్‌లో ఏకైక సెలవుదినం డిసెంబర్ 25 (క్రిస్మస్). ఆ రోజు మార్కెట్ మూసి ఉంటుంది.

**2 / 5**

అదనంగా, స్టాక్ మార్కెట్ నెలలోని నాలుగు శనివారాలు అంటే 'డిసెంబర్ 6, డిసెంబర్ 13, డిసెంబర్ 20, డిసెంబర్ 27, నాలుగు ఆదివారాలు అంటే 'డిసెంబర్ 7, డిసెంబర్ 14, డిసెంబర్ 21, డిసెంబర్ 28' తేదీల్లో మూసి ఉంటుంది.

**3 / 5**

దీని వలన సంవత్సరం ముగిసే ముందు డిసెంబర్‌లో పెట్టుబడిదారులకు మొత్తం 22 ట్రేడింగ్ సెషన్‌లు లభిస్తాయి. 2025 సంవత్సరంలో మొత్తం 14 సెలవులను పాటించాయి.



**4 / 5**

నవంబర్ 28 శుక్రవారం నాడు భారత స్టాక్ మార్కెట్ దాదాపు ఫ్లాట్‌గా ముగిసింది. ఎందుకంటే పెట్టుబడిదారులు అధిక స్థాయిలలో లాభాలను బుక్ చేసుకున్నారు. డేటా కంటే ముందు జాగ్రత్తగా తమ వైఖరిని కొనసాగించారు.

# వారం రోజుల్లో రూ.24 వేలు పెరిగిన వెండి ధర.. బంగారం ఎంతో పెరిగిందో తెలుసా?

భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి %ఖూ% ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం పెరగడం. దీనితో పాటు, భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం, వెండికి డిమాండ్.. 2025లో బంగారం, వెండి ధరలు వేగంగా పెరిగాయి. కొన్ని రోజుల క్రితం బంగారం, వెండి ధరలు తగ్గాయి. అయితే, నవంబర్ చివరి వారంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. వెండి ధరలు మరోసారి రికార్డు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధరను పరిగణనలోకి తీసుకుంటే భారీగానే పెరిగింది. పెళ్లిళ్ల సీజన్ కారణంగా వల్ల బంగారం డిమాండ్ పెరిగింది. ఇండియన్ బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ వెబ్‌సైట్ ప్రకారం.. నవంబర్ 21న 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,146. నవంబర్ 28న ఇది రూ.1,26,591కి చేరుకుంది. అంటే దేశీయ మార్కెట్లో బంగారం ధర రూ.3445 పెరిగింది. న రేట్లు, ఆభరణాల వ్యాపారుల నుండి బంగారం రేట్ల మధ్య వ్యత్యాసం ఉండవచ్చు. దేశంలోని ప్రతిచోటా రేట్లు ఒకే విధంగా ఉంటాయి. అయితే వాటిలో జీఎస్టీ, తయారీ ఛార్జీలు ఉండవు. ఆభరణాల కొనుగోలుపై 3 శాతం ఉంటుంది. అంతేకాకుండా తయారీ ఛార్జీలు కూడా చెల్లించాలి. బంగారం ధర పెరుగుతుంటే వెండి రేటు కూడా అదే దారిలో వెళ్తోంది. నవంబర్ 21న ఒక కిలో వెండి రేటు రూ.1,61,000 ఉండగా, నవంబర్ 28న రూ.176,000కి చేరుకుంది. అదే నవంబర్ 30 నాటికి కిలో వెండి ధర రూ.1,85,000 వద్ద కొనసాగుతోంది. అంటే వారం రోజుల్లో దాదాపు రూ.24 వేల వరకు పెరిగింది. ఇంతలో భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి %ఖూ% ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం పెరగడం. దీనితో పాటు, భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం, వెండికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. ప్రపంచ మార్కెట్లో అనిశ్చితి పెరిగినప్పటికీ, పెట్టుబడిదారులు సురక్షితమైన ఎంపికగా బంగారంలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు.




# డిసెంబర్ 1న బ్యాంకులకు సెలవు ఉంటుందా? ఏయే రాష్ట్రాల్లో..



డిసెంబర్ 1న బ్యాంకుకు వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే, బ్యాంకులు మూసి ఉంటాయా? తెలుసుకోండి. మరి ఎక్కడెక్కడ బ్యాంకు బంద్ ఉంటాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. డిసెంబర్ 1 సోమవారం అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లలో బ్యాంకులు మూసి ఉంటాయి. ఎందుకంటే అక్కడ రాష్ట్ర స్థాపన దినోత్సవం, స్వదేశీ విశ్వాస దినోత్సవం కారణంగా బ్యాంకులకు సెలవులు ఉంటుంది. ఈ ప్రాంత వాసులు బ్యాంకును సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే మీ ప్రణాళికలను మార్చుకోవాలి లేదా అసౌకర్యాన్ని ఎదుర్కోవాలి. ఈ రెండు రాష్ట్రాలు మినహా, దేశంలోని మిగిలిన ప్రాంతాలలో బ్యాంకులు యథావిధిగా తెరిచి ఉంటాయి. ఆర్‌బిఐ విడుదల చేసిన క్యాలెండర్ ప్రకారం, డిసెంబర్‌లో వివిధ కారణాల వల్ల బ్యాంకులు దాదాపు 18 రోజుల పాటు బ్యాంకులు మూసి ఉండనున్నాయి. బ్యాంకులకు సెలవులు ఉన్న రోజుల్లో ఆన్‌లైన్ బ్యాంకింగ్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. మీకు ఎల్‌పీజీ కనెక్షన్ ఉందా? ఎవ్వరు చెప్పని సీక్రెట్ తెలుసుకోండి బ్యాంకు సెలవు దినం ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ సేవలు పనిచేస్తూనే ఉంటాయి. మీరు ఎప్పటిలాగే ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇతర ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫీచర్‌లను ఉపయోగించుకోవచ్చు. బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా మీ పనిని పూర్తి చేయడానికి మీరు ఆన్‌లైన్ బ్యాంకింగ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

బ్యాంకు సెలవు దినం ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ సేవలు పనిచేస్తూనే ఉంటాయి. మీరు ఎప్పటిలాగే ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇతర ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫీచర్‌లను ఉపయోగించుకోవచ్చు. బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా మీ పనిని పూర్తి చేయడానికి.. ఈరోజు నవంబర్ చివరి రోజు. రేపు డిసెంబర్ ప్రారంభం. సంవత్సరంలో ఈ చివరి నెలలో బ్యాంకులు సెలవులతో నిండి ఉంటాయి. మీరు ఏదైనా బ్యాంకింగ్ సంబంధిత పని కోసం డిసెంబర్‌లో బ్యాంకు శాఖను సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే, మీరు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించిన సెలవుల జాబితాను తనిఖీ చేయాలి. మీరు సోమవారం

# మూడేళ్లలో రూ.21.43 లక్షల రాబడి అందించే అద్భుతమైన పెట్టుబడి స్కీమ్! నెలకు ఎంత కట్టాలంటే..?



పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం భారత ప్రభుత్వం మద్దతుతో నమ్మకమైన పెట్టుబడి. ఇది రిస్క్-ఫ్రీగా, 6.7 శాతం వడ్డీ రేటుతో స్థిరమైన రాబడిని అందిస్తుంది. ప్రతి నెలా చిన్న మొత్తాన్ని జమ చేయడం ద్వారా పెద్ద మొత్తంలో పొదుపు చేయవచ్చు. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం స్థిరమైన, నమ్మదగిన, రిస్క్-ఫ్రీ రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటుంది. భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చే ఈ పథకంలో ప్రతి నెలా ఒక చిన్న మొత్తాన్ని డిపాజిట్ చేస్తూ పెద్ద మొత్తంలో రాబడి పొందవచ్చు. మార్కెట్‌తో సంబంధం ఉన్న రిస్క్‌లను పరిగణనలోకి తీసుకోకుండా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను ప్లాన్ చేసుకోవడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. ఈ పథకంలో మీరు నెలకు కేవలం రూ.100 పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ %=ఐ% ఖాతాను తెరవవచ్చు. దీనికి వడ్డీ రేటు ప్రస్తుతం సంవత్సరానికి 6.7 శాతంగా ఉంది. వడ్డీ మొత్తాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి చక్రవడ్డీ ప్రాతిపదికన లెక్కిస్తారు. అందువలన ఈ ఖాతాలో ఐదు సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టడం ద్వారా, మీరు గణనీయమైన మొత్తాన్ని ఆదా చేయవచ్చు. మీరు ప్రతి నెలా రూ.30,000 పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాలలో మెచ్యూరిటీ మొత్తంగా దాదాపు రూ.21.43 లక్షలు పొందవచ్చు. మీరు చేసిన మొత్తం రూ.3.43 లక్షలు మీకు వడ్డీపై భారీ రాబడిని ఇస్తుంది. చిన్న, మధ్యస్థ ఆదాయ సంపాదకులలో పోస్టాఫీస్ ఎందుకు ప్రాచుర్యం పొందుతోంది? నేటి అస్థిర మార్కెట్ వాతావరణంలో, ఈక్విటీ పెట్టుబడులు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. దీని కారణంగా ముందుగా నిర్ణయించిన రాబడిని అందించే ఈ పథకం మరింత ప్రజాదరణ పొందుతోంది. అలాగే ఈ పథకం ప్రభుత్వ మద్దతుతో ఉండటం, బ్యాంక్ డిపాజిట్లకు మంచి ప్రత్యామ్నాయం కాబట్టి, చాలా మంది పెట్టుబడిదారులు ఈ పథకాన్ని ఎంచుకుంటున్నారు. ఆర్డీ ఖాతాలకు ప్రతి నెలా తప్పనిసరిగా డబ్బు డిపాజిట్ చేయాలి. ఇది పెట్టుబడిదారులు మంచి ఆర్థిక అలవాట్లను అలవర్చుకోవడానికి సహాయపడటమే కాకుండా స్థిరమైన సంపదను నిర్మించుకునే అవకాశాన్ని కూడా అందిస్తుంది. విద్య, వివాహం, ఇల్లు కొనడం లేదా అత్యవసర నిధులు వంటి మధ్యస్థ-కాలిక లక్ష్యాలు కలిగిన కుటుంబాలకు ఈ విధానం అనుకూలంగా ఉంటుంది.

# రోజు రూ.45 పొదుపుతో 35 ఏళ్లకు రూ.25 లక్షలు.. ఎల్ఐసీలో ఈ అద్భుత పాలసీ గురించి మీకు తెలుసా.. ?




డబ్బులు పొదుపు చేసుకోవాలనుకునేవారికి ఎల్ఐసీలో అనేక పాలసీలు అందుబాటులో ఉన్నాయి. డబ్బులు పొదుపు చేసుకోవడమే కాకుండా ప్రమాద బీమా వంటివి ఇందులో లభిస్తాయి. ఎల్ఐసీలో పాపులర్ అయిన పాలసీల్లో జీవన్ ఆనంద్ ఒకటి. అసలు ఈ పాలసీ వివరాలు ఏంటో చూద్దాం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీ గురించి తెలియనివారు ఎవరూ ఉండరు. ఎల్ఐసీలో పాలసీ తీసుకోవాల్సిందిగా మీ ఇంటికి వచ్చి ఏజెంట్లు కోరిన సందర్భాలు మీరు చూసే ఉంటారు. ఇతర ప్రైవేట్ బీమా సంస్థలు ఉన్నప్పటికీ.. భారత్‌లో నమ్మకమైన బీమా సంస్థగా ఎల్ఐసీకి మంచి పేరుంది. దేశవ్యాప్తంగా కోట్ల మంది ఎల్ఐసీలో పాలసీలు కలిగి ఉన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం చాలామంది ఎల్ఐసీలో ఉండే వివిధ స్కీమ్‌లలో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఇక కొంతమంది తమ పిల్లల పేరుపై పాలసీలు ఓపెన్ చేసి డబ్బులు పొదుపు చేస్తూ ఉంటారు. కస్టమర్ల కోసం ఎల్ఐసీ అనేక పాలసీలు ప్రవేశపెడుతోంది. పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక పాలసీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అన్నింటి కంటే బాగా పాపులర్ అయిన జీవన్ ఆనంద్ పాలసీ గురించి తెలుసుకుందాం.

**జీవన్ ఆనంద్ పాలసీ ఎందుకు ప్రత్యేకం**

జీవన్ ఆనంద్ పాలసీలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ రాబడి వస్తుంది. బీమా కవరేజీతో పాటు పొదుపు ప్రయోజనాలు, మెచ్యూరిటీ రాబడి ఎక్కువగా ఉంటుంది. పిల్లల నుంచి సీనియర్ సిటిజన్లు వరకు ఈ పాలసీ తీసుకోవచ్చు.

**బోనస్‌జి**

ఈ పాలసీలో మీరు 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే బోనస్ ప్రయోజనం ఉంటుంది. పాలసీలోని మొత్తం సొమ్ముతో సంబంధం లేకుండా బోనస్ ప్రత్యేకంగా ఉంటుంది. దీని వల్ల మీరు ఎక్కువ బెనిఫిట్ పొందుతారు.

**రోజుకు రూ.45తో రూ. 25 లక్షల రాబడి**

ఉదాహరణకు మీరు ఈ పాలసీలో రోజుకు రూ.45 పెట్టుబడి పెట్టారనుకుందాం. అంటే నెలకు రూ.1358 పెట్టుబడి పెడుతున్నట్లు లెక్క. మీరు అలా 35 సంవత్సరాల పాటు పెట్టుబడి పెడితే అది రూ.5,70,500 అవుతుంది. పాలసీ కాల వ్యవధి ముగిశాక మీకు రూ.5 లక్షలతో పాటు రూ.8.60 లక్షల రివిజనరీ బోనస్, రూ.11.50 లక్షల తుది బోనస్ వస్తుంది.అంటే వీటిని కలుపుకుంటే మీకు మొత్తం రూ.25 లక్షల వరకు వస్తాయి. 15 ఏళ్ల కంటే ఎక్కువ వ్యవధి గల పాలసీదారులు మాత్రమే ఈ బోనస్‌లను అందుకుంటారు.

**అదనపు ప్రయోజనాలు**

ఇక జీవన్ ఆనంద్ పాలసీలో అదనపు ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. ప్రమాదవశాత్తూ పాలసీదారుడు కాల వ్యవధి కంటే ముందే మరణిస్తే నామినీకి 125 శాతం డెత్ బెనిఫిట్స్ కింద వస్తుంది. ఇక క్రిటికల్ బెనిఫిట్, అంగవైకల్యం, కొత్త టర్మ్ ఇన్స్యూరెన్స్ రైడ్ వంటి బెనిఫిట్స్ ఇందులో ఉన్నాయి.

# బయటకొచ్చిన షాకింగ్ రిపోర్ట్.. గోల్డ్ నిల్వల్లో భారత్ ఏ స్థానంలో ఉందో తెలుసా..? ఆ దేశాలు గట్టి పోటీ..



బంగారం నిల్వలను పెంచుకునే పనిలో దేశాలన్నీ పడ్డాయి. దేశవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్న క్రమంలో గోల్డ్ నిల్వలను పెంచుకోవడంపై దేశాలన్నీ దృష్టి పెట్టాయి. దీని వల్ల ద్రవ్యోల్బణం, కరెన్సీని రక్షించుకోవచ్చని భావిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ గోల్డ్ నిల్వలు కలిగి ఉన్న దేశాల్లో ఇండియా స్థానం ఎక్కడంటే..? ప్రపంచవ్యాప్తంగా బంగారం రేట్లు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఎవరూ ఊహించని విధంగా ఆకాన్నంటుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలు, ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో గోల్డ్ రేటుకు బ్రేకులు పడటం లేదు. దాదాపు తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. రానున్న కొద్ది నెలల్లో రూ.2 లక్షలకు కూడా ఎగబాకే అవకాశముందని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల వల్ల గోల్డ్‌పై పెట్టుబడి పెట్టేందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తున్నారు. గోల్డ్ రేట్ భారీగా పెరగడానికి ఇదొక కారణంగా తెలుస్తోంది. అన్ని దేశాలు కూడా ద్రవ్యోల్బణం, కరెన్సీని రక్షించుకోవడానికి తమ వద్ద గోల్డ్ నిల్వలను పెంచుకుంటున్నాయి. ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక దీనిక బలం చేకూర్చుతోంది.

**తొలి స్థానం అమెరికాదే..**

ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ నిల్వల్లో అమెరికా తొలి స్థానంలో ఉంది. 2000వ సంవత్సరం నుంచి ఆ దేశంలో గోల్డ్ నిల్వలు స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం సగటును 8,134 టన్నులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**ఆ దేశాలు కూడా టాప్‌నే..**

ఇక గోల్డ్ నిల్వల్లో జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా తర్వాత జర్మనీ దగ్గర ఎక్కువ బంగారు నిల్వలు ఉన్నాయి. దాదాపు ఆ దేశం దగ్గర 3,350.25 టన్నుల నిల్వలు ఉన్నాయి. గత త్రైమాసికం కంటే ఈ సారి నిల్వలు కొంచెం తగ్గాయి. ఇక ఇటలీ దగ్గర కొన్ని దశాబ్దాలుగా నిల్వలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 2,451.84 టన్నులుగా ఉంది. 2000, 2003, 2025 నుంచి ఇదే సంఖ్య నమోదవుతూ వస్తోంది.ఇక తర్వాతి స్థానంలో ఫ్రాన్స్ ఉంది. ఫ్రాన్స్ దగ్గర ప్రస్తుతం 2,437 టన్నుల నిల్వ ఉంది. ఇక రష్యా దగ్గర (2,329.63 టన్నులు), చైనా దగ్గర (2,279.6 టన్నులు), స్విట్జర్లాండ్ దగ్గర (1,040 టన్నులు) నిల్వల ఉన్నాయి.

**భారత్ స్థానం ఎక్కడంటే?**

ఇక ఇండియా దగ్గర ప్రస్తుతం 800 టన్నుల గోల్డ్ నిల్వ ఉంది. గత త్రైమాసికం కంటే నిల్వలు కాసత్ పెరిగాయి. 2000-2025 వరకు నిల్వలు సగటున 531 టన్నులుగా ఉన్నాయి. 2001లో అత్యల్ప స్థాయిలో నమోదైంది.



# దుమ్ములేపిన మిచెల్ స్టార్క్..



## 334 పరుగులకు ఇంగ్లాండ్ ఆలౌట్

అత్యంత ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియా ఇంగ్లాండ్ మధ్య రెండో టెస్ట్ జరుగుతోంది. మిచెల్ స్టార్క్ దెబ్బకు 9 వికెట్లు కోల్పోయి 325 పరుగుల ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్ 334 పరుగుల వద్ద ఆలౌటైంది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో జో రూట్ 138 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓపెనర్ జాక్ క్రాలీ 76 పరుగులతో రాణించాడు. ఆఖర్లో వచ్చిన జోఫ్రా ఆర్చర్ 38 పరుగులు జోడించడంతో ఇంగ్లీష్ జట్టు గౌరవప్రదమైన స్కోరు సాధించగలిగింది. బెన్ డకెట్, ఓలీ పోప్, జెమీ స్మిత్, బ్రైడన్ కార్స్ సున్నా పరుగులకే పెవిలియన్ చేరారు. బెన్ స్టోక్స్ (19), విల్ జాక్స్ (19), గస్ అట్కిన్సన్ (4) తక్కువ స్కోరుకే ఔటయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6 వికెట్లు, మైఖేల్ నెసర్, స్కాట్ బోలాండ్, పాట్ కమిన్స్ తలో ఒక వికెట్ తీసుకున్నారు. ఐసీసీ అవార్డుకు భారత మహిళా క్రికెటర్ నామినేట్ కీలక వికెట్ కోల్పోయిన ఆస్ట్రేలియా..అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా 77 పరుగుల వద్ద తొలి వికెట్ కోల్పోయింది. బ్రైడన్ కార్సే బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ (33) గస్ అట్కిన్సన్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. తర్వాత క్రీజ్‌లోకి మార్నస్ లబుషేన్ వచ్చాడు. మరో ఎండ్‌లో జేక్ వెదర్‌ల్యాండ్ 40 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఇంగ్లాండ్ కంటే 257 పరుగుల వెనుకంజలో ఉంది

## చరిత్ర సృష్టించిన మిచెల్



## స్టార్క్.. వసీం అక్రమ్ రికార్డ్ బ్రేక్

ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ చరిత్ర సృష్టించాడు. యాషెస్ సిరీస్ లో ఇంగ్లాండ్ తో జరుగుతోన్న రెండో టెస్ట్ మ్యాచ్ లో 19 ఓవర్లు బౌలింగ్ చేసి.. 71 పరుగులు ఇచ్చిన మిచెల్.. ఆరు వికెట్లు తీసి చెలరేగాడు. టెస్టు క్రికెట్లో వరుసగా మూడు మ్యాచుల్లో ఆరేసి వికెట్లు తీసిన తొలి ఆసీస్ పేసర్ గా రికార్డు సృష్టించాడు. అంతేకాదు.. పాక్ మాజీ బౌలర్ వసీమ్ అక్రమ్ టెస్టు క్రికెట్ హిస్టరీలో 414 వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్ అతడి రికార్డును బ్రేక్ చేశాడు. 415 వికెట్లు తీసిన ఎడమచేతివాటం కలిగిన పేసర్ గా రికార్డుకెక్కాడు. స్టార్క్ ఇప్పుడు ఆల్-టైమ్ వికెట్-టేకర్ల జాబితాలో 16వ స్థానంలో ఉన్నాడు. నవంబర్లో పెర్త్ లో ఇంగ్లాండ్ తో జరిగిన యాషెస్ ఫస్ట్ టెస్ట్ ఇన్నింగ్స్ లో 58 రన్స్ ఇచ్చి.. 7 వికెట్లు తీశాడు. ఈ ఏడాది జులైలో వెస్టిండీస్ తో జరిగిన థర్డ్ టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్ లో 9 పరుగులు ఇచ్చిన మిచెల్.. 6 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. గతంలో వరుసగా మూడు టెస్టు మ్యాచుల్లో 6, అంతకంటే ఎక్కువ వికెటలు తీసిన తొలి బౌలర్ గా టామ్ రిచర్డ్ సన్ ఉన్నాడు. 1895లో అతను మెల్ బోర్న్ లో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచులో 104 రన్స్ కు 6 వికెట్లు తీశాడు. లార్డ్స్, మాంచెస్టర్లో జరిగిన మ్యాచుల్లోనూ ఫస్ట్ ఇన్నింగ్స్ లో 6, 7 వికెట్లు



తీసి రికార్డు సృష్టించాడు. 1982-83 లో భారత్ తో జరిగిన టెస్టు సిరీస్ మ్యాచుల్లో పాక్ మాజీ పేసర్ ఇమ్రాన్ ఖాన్ కూడా ఈ రికార్డును సాధించాడు.

## ఐసీసీ అవార్డుకు భారత మహిళా క్రికెటర్ నామినేట్

భారత మహిళా క్రికెటర్ షెఫాలీ వర్మ నవంబర్‌కు సంబంధించి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది అవార్డు రేసులో నిలిచింది. అవార్డుకు షెఫాలీ నామినేట్ అయినట్టు ఐసీసీ శుక్రవారం వెల్లడించింది. నవంబర్‌లో భారత జట్టు తొలిసారిగా ఐసీసీ వరల్డ్ కప్ గెలవడంలో షెఫాలీ కీలక పాత్ర పోషించింది. ప్రాతిక రావల్ గాయపడటంతో ఆమె స్థానంలో వచ్చిన ఆమె ఆస్ట్రేలియాతో జరిగిన సెమీస్‌లో ఆకట్టుకోలేకపోయింది. కానీ, సౌతాఫ్రికాతో ఫైనల్‌లో ఆమె అదరగొట్టింది. 78 బంతుల్లో 87 పరుగులు చేసి భారత్ టైటిల్ సాధించడంలో ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. షెఫాలీతోపాటు ఆమెతోపాటు యూఏఈకి



చెందిన ఇషా ఓజా, థాయిలాండ్‌కు చెందిన తిపాట్చా పుట్టావోంగ్ కూడా అ ఎా ౦ ్ ు ్ ు పోటీ వ డు తు న్నా రు. ఇప్పటివరకు భారత్ తరఫున హర్మన్‌ప్రీత్ కౌర్, దీప్తి శర్మ, స్మృతి మంధాన మంత్లీ అవార్డులు గెలిచారు.

## ఆటో డ్రైవర్ నుంచి.. టెన్నిస్ ఆటగాడిగా.!

పేదరికం జీవితాన్ని నేర్పుతుంది. లక్ష్యం కోసం పోరాడటం నేర్పుతుంది. హుబ్లీకి చెందిన బసవరాజ్ కుందరగికి ఇదే నేర్పింది. అతనొ కప్పుడు ఆటో డ్రైవర్. ఇప్పుడు భారత్‌కు అంతర్జాతీయ వీల్‌చైర్ టెన్నిస్ టోర్నీల్లో ప్రాతినిధ్యం వహిస్తున్న జాతీయ స్థాయి అథ్లెట్. దీన్నిబట్టే చెప్పొచ్చు ఆయన కష్టం.. పట్టుదల.. గెలుపు ఎలాంటివో.! డిగ్రీలేదని ఆగిపోలే.. ప్రపంచ బిలియనీర్లలో 30% వాళ్లే..!! కోచ్.. కోర్ట్ లేకున్నా.. 2018 వరకు బసవరాజ్‌కు టెన్నిస్ అంటే ఏమిటో కూడా తెలియదు. ఆటో నడుపుతూ బతికేవాడు. వాళ్లన్న శంకర్ లింగా.. ఇంకా కొందరు బసవరాజ్‌కు వీల్ చైర్ టెన్నిస్ గురించి చెప్పారు. వాళ్లే గురువులుగా మారి ప్రోత్సహించారు. అలా బసవరాజ్ వీల్‌చైర్ టెన్నిస్ ఆడటం ప్రారంభించాడు. వాస్తవానికి ఆయన ఆడటమైతే షురూ చేశాడు కానీ.. పూర్తిగా ఆటపై పట్టులేదు. కనీసం కోచ్ ఎవరో.. ఎక్కడుంటారో కూడా తెలియదు. కోర్టు లేదు.. మంచి వీల్‌చైర్ లేదు.. కోచ్ లేడు. చాలామంది రాజకీయ నాయకులకు మెయిల్స్ చేశాడు. కానీ ఏ ఒక్కరి నుంచి సానుకూల స్పందన రాలేదు. - గ్రీన్ టీ తాగుతున్నారా..? ప్రతీ కప్పులో ప్రమాదం పొంచి ఉంది జాగ్రత్త..!దొచ్చాక లైఫ్ ఛేంజ్..ఆటోను కాదు.. వీల్‌చైర్ టెన్నిస్‌లో మునిగి తేలాలనుకుంటున్న బసవరాజ్‌కు అన్నివైపుల నుంచీ దారులు మూసుకుపోయాయి కానీ.. ఒకరు ముందుకొచ్చారు. సరైన సమయంలో అతడికి గోస్పోర్ట్స్ ఫౌండేషన్ అండగా నిలిచింది. వాళ్లు తనను కుటుంబ సభ్యుడిలా చూసుకున్నారు. ఆ సపోర్ట్ వల్లే ఆటలోనూ.. జీవితంలోనూ నిలబడ్డాడు బసవరాజ్. సాధారణ వీల్‌చైర్‌లో టెన్నిస్ ఆడటమంటే కొంత కష్టం. కానీ స్పోర్ట్స్ వీల్‌చైర్ వచ్చాక అతడి జీవితమే మారిపోయింది. అది తేలికగా ఉండేది. వేగంగా కదిలే సౌకర్యం

# ఏపీ, తెలంగాణ యూత్?కు గోల్డెన్ ఛాన్స్- 'ఈనాడు క్రికెట్ లీగ్' వచ్చేసింది

### ఈనాడు స్పోర్ట్స్ లీగ్- దరఖాస్తులకు ఈనెల 8 తేదీ లాస్ట్

2025 : తెలుగు రాష్ట్రాల కళాశాలల క్రికెట్లో సంచలనం ఈనాడు స్పోర్ట్స్ లీగ్ గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులకు వేదికగా నిలుస్తూ కళాశాలల స్థాయిలో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ టోర్నీగా గిన్నిస్ బుక్ రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించిన ఈఎస్ఎల్ 2025 టోర్నమెంట్?కు సమయం వచ్చేసింది. ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఈఎస్ఎల్ క్రికెట్ టోర్నీ డిసెంబరు 12న ప్రారంభంకానుంది. ఈ టోర్నీలో ఆడి సత్తా చాటుకోవాలనుకునేవారు సోమవారం లోపు దరఖాస్తు చేసుకోవాలి. కళాశాలల స్థాయిలో రికార్డులు, సంచలనాలతో చరిత్ర సృష్టించిన ఈనాడు క్రికెట్ పండగ మళ్లీ వచ్చేసింది. ఈనాడు క్రికెట్ 15వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. జూనియర్ విభాగంలో ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ సీనియర్ కేటగిరీలో డిగ్రీ, ఇంజినీరింగ్, మెడికల్, పీజీ, ఫార్మా కళాశాలలు ఈఎస్ఎల్-2025లో పాల్గొనవచ్చు. జిల్లా, ప్రాంతీయ స్థాయిల మ్యాచ్‌లు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయి. అమ్మాయిల క్రికెట్లో జిల్లా స్థాయి క్రికెట్ సంఘాల తరఫున మహిళల జట్టు ఈఎస్ఎల్‌లో ప్రాతినిధ్యం వహించొచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాలే ప్రాతిపదిక. అనంతరం ప్రాంతీయ స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు ఉంటాయి. ప్రాంతీయ స్థాయి విజేతలు అమరావతిలో తుది దశ పోటీల్లో తలపడతాయి. తుది దశ పోరు లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తారు. ముఖ్యమైన విషయంమ్యాచ్ సమయంలో రెండు జట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్), వయసు ధ్రువీకరణకు పదో తరగతి మెమో (ఒరిజినల్)ను నిర్వాహకులకు తప్పనిసరిగా చూపించాలి. అమ్మాయిలు ఆధార్ కార్డు లేదా పుట్టిన రోజు ధ్రువీకరణ పత్రం తీసుకురావాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్లు, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ ధరించాలి. అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం. బాలురలో జూనియర్స్- 18 ఏళ్లలోపు (2007, ఆ తర్వాత జన్మించిన వాళ్లు) సీనియర్స్- 25 ఏళ్లలోపు (2000, ఆ తర్వాత జన్మించిన వాళ్లు) అమ్మాయిల క్రికెట్లో క్రీడాకారిణుల కనీస వయసు 16 ఏళ్లు.. గరిష్ట వయసు 24 ఏళ్లు (2001 నుంచి 2009 మధ్య జన్మించిన వారే అర్హులు) పాల్గొనాలన్న ఆసక్తి ఉన్న ప్రతి జట్టు ఈ కింద పేర్కొన్న డాక్యుమెంట్లను ఈనాడు కార్యాలయానికి పంపాలి క్రికెట్ జట్ల నమోదు ఇలా! పురుషులుజి డాక్యుమెంట్-1: కళాశాల లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ఆటగాళ్ల ఫొటోలు అంటించిన లిస్ట్‌పై ఫిజికల్ డైరెక్టర్, ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర ప్రిన్సిపల్ సంతకం, కాలేజ్ సీల్/ ప్రిన్సిపల్ స్టాంప్‌తో పంపాలి మహిళలుజి డాక్యుమెంట్-1: అసోసియేషన్ లెటర్ హెడ్‌పై టీమ్ మెంబర్ల పేర్లు, తరగతి రాసి అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి డాక్యుమెంట్-2: ప్లేయర్ల పేర్లు, ఫోన్ నంబర్లు, పుట్టిన తేదీ, తరగతి వంటి వివరాలతో పాటు ప్లేయర్ ఫొటోలు అంటించిన లిస్ట్‌పై అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం సీల్/ స్టాంప్‌తో పంపాలి డాక్యుమెంట్-3: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర డిస్ట్రిక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు/ కార్యదర్శి సంతకం, సీల్/ స్టాంప్‌తో పంపాలి డాక్యుమెంట్-4: గైడ్‌లైన్స్‌తో ఉన్న డిక్లరేషన్ ఫామ్ చివర తల్లిదండ్రుల సంతకం, ఫోన్ నంబరుతో పంపాలి నాకౌట్ పద్ధతిలో జిల్లా, ప్రాంతీయ, తుది దశల్లో పోటీలు జరుగుతాయి. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోటీలు నిర్వహిస్తారు. తెలంగాణలో హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లకు ఒకే జిల్లాగా పోటీలు ఉంటాయి. రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రేషన్ కోసం వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని ప్రిన్సిపల్ సంతకం, రబ్బరు స్టాంప్‌తో 'ఈనాడు' కార్యాలయంలో అందజేయాలి. ఈనాడు కార్యాలయంలో కూడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి. దరఖాస్తులు పంపాల్సిన చిరునామా పంపాల్సిన చిరునామా ఈనాడు స్పోర్ట్స్ లీగ్, ఈనాడు ఈవెంట్స్, ఈనాడు ఆఫీసు, గూడవల్లి విలేజ్, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా-521104 వివరాలకు: 9121170928, 91549 91113 (ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు) ఫోన్ నంబర్లలో సంప్రదించొచ్చు

# రోహిత్, పంత్ ఫన్నీ మూమెంట్- హిట్?మ్యాన్ కంటిరెప్ప రాలితే రిషభ్ ఏం చేశాడో చూడండి!

### భారత్ సౌతాఫ్రికా మ్యాచ్ మధ్యలో ఆసక్తికర సన్నివేశం- రోహిత్ కనురెప్ప తీసి ఓ కోరిక కోరుకోమన్న రిషభ్ పంత్



క్రికెట్ మైదానంలో ఆటతో పాటు అప్పుడప్పుడు కొన్ని సరదా సన్నివేశాలు, ఆటగాళ్ల మధ్య ఉండే అనుబంధం అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఇటీవల రాయ్‌పుర్‌లో భారత్-సౌతాఫ్రికా మధ్య జరిగిన రెండో వన్డేలో అలాంటి ఒక క్యూట్ మూమెంట్ కెమెరా కంటికి చిక్కింది. సెకండ్ ఇన్నింగ్స్?లో మైదానంలో సీరియస్?గా మ్యాచ్ జరుగుతుండగా, డగౌట్‌లో మాత్రం ఒక ఆసక్తికరమైన దృశ్యం హైలెట్ అయ్యింది. కెప్టెన్ రోహిత్ శర్మ, వికెట్ కీపర్ రిషభ్ పంత్ పక్కపక్కనే ఉండగా జరిగిన ఈ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన వారంతా వారిద్దరి మధ్య ఉన్న బాండింగ్ చూసి ముచ్చటపడుతున్నారు. అసలేం జరిగిందంటే? డగౌట్‌లో కూర్చున్న రోహిత్ శర్మ కంటి దగ్గర ఒక కనురెప్ప ఊడిపోయి బుగ్గపై పడింది. పక్కనే ఉన్న రిషభ్ పంత్ అది గమనించాడు. వెంటనే ఆ కనురెప్పను చాలా జాగ్రత్తగా తీసి, తన చేతి మీద పెట్టుకున్నాడు. చిన్నపిల్లలు సరదాగా ఆడుకునేటట్లు, రోహిత్ వైపు ఆ కనురెప్పను చూపించి ఏదైనా కోరిక కోరుకోమని సైగ చేశాడు. దానికి రోహిత్ కూడా నవ్వుతూ స్పందించి, కళ్లు మూసుకుని ఏదో కోరుకుని ఆ కనురెప్పను గాలిలోకి ఊదేశాడు. మైదానంలో ఎంత ఒత్తిడి ఉన్నా, ఇలాంటి చిన్న చిన్న సరదా సన్నివేశాలు ఆటగాళ్లకు మంచి రిలాక్సేషన్ ఇస్తాయని ఈ వీడియో నిరూపిస్తోంది. మనసులో ఉన్న ఆ కోరిక అదేనా? అఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవ్వగానే, రోహిత్ అసలు ఏం కోరుకుని ఉంటాడు అనే చర్చ మొదలైంది. దీనిపై మాజీ అసిస్టెంట్ కోచ్, రోహిత్?కు అత్యంత సన్నిహితుడైన అభిషేక్ నాయర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "రోహిత్ శర్మకు ప్రస్తుతం రెండే రెండు బలమైన కోరికలు ఉన్నాయి. 2027 వన్డే వరల్డ్ కప్‌ను తన చేతులతో ఎత్తడం ఒకటైతే, రాబోయే మ్యాచ్‌లో సెంచరీ కొట్టడం రెండోది. కచ్చితంగా ఈ రెండింటిలో ఏదో ఒకటే, ముఖ్యంగా వరల్డ్ కప్ గెలవాలనే కోరుకుని ఉంటాడు" అని అన్నారు. 2023 వరల్డ్ కప్ ఫైనల్ ఓటమి తాలూకు బాధ ఇంకా రోహిత్?ను వెంటాడుతోందని, ఎలాగైనా కప్పు గెలవాలనే కసి అతనిలో బలంగా ఉందని ఆయన మాటల్లో అర్థమవుతోంది. బ్రాండ్ అంబాసిడర్?గా హిట్?మ్యాన్ 2024లో టీ20 వరల్డ్ కప్ గెలిచిన వెంటనే రోహిత్ ఆ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అయితే ఆటగాడిగా తప్పుకున్నా, ఈ ఫార్మాట్?తో అతని బంధం తెగిపోలేదు. 2026 టీ20 వరల్డ్ కప్‌కు రోహిత్ శర్మ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. జెర్సీ లాంచ్ ఈవెంట్లో రోహిత్ మాట్లాడుతూ "2007లో ఫస్ట్ వరల్డ్ కప్ గెలిచాం. మళ్లీ కప్పు గెలవడానికి 15 ఏళ్లు పట్టింది. ఆ ప్రయాణంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాం. ఇప్పుడు సొంతగడ్డపై మరో వరల్డ్ కప్ రనుండడం చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టుకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని ఎమోషనల్ అయ్యారు. వచ్చే ఫిబ్రవరిలోనే మెగా సమరం వచ్చే ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ మెగా టోర్నీ జరగనుంది. ఇందులో భారత్ గ్రూప్ ఎ లో ఉంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్, అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా జట్లు కూడా ఇదే గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 7న ముంబైలోని వాంఖడే స్టేడియంలో అమెరికాతో జరిగే మ్యాచ్‌తో టీమిండియా గేమ్ ని ప్రారంభించనుంది. ఆ తర్వాత ఢిల్లీలో నమీబియాతో తలపడుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న భారత్, సొంతగడ్డపై కప్పు నిలబెట్టుకుని రోహిత్ నమ్మకాన్ని నిలబెడుతుందా లేదా అనేది చూడాలి.

# 'సిరాజ్ ఎప్పుడు సింగిల్ ఫార్మాట్? ప్లేయర్? అయ్యాడు?'- మాజీ క్రికెటర్? ఫైర్!

### సౌతాఫ్రికా సిరీస్?లో బౌలర్లు ఫెయిల్- ఆకాశ్ చోప్రా హాట్ కామెంట్స్



: సౌతాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్?లో భారత్ బ్యాటింగ్?లో అదరగొడుతున్నా, బౌలింగ్?లో మాత్రం తేలిపోతుంది. రెండు మ్యాచ్?ల్లోనూ సౌతాఫ్రికా 330ం స్కోర్లు సాధించడంతో టీమ్ఇండియా బౌలింగ్?పై ఆందోళన నెలకొంది. దీంతో స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్?లాంటి పేసర్ జట్టులో ఉంటే బాగుండేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా కూడా తాజాగా ఇదే విషయంపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. దీనిపై సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్?లో పేర్కొన్నాడు. వన్డే ఫార్మాట్?లో సిరాజ్?ను ఎంపిక చేయకపోవడంపై ఆకాశ్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. టెస్టుల్లో అతడిని ఆడిస్తున్నప్పటికీ వన్డేల్లో దూరం పెట్టడంపై ఫైర్ అయ్యాడు. ఎందుకు సిరాజ్?ను సింగిల్ ఫార్మాట్? ప్లేయర్?గా పరిణిస్తున్నారో తెలియదని పేర్కొన్నాడు. రెండో వన్డేలో 359 పరుగులను కాపాడడంలో టీమ్ఇండియా బౌలర్లు విఫలమైన తర్వాత, వన్డేల్లో సిరాజ్?ను పక్కన పెట్టడంపై మాట్లాడాడు. 'దీని గురించి నేను ఆలోచించలేకపోతున్నా. అసలు సిరాజ్ ఒకే ఫార్మాట్ ప్లేయర్? ఎప్పుడు అయ్యాడు? సిరాజ్? క్రికెట్ ఆడినప్పుడు, అతడి ప్రదర్శనను మనం ప్రశంసిస్తాం. సిరాజ్ వికెట్ టేకర్ అని కచ్చితంగా చెప్పగలను. కానీ వన్డే ఫార్మాట్? నుంచి అతడు ఎప్పుడు కనుమరుగైపోయాడో అర్థం అవ్వడం లేదు. ప్రస్తుతం డొమెస్టిక్ క్రికెట్ ఆడుతున్నప్పటికీ, వన్డే జట్టులో ఎంపిక చేయడం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా ఎంపిక చేయనప్పుడు బాధపడ్డాం. అంతకుముందు రెండేళ్లు భారత్ ఆడిన వన్డే ఫార్మాట్?లో సిరాజే టాప్ వికెట్ టేకర్. కానీ సడెన్?గా అతడి పేరు వన్డేల్లోనుంచి కనుమరుగైపోతుంది' అని ఆకాశ్ చోప్రా అన్నాడు. వాళ్లకు మాత్రం వరుస ఛాన్స్?లు! అలాగే ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్ రాణాలాంటి యంగ్ పేసర్లకు వరుస ఛాన్స్?లు రావడంపై కూడా మాట్లాడాడు. 'ప్రసిద్ధ్ కృష్ణ, హర్షిత్?లాంటి యంగ్ బౌలర్లకు వరుసగా ఛాన్స్?లు ఇస్తున్నారు. కానీ సిరాజ్? మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. వన్డేల్లోనే కాదు, టీ20 ఫార్మాట్?కు కూడా ఎంపిక చేయడం లేదు. ఇలా ఎందుకు జరుగుతుందో నాకైతే తెలియదు. కానీ అతడు సింగిల్ ఫార్మాట్ ప్లేయర్? ఎప్పుడు అయ్యాడు? మీకైనా తెలుస్తే నాకు చెప్పండి' అంటూ ఆకాశ్ పరోక్షంగా సెలక్టర్లను ప్రశ్నించాడు. అయితే కొంతకాలంగా సిరాజ్?ను వన్డే ఫార్మాట్?లో ఎంపిక చేయడం లేదు. 2023 వన్డే వరల్డ్?కప్? ఫైనల్ తర్వాత భారత్ ఇప్పటిదాకా 19 వన్డే మ్యాచ్?లు ఆడింది. అందులో సిరాజ్? కేవలం ఆరు మ్యాచ్?ల్లోనే ఆడాడు. అందులో గతనెల ఆస్ట్రేలియా సిరీస్?లోనే మూడు మ్యాచ్?లు ఆడాడు. కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ సిరాజ్?కు చోటు దక్కలేదు. ఓవరాల్?గా సిరాజ్ 46 వన్డేల్లో 73 వికెట్లు పడగొట్టాడు. కానీ టెస్టుల్లో మాత్రం అతడు ఎంపికవుతున్నాడు.

# 'సిక్స్?లు కొడితే సరిపోదు- అందుకే గుడ్?బై చెప్పేశాను'- రస్సెల్ రిటైర్మెంట్ రీజన్ రివీల్

### అండ్రీ రస్సెల్ ఐపీఎల్ రిటైర్మెంట్ రీజన్



కోల్?కతా నైట్?రైడర్స్? మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ తాను ఐపీఎల్?కు గుడ్? బై చెప్పడం వెనుకున్న కారణాన్ని రివీల్ చేశాడు. 37 ఏళ్ల రస్సెల్ ఇటీవలే ఐపీఎల్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 2026 సీజన్?కు సంబంధించిన వేలంలో తన పేరును ఉంచకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. దీంతో కేకేఆర్ ఫ్యాన్స్? షాక్?కు గురయ్యారు. ఆల్?రౌండర్ రస్సెల్ అలా సడెన్?గా ఎందుకు రిటైర్మెంట్ ఇచ్చాడో తెలియక ఆందోళన చెందారు. అయితే తాన రిటైర్మెంట్?కు అసలు కారణాన్ని రస్సెల్ స్వయంగా చెప్పేశాడు. రస్సెల్ రీసెంట్?గా ఓ ప్రముఖ స్పోర్ట్స్ వెబ్?సైట్?కు ఇంటర్వ్యూ ఇచ్చాడు. 'ఐపీఎల్ అనేది పెద్ద టోర్నమెంట్. ఈ టోర్నీలో మ్యాచ్‌లు ఎక్కువగా ఉంటాయి. చాలా ప్రయాణం చేయాల్సి ఉంటుంది కూడా. ప్రాక్టీస్, జిమ్, వర్క్‌లోడ్ ఇలా అన్నింటినీ బ్యాలెన్స్ చేసుకోవడం చాలా కష్టం. ఒక ఆల్‌రౌండర్‌గా నాకు అది మరింత ఛాలెంజింగ్‌గా ఉంటుంది. నేను బ్యాటింగ్ మాత్రమే చేస్తే సరిపోదు' 'ఒక్కో మ్యాచ్‌లో కనీసం 2 ఓవర్లు బౌలింగ్ కూడా చేయాలి. నేను చక్కగా బౌలింగ్ చేయగలిగాను అనుకున్నప్పుడే, బ్యాటింగ్‌లో కూడా రాణించగలను. అంతేగానీ కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగి సిక్స్‌లు బాదేస్తే సరిపోతుంది అని నేను అనుకోను. బ్యాటింగ్, బౌలింగ్ రెండూ సమర్థంగా చేసినప్పుడే నేను ఆటను ఆస్వాదించగలను' రస్సెల్ వివరించాడు. పవర్ఫుల్ కోచ్?గా అయితే ఐపీఎల్?లో ఆటకు గుడ్? బై చెప్పిన రస్సెల్ కోల్?కతా నైట్?రైడర్స్ జట్టుతో మాత్రం ఇంకా రిలేషన్ కొనసాగించనున్నాడు. ప్లేయర్?గా గుడ్? బై చెప్పిన రస్సెల్ వచ్చే సీజన్? నుంచి కేకేఆర్? కోచింగ్ స్టాఫ్?లో జాయిన్ కానున్నాడు. 'పవర్ఫుల్ కోచింగ్' అంటూ తాను రిటైర్మెంట్? పోస్టుకు రాసుకొచ్చాడు. కాగా, ఐపీఎల్ కెరీర్?లో రస్సెల్ మొత్తం 139 మ్యాచ్?ల్లో 174.18 స్ట్రైక్ రేట్?తో 2651 పరుగులు చేశాడు. ఇందులో 12 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 88లి అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్. అటు బౌలింగ్?లోనూ రస్సెల్ రాణించాడు. ఐపీఎల్?లో 123 వికెట్లు నేలకూల్చాడు. 2026 ఐపీఎల్ మినీ వేలానికి ముందు కేకేఆర్ రస్సెల్??ను రిలీజ్ చేసింది. దీంతో వచ్చే సీజన్?లో అతడు ఏ జట్టుకు ఆడాతాడో అని ఆసక్తి నెలకొన్న వేళ రస్సెల్ ఐపీఎల్

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com